సంపుటి 1, సంచిక 20

ఏప్రిల్ 16–30, 2021

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్





పంచాయతీ రాజ్ దినోత్సవంపై ప్రత్యేక నివేదిక

పంజాయతీ రాజ్ వ్యవస్థతోనే స్వావలంబన భారత్ సాధ్యమవుతుంది...

పేజీ: 6-7

# మెరుగైన ఎంపికకు ఏకీకృత పరీక్ష

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దేశ విద్యావ్యవస్థలో సమూల మార్పులను తీసుకొస్తోంది.




- కరోనా మహమ్మారి సంక్షోభం తర్వాత జరుగుతోన్న పరీక్షల సమయం ఇది. ఈ సమయంలో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతారు. కేవలం పరీక్షల కోసమే కాకుండా, ఏదైనా కొత్తది నేర్చుకోవడం కోసం చదివితే.. ఈ ఒత్తిడిని అధిగమించవచ్చు.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుస్తకం 'ఎగ్జామ్ వారియర్స్' ఈ విధమైన ఆలోచనలను విద్యార్థుల్లో పుట్టించడానికే సాయం చేస్తోంది. ఈ పుస్తకం కొత్త అనువాదం(వెర్షన్) అందుబాటులోకి వచ్చింది. నమో యాప్‌తో అమెజాన్‌లో దొరుకుతోంది. దీని కిండిల్ రూపం కూడా విడుదలైంది.
- విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల నుంచి విలువైన సమాచారాన్ని సేకరించి ఈ పుస్తకానికి తుది రూపురేఖలు దిద్దారు. తల్లిదండ్రుల, అధ్యాపకుల ఆసక్తి మేరకు ఈ పుస్తకంలో కొత్త పాఠ్యాంశాలను చేర్చారు. దీనిలో ఎన్నో కొత్త అంశాలనూ, మరెన్నో ఆసక్తికరమైన విషయాలను అందించారు. పరీక్షలకు ముందు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండేందుకు ఈ పుస్తకం సహకరిస్తోంది.

**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ట్వీట్:**

**''ఎగ్జామ్ వారియర్స్ పుస్తకం కొత్త అనువాదంలో ఎన్నో సరికొత్త అంశాలు, మరెన్నో ఆసక్తికర విషయాలున్నాయి. పరీక్షలకు ముందు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండేందుకు ఈ పుస్తకం సహకరిస్తుంది''**


"

''పరీక్షలు పండుగల మాదిరిగా ఉండాలి, ఏదో ఆందోళనకరమైన విషయంలాగా ఉండకూడదు. ఓటమి వల్ల మనం విజయం సాధించలేమేమో అని నిరాశ చెందకూడదు. తాత్కాలికంగా వచ్చే ఏ వైఫల్యమైనా, జీవితంలో ఏం సాధించలేం అనే దానికి సంకేతం కాదు. వాస్తవానికి మనకు మున్ముందు మరింత మంచి సమయం వేచి ఉందేమో. మనతో మనమే పోరాడాలి, ఇతరులతో కాదు. అన్ని రకాల సవాళ్లను అధిగమించిన తర్వాత, మీరు మరింత ప్రకాశిస్తారు. భవిష్యత్ అంతా మీ అడుగు జాడల్లోనే ఉంటుంది. ఎలాంటి చింత లేకుండా, సంతోషంతో పరీక్షలు రాయండి.''

"

— ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ






ఇదిగో, ఈ పుస్తకాన్ని
ఇప్పుడే చదివేయండి

న్యూ ఇండియా
# సమాచార్

సంపుటి 1, సంచిక 20 ఏప్రిల్ 16–30, 2021

**సంపాదకుడు**
జైదీప్ భట్నాగర్,
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో,
న్యూఢిల్లీ

**కన్సల్టింగ్ ఎడిటర్లు**
వినోద్ కుమార్
సంతోష్ కుమార్

**డిజైనర్**
రవీంద్ర కుమార్ శర్మ

**ప్రచురణ, ముద్రణ**
సత్యేంద్ర ప్రకాష్, ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్, బిఓసి
బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్ తరపున

**ముద్రణ ప్రదేశం**
ఇన్ఫినిటీ అడ్వర్టైజింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎఫ్‌బీడీ–వన్ కార్పొరేట్ పార్క్, 10వ ఫ్లోర్, న్యూఢిల్లీ–ఫరిదాబాద్ బోర్డర్, ఎన్‌హెచ్–1, ఫరిదాబాద్–121003.

**ప్రచురించిన వారు**
బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్, రెండో అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ –110003

NEW INDIA SAMACHAR

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ :
DELTEL/2020/78829
response-nis@pib.gov.in

## లోపలి పేజీల్లో

| | | |
|---|---|---|
| 1 | సంపాదకీయం | Pg. 02 |
| 2 | మెయిల్ బాక్స్ | Pg. 03 |
| 3 | సంక్షిప్త వార్తలు | Pg. 04-05 |
| 4 | పంచాయతీ రాజ్ దినోత్సవం | Pg. 06-07 |
| 5 | సులభతర జీవన సూచిక | Pg. 08 |
| 6 | వ్యక్తిత్వం | Pg. 09 |
| 7 | వాహన తుక్కు విధానం | Pg. 10-12 |
| 8 | వాన నీటిని ఒడిసి పట్టండి | Pg. 13-15 |
| 9 | అజాదీ కా అమృత్ మహోత్సవ్ | Pg. 16-17 |
| 10 | పతాక శీర్షిక | Pg. 18-24 |
| 11 | మంత్రివర్గ మండలి నిర్ణయాలు | Pg. 25 |
| 12 | కరోనాపై యుద్ధం | Pg. 26-27 |
| 13 | భారతీయ పోస్టు పేమెంట్స్ బ్యాంక్ | Pg. 28-29 |
| 14 | రోడ్డుకి ఇరువైపుల సౌకర్యాలు | Pg. 30-31 |
| 15 | ఇండో-బంగ్లాదేశ్ సంబంధాలు | Pg. 32-35 |
| 16 | పౌర సేవల దినోత్సవం | Pg. 36-37 |
| 17 | సానుకూల దృక్పథం | Pg. 38 |
| 18 | జాతీయ చలనచిత్ర పురస్కారాలు | Pg. 39 |
| 19 | మన్ కీ బాత్ | Pg. 40 |

# సంపాదకీయం

సాదర నమస్కారం

దాదాపు సంవత్సర కాలంగా కరోనా ఇబ్బంది పెడుతున్నప్పటికీ, దేశం సరికొత్త సంకల్పంతో ముందుకు సాగుతూ.. నూతన స్థాయిలను అందుకుంటోంది. న్యూ ఇండియా సమాచార్ కూడా ఎప్పటిలాగే మీ ఆదరణను పొందుతోంది. గత ఏడాది నెలకొన్న ప్రతికూల పరిస్థితులతో పిల్లల చదువులపై ఎలాంటి ప్రభావం పడకుండా ఉండేందుకు సాంకేతిక మనల్ని కాపాడింది. విద్యా వ్యవస్థలో పరీక్షలు అనేవి అత్యంత కీలకమైనవి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 2017లోనే యుగానికి సరిపడ విప్లవాత్మక సంస్కరణలను ప్రవేశపెట్టింది. లార్డ్ మకాలే భారత్‌లో ప్రవేశపెట్టిన విద్యా వ్యవస్థ భారతీయులను కేవలం క్లర్కులుగా తయారు చేసే విధంగా ఉన్నాయి. స్వాతంత్ర్యం తర్వాత కూడా విద్యా వ్యవస్థలో మార్పులు తేవడానికి ప్రత్యేకంగా ఎలాంటి కార్యక్రమాలంటూ చేపట్టలేదు.

ఇలాంటి పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం 2018లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఒక విప్లవాత్మకమైన సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని ఏర్పాటు చేసి, దాని ఆధ్వర్యంలోనే అన్ని పరీక్షలను నిర్వహిస్తోంది. శాస్త్రీయ విధానంతో అభ్యర్థులు తమ సామర్థ్యాలను పెంచుకునేందుకు మూడు సంవత్సరాలలో దీనికి అవసరమైన అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. కరోనా మహమ్మారి సమయంలో ఆన్‌లైన్ విద్య అవసరం ఏ మేర ఉందో తెలిసి వచ్చింది. పిల్లల విద్యా సంవత్సరాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్క పరీక్షను ఆన్‌లైన్‌గానే నిర్వహిస్తోంది ప్రభుత్వం. ఎన్‌టీఏ అవసరం, మూడేళ్లలో అది సాధించిన విజయంపై ప్రస్తుత సంచికలో పతాక శీర్షికను అందిస్తున్నాం. ఈ ఏజెన్సీ కేవలం పరీక్షలను నిర్వహించడమే కాకుండా.. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు ఒక ఆయుధంగా లాగా ఎలా ఉపయోగపడిందో వివరించాం. సరికొత్త జాతీయ విద్యా విధానానికి ఇది ఒక కేంద్ర బిందువు లాగా ఉంది.

అజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల కింద గుర్తింపు పొందని హీరోల కథలను, ఇండో–బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించేందుకు ప్రధాన మంత్రి చేపట్టిన బంగ్లాదేశ్ పర్యటనను, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలను మార్చే సులభతర జీవన సూచికను, వాహన ప్రయాణికులకు లబ్ది చేకూర్చే వాహన తుక్కు విధానాన్ని, గ్రామీణ ప్రాంత ప్రజల్లో పొదుపును ప్రోత్సహించేందుకు పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ గురించి, జాతీయ రహదారుల్లో ప్రజలకు సౌకర్యాలు అందించేందుకు ప్రతిష్టాత్మక ప్రణాళికను, భారతీయ సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు వచ్చేందుకు సహకరించిన సత్యజిత్ రాయ్ కథ వంటి ఆసక్తికరమైన విషయాలను ఈ సూచికలో అందిస్తున్నాం.

ఎప్పటిలాగే మా న్యూ ఇండియా సమాచార్‌ను చదివి, మీ అమూల్యమైన సూచనలను, సలహాలను మాకు అందించగలరని మనవి..


అడ్రస్ : బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్, సెకండ్ ఫ్లోర్, సూచనా భవన్, న్యూఢిల్లీ – 110003

e-mail : response-nis@pib.gov.in




(జైదీప్ భట్నాగర్)

# మెయిల్ బాక్స్




న్యూ ఇండియా సమాచార్(ఎన్ఐఎస్)కి సంబంధించిన ప్రతి సంచికను నేను చదువుతున్నాను. ప్రభుత్వం తీసుకునే వివిధ రకాల కార్యక్రమాల గురించి సమాచారమంతా తెలుసుకుంటున్నాను. దేశాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వానికి రాజకీయంగా ఉన్న సామర్థ్యం, సత్తాను చూసి నేనెంతో సంతోష పడుతున్నాను. కేంద్రం ఇప్పటి వరకు చేపట్టిన పనులకు గాను ప్రభుత్వానికి, ప్రధాన మంత్రికి నేను ధన్యవాదాలు తెలుపాలనుకుంటున్నా. అదేవిధంగా ఈ విషయాలను ఎప్పటికప్పుడు వార్త నివేదికల రూపంలో మా ముందుకు తెస్తున్నందుకు ఎన్ఐఎస్ బృందానికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఈ మంచి పనిని ఇలానే కొనసాగించండి.

**కుమార్ లోకేష్**
mlokesh8@gmail.com

## డిజిటల్ క్యాలెండర్




కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు పథకాలు, కార్యక్రమాలు, ప్రచురణలకు సంబంధించిన సమాచారంతో డిజిటల్ క్యాలెండర్ను, డైరీని అందిస్తున్నాం. అలాగే ఈ క్యాలెండర్లోనే అధికారిక సెలవులు, పలు ముఖ్యమైన తేదీలు ఉన్నాయి.

గూగుల్ ప్లే స్టోర్, ఐఓఎస్ నుంచి డిజిటల్ క్యాలెండర్ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

| Google Play Store link | iOS link |
|---|---|
| https://play.google.com/store/apps/details?id=in.gov.calendar | https://apps.apple.com/in/app/goi-calendar/id1546365594 |

**https://goicalendar.gov.in/**

నూతన భారతావనిని నిర్మించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు న్యూ ఇండియా సమాచార్ ఒక నిలువుటద్దంలాగా ఉంది. దీని ద్వారా మేము ఎంతో విలువైన సమాచారాన్ని పొందుతున్నాం. ఈ పత్రిక విజయం కావాలని ఆకాంక్షిస్తూ నా తరఫున శుభాకాంక్షలు. అదేవిధంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా.

**సీహెచ్. శక్తి సింగ్ అడ్వకేట్**
**shaktisinghadv@gmail.com**

న్యూ ఇండియా సమాచార్ ప్రస్తుత సంచికను చదవడం చాలా సంతోషంగా భావిస్తున్నా. ఈ సంచికలో అందిస్తోన్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతో ఆకర్షణీయంగా, ప్రభావంతంగా ఉంటున్నాయి. వాస్తవానికి ఈ పథకాల సమాచారం తెలుసుకోవడం ఎంతో అవసరం. ప్రధాన మంత్రి రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ సారాంశాన్ని చదవడం కూడా ఎంతో సంతృప్తికరమైన అనుభవాన్ని ఇచ్చింది. ఈ పత్రిక కోసం ఏదైనా రాసి నేను కూడా నా వంతు సహకారం కచ్చితంగా అందిస్తాను.

**మాధవి కులకర్ణి**
**kulmadhavi@gmail.com**

మీరు చేస్తున్న మంచి పనికి మేము కృతజ్ఞత భావంతో ఉన్నాం. కొంతకాలం క్రితం వరకు, భారతీయ బొమ్మలు అంతరించిపోయే విధంగా ఉన్నాయి. కానీ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో భారతీయ బొమ్మలు మళ్లీ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకుంటున్నాయి. ఏదో ఒక రోజు భారతీయ బొమ్మలు మళ్లీ మన జీవన విధానాల్లో భాగమవుతాయని నేను ఆశిస్తున్నా.

**శశి సింగ్**
**shashi1gs@gmail.com**

ప్రజలను తప్పుదోవ పట్టించే సమాచారం కాకుండా కేంద్ర ప్రభుత్వం చేపట్టే అసలైన విధానాలు, పని గురించి దేశానికి, ప్రపంచానికి తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమం చేపట్టినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా. వార్తలను అందించడంలో నిష్పక్షపాతంగా వ్యవహరించండి. పక్షపాత ధోరణిలో కాకుండా అసలైన సమాచారం మాత్రమే ప్రజలకు చేరవేయాల్సి ఉంది.

**మిత్రా పాంచల్**
**mitrapanchal@gmail.com;**

సంక్షిప్త వార్తలు

# పాత బల్బులను మార్చుకుంటే రూ.10కే ఎల్ఈడీ బల్బు



దేశంలో ప్రతి ఒక్క ఇంటికి అతి తక్కువ ధరకే ఎల్ఈడీ బల్బులు అందించేందుకు, కేంద్ర ప్రభుత్వం 'గ్రామ్ ఉజాలా' అనే సరికొత్త కార్యక్రమంతో ప్రజల ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమం కింద, గ్రామీణ ప్రాంత ప్రజలు తమ దగ్గరున్న పాత దీపాలను(బల్బులను) మార్చుకుంటే ఎల్ఈడీ బల్బులను ఒక్కోటి రూ.10కే అందిస్తుంది. 7, 12 వాట్స్‌లో 5 ఎల్ఈడీ బల్బులను పొందేందుకు ప్రతి ఒక్క ఇంటికి అర్హత ఉంది. కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి(స్వతంత్ర బాధ్యత) ఆర్ కే సింగ్ ఈ పథకాన్ని బిహార్‌లోని అర్రా జిల్లా నుంచి ప్రారంభించారు. తొలి దశలో భాగంగా, అర్రా(బిహార్), వారాణసి(యూపీ), విజయవాడ(ఆంధ్రప్రదేశ్), నాగ్‌పూర్(మహారాష్ట్ర), పశ్చిమ గుజరాత్‌లోని గ్రామాలలో 1.5 కోట్ల ఎల్ఈడీ బల్బులను పంపిణీ చేయనున్నారు. కార్బన్ క్రెడిట్స్ ద్వారా ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సాయం చేస్తున్నారు. భారత్‌లో చేపడుతోన్న ఇలాంటి కార్యక్రమం ఇదే మొదటిది. దేశ పర్యావరణ మార్పులపై కూడా గ్రామ్ ఉజాలా పథకం గణనీయమైన ప్రభావం చూపనుంది. ఒకవేళ 300 మిలియన్ పాత బల్బులను ఎల్ఈడీ బల్బులతో మారిస్తే ఏడాదికి 40,743 మిలియన్ కిలోవాట్ల వరకు విద్యుత్ ఆదా అవుతుంది. Co2 కూడా ఏడాదికి 37 మిలియన్ టన్నుల వరకు తగ్గుతుందని అంచనా.

## కనీస మద్దతు ధర(ఎంసీపీ)తో వరి పంట కొనుగోలు, కోటి మందికి పైగా రైతులకు లబ్ధి

రైతులు పండించిన పంటకు సరియైన విలువను అందించడంలో ఏ చిన్న అవకాశం దొరికినా ప్రభుత్వం వదులుకోవడం లేదు. ఇటీవల ఖరీఫ్ సీజన్‌లో వరి కొనుగోళ్ల డేటానే దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. మార్చి 21, 2021 వరకున్న డేటా ప్రకారం 2020–21 ఖరీఫ్ సీజనులో 21 రాష్ట్రాలకు చెందిన 100.92 లక్షల రైతుల నుంచి 685.39 లక్షల మిలియన్ టన్నుల వరి పంటను ప్రభుత్వం సేకరించింది. గత ఏడాది ఇదే కాలంలో ప్రభుత్వం సేకరించిన 603.79 లక్షల మిలియన్ టన్నుల కొనుగోళ్లతో పోలిస్తే ఈ కొనుగోళ్లు 13.51 శాతం అధికంగా ఉన్నాయి. ఈసారి మొత్తం కొనుగోళ్లలో కేవలం పంజాబ్ నుంచే 202.82 లక్షల మిలియన్ టన్నుల వరి పంట సేకరణ జరిగింది. అంటే 29.59 శాతం వాటా పంజాబ్ రాష్ట్రానిదే. ఎంఎస్‌పీ విలువ కింద రైతులకు రూ.1,29,402.60 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2020–21, రబీ మార్కెటింగ్ సీజన్ 2021లో ప్రభుత్వం 3,60,238.73 మిలియన్ టన్నుల పెసలు, మినుములు, కంది పప్పులు, శెనగలు, వేరు శెనగలు, సోయా చిక్కుడులను కొనుగోలు చేసింది. అదేవిధంగా మార్చి 21, 2021 వరకు రూ.26,719.51 కోట్ల విలువైన 91,86,803 పత్తి మూటలను కొనింది. దీంతో 18,97,005 మంది రైతులు లబ్ధి పొందారు.

## రేషన్ కార్డు, రేషన్ దుకాణాల సమాచారం కోసం 'మేరా రేషన్ యాప్'

వినియోగదారుల వ్యవహారాల, ఆహారం, ప్రజా పంపిణీల మంత్రిత్వ శాఖ 'మేరా రేషన్ మొబైల్ యాప్'ను విడుదల చేసింది. ఈ యాప్ ఎవరైతే కొత్త ప్రాంతాలకు వెళ్లి జీవనం సాగిస్తుంటారో వారికి సాయం చేస్తుంది. వలస కార్మికుల జీవనాలను సులభతరం చేస్తుంది. హిందీ, ఇంగ్లీష్‌లో ఉన్న ఈ యాప్ సాయంతో, ఆధార్ ధృవీకరణ ద్వారా దేశంలో ఎక్కడి నుంచైనా, ఎవరైనా రేషన్‌ను కొనుగోలు చేయొచ్చు. త్వరలోనే ఈ సేవలు 14 ఇతర భారతీయ భాషల్లో కూడా అందుబాటులోకి రానున్నాయి. ఈ యాప్ సాయంతో దగ్గర్లోని రేషన్ దుకాణం సమాచారం కూడా పొందవచ్చు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన–ఒకే దేశం, ఒకే రేషన్ కార్డు అనే పథకంలో భాగంగా ఈ యాప్ ఉంది. ఈ పథకం ఆగస్ట్ 2019లో నాలుగు రాష్ట్రాల నుంచి ప్రారంభమైంది. ప్రస్తుతం ఇది మరింత విస్తరించి 32 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అందుబాటులోకి వచ్చింది. రేషన్ కార్డును ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి మార్చుకునే వెసులుబాటు(పోర్టబులిటీ)ను కల్పించడంతో 69 కోట్ల మందికి పైగా ప్రజలు లబ్ధి పొందుతున్నారు. ప్రతి నెలా 1.5 కోట్ల మందికి పైగా ప్రజలు పోర్టబులిటీతో అనుసంధానం చేసుకుంటున్నారు.

# అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల్లో

## అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ



చిన్న పిల్లలు, యువత సరికొత్త టెక్నాలజీని, నూతన రూపకల్పనలు చేశారంటూ మనం ఎన్నో కథలు, మరెన్నో వార్తలు చదివి, విని ఉంటాం. కొన్ని సార్లు చూసుంటాం కూడా. వర్ధమాన శాస్త్రవేత్తలు, నవకల్పనల రూపకర్తల కలలకు రెక్కలకు ఇచ్చేందుకు ప్రభుత్వం అటల్ ఇన్నొవేషన్ పథకాన్ని ఆవిష్కరించింది. దేశవ్యాప్తంగా 7 వేలకు పైగా పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబులను ఏర్పాటు చేసింది. ఈ ల్యాబులు విద్యార్థులకు వినూత్న ఆవిష్కరణలు సృష్టించడంలో సాయం చేస్తున్నాయి. ఈ పథకం మరింత విజయం సాధించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబులలో విద్యార్థులు క్లౌడ్ కంప్యూటింగ్ నైపుణ్యాలు నేర్చుకునేందుకు అమెజాన్ వెబ్ సర్వీసెస్ సాయం చేస్తుంది. దీని కోసం నీతి ఆయోగ్‌తో కలిసి ఒప్పంద పత్రంపై సంతకాలు కూడా చేసింది. అటల్ ఇన్నొవేషన్ మిషన్ డైరెక్టర్ ఆర్ రామనన్ చెప్పిన దాని ప్రకారం, అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతిభ గల విద్యార్థులకు డిజిటల్, వెబ్ ఆధారిత సాంకేతికలపై శిక్షణ ఇస్తుంది. ఈ శిక్షణతో వారి సృజనాత్మకతను, వినూత్న నైపుణ్యాలను మరింత మెరుగుపర్చనుంది.

### ఒక్క ఏడాదిలోనే అటల్ పెన్షన్ యోజనలో 65 లక్షల మందికి పైగా చేరిక




వయసు మళ్లిన తర్వాత వచ్చే ఆర్థిక ఇబ్బందులు దేశంలో చాలా మంది ప్రజలను తీవ్రంగా వేధిస్తుంటాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకే, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అటల్ పెన్షన్ యోజన(ఏపీవై)ను జూన్ 1, 2015న ప్రారంభించారు. పింఛను నిధి నియంత్రణ, అభివృద్ధి సాధికార సంస్థ(పి.ఎఫ్.ఆర్.డి.ఏ) ఫిబ్రవరి 2021లో విడుదల చేసిన డేటాలో 2.72 కోట్ల మంది ప్రజలు ఏపీవై కింద తమ ఖాతాలను తెరిచినట్టు వెల్లడైంది. గత ఏడాది ఫిబ్రవరిలో ఈ ఖాతాదారులు 2.07 కోట్లుగానే ఉన్నారు. అంటే గత ఏడాదితో పోలిస్తే 31.48 శాతం మంది ఖాతాదారులు పెరిగారు. ఈ పథకం కింద 60 ఏళ్లు దాటిన తర్వాత ప్రతి వ్యక్తికి నెలకు రూ.1,000 నుంచి రూ.5,000 పింఛను వస్తుంది. అయితే ఈ పింఛనును ఖాతాదారుడు జమ చేసిన మొత్తానికి అనుగుణంగా లెక్కిస్తారు. అటల్ పెన్షన్ యోజన కింద ఒక వ్యక్తి నెలకు జమ చేసే మొత్తంతో కేవలం పింఛన్ మాత్రమే కాకుండా, ఈ పాలసీదారుడి కుటుంబ సభ్యులు కూడా ప్రయోజనం పొందుతారు. ఒకవేళ పాలసీదారుడు మరణిస్తే ఆయన లేదా ఆమె కుటుంబ సభ్యులు ఈ ప్రయోజనాలు పొందుతారు.

### బెంగళూరులో దేశంలోనే తొలి కేంద్రీకృత ఏసీ రైల్వే టర్మినల్



దేశంలోనే తొలి కేంద్రీకృత ఎయిర్ కండిషన్డ్(ఏసీ) రైల్వే టర్మినల్‌ను భారతీయ రైల్వే బెంగళూరులో ఏర్పాటు చేసింది. ఈ ఏసీ టర్మినల్ ఏర్పాటుతో రైల్వే అభివృద్ధిని సరికొత్త స్థాయిలకు తీసుకెళ్లింది. ఈ టర్మినల్‌కు ప్రముఖ సివిల్ ఇంజనీర్, భారతరత్న సర్ ఎం. విశ్వేశ్వరయ్య పేరును పెట్టారు. ప్రపంచ స్థాయి అధునాతన సేవలను ప్రయాణికులకు అందించేందుకు కట్టుబడి ఉన్న రైల్వే, ఈ టర్మినల్‌ను ఏర్పాటు చేసింది. రూ.314 కోట్ల ఖర్చుతో నిర్మించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇది ప్రారంభం కావాల్సి ఉంది. కానీ అనుకోని కారణాల చేత ఇది కాస్త ఆలస్యంగా అందుబాటులోకి వచ్చింది. ఈ టర్మినల్ 42,000 చదరపు మీటర్లలో విస్తరించి ఉంది. 50,000 మంది ప్రయాణికులు ఈ టర్మినల్ ద్వారా రాకపోకలు కొనసాగించవచ్చు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ రైల్వే సరికొత్త స్థాయిను అందుకుంటోంది. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో రైల్వే పలు కార్యక్రమాలను చేపడుతోంది.

# “బలమైన, పారదర్శక పంచాయతీ రాజ్ వ్యవస్థతోనే స్వావలంబన భారత్ సాధ్యం”



**నరేంద్ర సింగ్ తోమర్**

**గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, రైతు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి**

భారత్‌లో మరోసారి రామరాజ్యాన్ని స్థాపించాలనే కల జాతిపిత మహాత్మా గాంధీ కాలంలో కనిపించింది. దేశంలో ఉన్న లక్షన్నరకు పైగా గ్రామాల్లో బలమైన పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, గ్రామీణ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారు. గాంధీజీ ఎప్పుడు చెబుతుండేవారు. నిజమైన పరిపాలన ప్రభుత్వం దేశ రాజధానిలో కూర్చుంటే రాదు, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని అనేవారు.

గ్రామాల అభివృద్ధిలో పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటి ద్వారా పురాతన కాలం నుంచి మన దేశంలో సామాజిక సంబంధాలు బలంగా ఉన్నాయి. ఈ పంచాయతీలకు ఎలాంటి చట్టపరమైన నిర్మాణాలు లేనప్పటికీ, గ్రామాల అభివృద్ధిలో కీలక స్తంభాలుగా ఇవి ఉన్నాయి. భారత్ ఎన్నో శతాబ్దాలు విదేశీయుల దోపిడీకి గురైంది. కానీ ఎప్పుడూ కూడా తన గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఉన్న బలమైన సామాజిక సంబంధాలను కోల్పోలేదు. ఈ పంచాయతీల ద్వారా గ్రామాల్లో ఐకమత్యం, సామాజిక సామరస్యం కొనసాగేది.

బ్రిటీష్ వైస్రాయి లార్డ్ రిప్పన్ భారతీయ పంచాయతీ రాజ్ వ్యవస్థ ఎంతో గొప్పదని మెచ్చుకునేవారు. 1882లో బ్రిటీష్ రాజ్ కాలంలో భారత్‌లో గ్రామీణ ప్రాంతాల స్థానిక స్వపరిపాలన ప్రభుత్వాన్ని పంచాయతీ రాజ్ వ్యవస్థ నుంచే ఆయన అమలు చేశారు.

రాజ్యాంగంలో 73వ సవరణ చేపట్టడం ద్వారా, పంచాయతీ రాజ్ వ్యవస్థకు ప్రాథమిక, అధికారిక రూపాన్ని ఇచ్చారు. ఏప్రిల్ 24, 1993లో ఈ చట్టం దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఈ రోజునే మనం పంచాయతీ రాజ్ దివాస్‌గా జరుపుకుంటున్నాం.

రాజ్యాంగం పరంగా 2,55,487 గ్రామ పంచాయతీలు, ఏడున్నర వేల మధ్యవర్తిత్వాలు, జిల్లా పంచాయతీలు దేశంలో ఏర్పాటయ్యాయి. ఇవి ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక వ్యవస్థకు బలమైన మూల స్తంభాలుగా ఉన్నాయి. ప్రతి ఐదేళ్లకు గ్రామాల్లో ప్రజలు తమ గ్రామ ప్రభుత్వాలను ఓటు వేసి మరీ ఎంచుకుంటున్నారు. మహిళా సాధికారికతకు గ్రామ పంచాయతీలు ఒక ముఖ్యమైన ఉదాహరణగా కూడా నిలుస్తున్నాయి. దేశంలో 31.65 లక్షల మంది పంచాయతీలకు ఎన్నికైతే, వారిలో 46 శాతం అంటే 14.53 లక్షల మంది మహిళలే ఉన్నారు. గ్రామీణ స్వపరిపాలనను పూర్తి సామర్థ్యంతో వీరు నడిపిస్తున్నారు.

ముందటి ఏడాది పంచాయతీ రాజ్ దివాస్‌ను లాక్‌డౌన్ కాలంలో ఏప్రిల్ 24, 2020న నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రెండు బహుమతులను అందజేశారు. అదేవిధంగా వర్చ్యువల్ విధానంలో పంచాయతీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రతిష్టాత్మకమైన పథకం స్వామిత్వను ప్రధాన మంత్రి ఆవిష్కరించారు. ఇది గ్రామాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయడానికి, బలోపేతం చేయడానికి అతి ముఖ్యమైనదిగా ఉంది.

> **“బలమైన, పారదర్శకమైన, పుష్కల వనరులున్న పంచాయతీ రాజ్ వ్యవస్థ భారతదేశాన్ని స్వావలంబన దిశగా మార్చేందుకు తోడ్పడుతుంది.”**

స్వాతంత్ర్యం సంపాదించినప్పటి నుంచి గ్రామాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడం అతి కీలకమైనదిగా ఉంది. మహాత్మా గాంధీ 151వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించేందుకు ప్రభుత్వం 83 కోట్లకు పైగా గ్రామాలకు ఆస్తి హక్కులను జారీ చేసింది. అంతకుముందు ఈ గ్రామాలకు ఈ భూమి తమది అని చెప్పుకోవడానికి ఎలాంటి చట్టపరమైన డాక్యుమెంట్లు ఉండేవి కావు.

స్వామిత్వ పథకం కింద గ్రామాల్లో చేపట్టే డ్రోన్ మ్యాపింగ్, కేవలం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆస్తి హక్కులను కల్పించడమే కాకుండా, దేశంలో ఉన్న ప్రతి గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

2021 బడ్జెట్‌లో ప్రభుత్వం స్వామిత్వ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఇది గత ఏడాది నుంచి ఆరు రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది. చివరిసారి పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా, ప్రధాన మంత్రి ఏకీకృత ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్‌ను, దాని మొబైల్ అప్లికేషన్‌ను ఆవిష్కరించారు. ఇది పంచాయతీల్లో పారదర్శకతను, వేగవంతమైన వ్యవస్థను తీసుకొస్తోంది.

కోవిడ్-19కు అడ్డుకట్ట వేసేందుకు పంచాయతీలు తీవ్రంగా కృషి చేశాయి. ఈ సంక్షోభ సమయంలో వలస కూలీలను ఆదుకున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో గ్రామ ప్రతినిధులు చర్చలు జరుపుతూ.. కరోనా వ్యాప్తి అడ్డుకట్టకు సహకరించారు.

ఈ సంక్షోభ సమయంలో ఎంజీఎన్ఆర్ఈజీఏ, గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ యోజన కింద అవసరమైన ప్రతి ఒక్కరికీ, పేదవారికి ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పించింది. గత ఆర్థిక సంవత్సరంలో



**నగరాల మాదిరిగా గ్రామాలు కూడా ప్రణాళికబద్ధంగా అభివృద్ధి సాగిస్తున్నాయని నేటి గ్రామాలు రుజువు చేస్తున్నాయి. భవిష్యత్ ప్రణాళికలను కూడా ఇవి సిద్ధం చేసుకుంటున్నాయి.**

రికార్డు స్థాయిలో 387.66 కోట్ల మ్యాన్‌డేస్‌కు ఉపాధి కల్పించింది. 11.25 కోట్ల మందికి పైగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి లభించింది. అదేవిధంగా గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ యోజన కింద 50.78 కోట్ల మ్యాన్‌డేస్ ఉపాధిని అందించింది ప్రభుత్వం.

ఇంతకుముందు ఎన్నడూ లేనంతగా అత్యధికంగా స్థానిక గ్రామీణ సంస్థలకు రూ.60,750 కోట్లను కేటాయించింది ప్రభుత్వం. 15వ ఆర్థిక సంఘం(2021-26) ప్రతిపాదనల్లో, స్థానిక గ్రామీణ సంస్థలకు రూ.2,36,805 కోట్లను కేటాయించాలని చెప్పింది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సౌకర్యాలకు అదనంగా రూ.43,928 కోట్లను అందించాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం ఆమోదించింది.

గ్రామాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి పథకాన్ని(జీపీడీపీ) 96 శాతం గ్రామ పంచాయతీలు అమలు చేస్తున్నాయి. ఆర్థిక సంఘం కేటాయించిన ఈ నిధులను కూడా పారదర్శకంగా ఖర్చు పెడుతున్నాయి. ఈ ఏడాది జిల్లాలు, మధ్యవర్తిత్వ పంచాయతీలు కూడా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. నగరాల మాదిరిగా గ్రామాలు కూడా ప్రణాళికబద్ధంగా అభివృద్ధి సాగిస్తున్నాయని నేటి గ్రామాలు రుజువు చేస్తున్నాయి. భవిష్యత్ ప్రణాళికలను కూడా ఇవి సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ పథకాలను దేశ రాజధానిలో చేపట్టలేదు. గ్రామాలే తమకు తాముగా జన్ యోజన కార్యక్రమం ద్వారా వీటిని అమల్లోకి తెస్తున్నాయి.

పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా 2018లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్(ఆర్జీఎస్ఏ) ను ప్రారంభించారు. పంచాయతీలకు ఎంపికైన వారికి, ఇతర ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారి సామర్థ్యతను పెంచాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

2018 నుంచి, ఆర్థిక సంఘం కేటాయించిన నిధుల వాడకాన్ని పీఆర్ఐఏ సాఫ్ట్(పంచాయతీ రాజ్ ఇన్‌స్టిట్యూషన్స్ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్)లో నమోదు చేస్తున్నారు. జియో ట్యాగింగ్, ప్రతి ఆస్తికి సంబంధించిన చిత్రాల అప్‌లోడింగ్ ప్రక్రియలన్నీ ఆర్థిక సంఘం కేటాయించిన ఈ నిధుల నుంచే చేపడుతూ..పంచాయతీ రాజ్ సిస్టమ్‌ను పూర్తిగా పారదర్శకంగా ఉంచుతున్నారు. ఈ-గ్రామ్ స్వరాజ్ అప్లికేషన్ సాయంతో పంచాయతీల పనితీరును సమీక్షిస్తున్నారు. గ్రామాల్లో పనులను ఎప్పటికప్పుడు నివేదించడం, ప్రతి పనిని పర్యవేక్షించడం చేస్తున్నారు. 14వ ఆర్థిక సంఘం ఖాతాల ఆన్‌లైన్ ఆడిట్ ఇప్పటికే 23 రాష్ట్రాల్లో ప్రారంభమైంది.

ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ నడుస్తోన్న ఈ కాలంలో, దేశ రాజధాని ఢిల్లీకి, పంచాయతీలకు దూరం పూర్తిగా కనుమరుగైంది. ఢిల్లీ నుంచి రూ.100 విడుదలైనా, అవి గ్రామాల అభివృద్ధికి, సంక్షేమానికి వాడారో, లేదో ఇట్టే తెలిసిపోతుంది.

ప్రభుత్వం గత ఏడేళ్లుగా క్షేత్ర స్థాయిలో పలు నిర్మాణాత్మక సంస్కరణలను చేపట్టి పరిపాలనను బలోపేతం చేసింది. గ్రామాలు స్వావలంబన సాధించినప్పుడే, భారత్ స్వావలంబన సాధిస్తుందని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు.

బలమైన, పారదర్శకమైన, పుష్కల వనరులున్న పంచాయతీ రాజ్ వ్యవస్థ భారతదేశాన్ని స్వావలంబన దిశగా మార్చేందుకు తోడ్పడుతుంది. ■



# మధ్య తరగతి ప్రజలు అద్భుతాలను సృష్టించగలరు

> "అద్భుతాలు సృష్టించడంలో మధ్య తరగతి ప్రజలకు ఎంతో శక్తి ఉంది. మధ్య తరగతి ప్రజలు సులభతర జీవనం(ఈజ్ ఆఫ్ లివింగ్) నుంచి ఎన్నో ప్రయోజనాలు పొందుతారు. చౌక ఇంటర్నెట్, తక్కువ ధరలకే స్మార్ట్‌ఫోన్లు అందుబాటు, ఉడాన్ పథకం కింద తక్కువకే దొరుకుతోన్న విమాన టిక్కెట్లు, మన జాతీయ రహదారులు, సమాచార మార్గాలు, – వంటివి మన మధ్య తరగతి ప్రజలకు సహకరిస్తున్నాయి."
>
> – ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

**ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్–2020 (సులభతర జీవన సూచిక –2020) జీవన సౌలభ్యం విషయంలో నగరాల ర్యాంకింగ్‌ను తెలియజేస్తుంది. అంతేకాక మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగ్గా తీర్చిదిద్దడం ద్వారా నగరాలు ఎలా రూపాంతరం చెందాయి, పురపాలక సంస్థలు స్మార్ట్ నగరాలుగా ఎలా మారాయి అనే విషయాలను కూడా వివరిస్తుంది. నగరాలను పునరుద్ధరించడం, మంచి పాలనదక్షత, జవాబుదారీతనం, జీవన సౌలభ్యం వంటివి స్మార్ట్ సిటీ అంటే ఏంటో తెలియజేస్తాయి.**


సులభతర జీవన సూచిక(ఈఓఎల్ఐ) జీవన ప్రమాణాలను, పట్టణాభివృద్ధి కోసం తీసుకున్న పలు కార్యక్రమాల కొలమానంగా ఉపయోగపడుతుంది. ప్రజల జీవనాలను సులభతరం చేసేందుకు ఎలాంటి విధానాలను అమలు చేయాలనే విషయంపై కూడా ఇది సాయం చేస్తుంది. ఈ సూచీలో పాలుపంచుకునే నగరాలకు సంబంధించిన జీవన ప్రమాణాలు, ఆర్థిక సామర్థ్యం, స్థిరత్వం, కష్టకాలాల నుంచి తిరిగి కోలుకోవడం వంటి వాటి గురించి సమగ్ర సమాచారాన్ని అందిస్తుంది. పౌరుల అభిప్రాయాల సేకరణ ద్వారా కూడా నగర పరిపాలన కార్యాలయాలు అందించే సేవలను విశ్లేషిస్తోంది. గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి(స్వతంత్ర బాధ్యతలు) హర్దీప్ సింగ్ పూరి 2020 ఏడాదికి చెందిన సులభతర జీవన సూచిక, నగరాల పనితీరు సూచికను మార్చి 2021లో విడుదల చేశారు.

సులభతర జీవన సూచిక 2020 కింద ప్రకటించిన ర్యాంకులలో పది లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాలు, పది లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న నగరాలు ఉన్నాయి. ఈ 2020లో సులభతర జీవన సూచిక కోసం చేపట్టిన కార్యాచరణలో 111 నగరాలకు చెందిన సుమారు 32 లక్షల మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ సూచిక ద్వారా దేశంలో ఏ నగరాల్లో సులభతర జీవనం ఉందో తెలియజేశారు. నగరాల పనితీరు సూచిక సేవలలో, ఆర్థిక, విధాన, సాంకేతిక, పాలనలను కూడా కొలమానంలోకి తీసుకుని, జాబితాను సిద్ధం చేశారు. ■

### టాప్ 10 నగరాలు

(పది లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్నవి)

01 బెంగళూరు
02 పుణే
03 అహ్మదాబాద్
04 చెన్నై
05 సూరత్
06 నేవి ముంబై
07 కోయంబత్తూర్
08 వడోదర
09 ఇండోర్
10 గ్రేటర్ ముంబై



### టాప్ 10 నగరాలు

(పది లక్షల కంటే తక్కువ జనాభా ఉన్నవి)

01 షిమ్లా
02 భువనేశ్వర్
03 సిల్వాసా
04 కాకినాడ
05 సేలం
06 వెల్లూరు
07 గాంధీనగర్
08 గురుగ్రాం
09 దేవంగరే
10 తిరుచారిపల్లి

### టాప్ పురపాలక సంఘాలు


పది లక్షలకు పైగా జనాభా ఉన్న కేటగిరీలో, ఇండోర్ అత్యధిక ర్యాంక్ పొందిన పురపాలక సంఘంగా నిలిచింది. ఆ తర్వాత సూరత్, భోపాల్ ఉన్నాయి. పది లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న కేటగిరీలో న్యూఢిల్లీ పురపాలక మండలి ముందంజలో నిలిచింది. ఆ తర్వాత తిరుపతి, గాంధీనగర్ ఉన్నాయి.





# అజరామరుడైన భారత సినీ దిగ్గజం

*ప్రపంచంలో అత్యంత ప్రముఖ దర్శకుల్లో ఒకరైన అకీరా కురొసావా, "సత్యజిత్ రాయ్ సినిమా చూడలేదు అంటే, సూర్య, చంద్రుని చూడని ప్రపంచంలో మీరు ఉంటున్నారనే అర్థం.." అని అన్నారు. ఏప్రిల్ 23న ఆయన వర్ధంతి సందర్భంగా ఈ భారతీయ సినీ దిగ్గజానికి ఘన నివాళులు అర్పిస్తున్నాం. సినిమా పరిశ్రమకు ఆయన అందించిన సహకారాన్ని గుర్తు చేసుకుంటున్నాం. పథేర్ పాంచాలీ లాంటి అద్భుతమైన చిత్రాలను సత్యజిత్ రాయ్ సినీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. పథేర్ పాంచాలీ చిత్రం 'అపు చిత్ర త్రయం'లో మొదటిది.*



**జననం:** మే 2, 1921
**మరణం:** ఏప్రిల్ 23, 1992

Bahu din dhare bahu krosh doore
Bahu vyay kari bahu desh ghure
Dekhite giyechchi parvat-mala,
Dekhit giyechchi sindhu I
Dekha hoy naai chakshu meliya
Ghar hote shudhu dui paa pheliya
Ek ti dhaner shisher upare
Ek ti shishir-bindu

గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ పద్యాన్ని తన తల్లితో పాటు శాంతినికేతన్‌కు వచ్చిన మానిక్ అనే విద్యార్థి పుస్తకంలో రాశారు. ఈ పద్యంలో ఉన్న అర్థం ఏమిటంటే, ''మన చుట్టూ ఉన్న వాటికి మనం విలువను ఇవ్వం, మనకు దూరంగా ఉన్న వాటికి మాత్రం మనం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం.." ఎవరి పుస్తకంలో అయితే ఠాగూర్ ఈ పద్యాన్ని రాశారో, ఆయనే ప్రపంచానికి సత్యజిత్ రాయ్‌గా పరిచయం అయ్యారు. గురుదేవ్ పద్యం నుంచి జీవిత వాస్తవం తెలుసుకున్న సత్యజిత్ రాయ్, తన సినిమాలను ఎన్నడూ ఆస్కార్ అవార్డులకు పంపలేదు.

సత్యజిత్ రాయ్ మే 2న, 1921లో జన్మించారు. దురదృష్టవశాత్తు ఆయన తన తండ్రిని మూడేళ్ల వయసులోనే కోల్పోయారు. ఆయన చిన్నతనమంతా ఎంతో కష్టంగా గడిచింది. శాంతినికేతన్ యూనివర్సిటీ, ప్రెసిడెన్సీ కాలేజీలో ఆయన విద్యను అభ్యసించారు. ఆ తర్వాత గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేశారు. జిమ్ కార్బెట్‌కు చెందిన మ్యాన్ ఈటర్స్ ఆఫ్ కుమాన్ పుస్తకం ముఖచిత్రాన్ని ఆయనే రూపకల్పన చేశారు. ఆ తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ రాసిన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' ముఖచిత్రాన్ని కూడా సత్యజిత్ రాయ్‌నే తీర్చిదిద్దారు. 1950లో లండన్ వెళ్లిన తర్వాత సత్యజిత్ రాయ్ జీవితమే పూర్తిగా మారిపోయింది. ఆయన అక్కడే ఉండి ఆరు నెలల్లో వందకు పైగా సినిమాలను చూశారు.

ఆ తర్వాత కోల్‌కతా వచ్చిన తర్వాత, అర్థవంతమైన సినిమాను తీయాలని నిర్ణయించారు. భారతీయ గ్రామాల్లో కుటుంబాలు ఎదుర్కొనే సమస్యల నుంచి 'పథేర్ పాంచాలీ' సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమాను బిభూతి భూషన్ బంద్యోపాధ్యాయ్ అనే స్వీయ కథాత్మక నవల ఆధారంగా తీశారు. కానీ అపు చిత్ర త్రయం–పథేర్ పాంచాలీ, అపరాజితో, అపుర్ సంసార్ సత్యజిత్ రాయ్‌ని చిరస్మణీయునిగా నిలిపాయి. ఆయన మిగిలిన సినిమాలు, ఇతర చిత్రాలు కూడా అద్భుతమైనవిగా పేరొందాయి. పేరులోకి రాని దర్శకులకు, ఔత్సాహిక నటుల సినిమాలకు పెట్టుబడులు పెట్టేందుకు అప్పట్లో ఎవరూ ముందుకు వచ్చేవారు కాదు. కానీ 1955లో పథేర్ పాంచాలీ విడుదలయ్యాక, ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా పేరు మారుమోగిపోయింది. 11కి పైగా అంతర్జాతీయ అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. మూడు దశాబ్దాల సినీ జీవితంలో ఆయన ముప్పై మూడుకు పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. వాటిలో పరాశ్ పథార్, మహాపురుష్, అపుర్ సంసార్, మహానగర్, చారులత, అపరాజితోలు ఉన్నాయి. అలాగే హిందీ చిత్రం శత్రంజ్ కే ఖిలాడీకి కూడా దర్శకత్వం వహించారు. సత్యజిత్ రాయ్ సినిమాలు చాలా నెమ్మదిగా సాగుతాయి. కానీ ఆయన రూపొందించే సినిమాలు లోతైన ఆలోచనలను, అర్థాలను, మనుషుల మధ్య ఉండే ప్రేమను ప్రతిబింబిస్తాయి. సత్యజిత్ రాయ్ సినిమాలు చూస్తున్నంత సేపు మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

1978లో బెర్లిన్ సినిమా వేడుకలో ప్రపంచంలో ఉన్నముగ్గురు గొప్ప దర్శకుల్లో ఒకరిగా రాయ్‌కు నిర్వహణ కమిటీ పురస్కారం ఇచ్చింది. వివిధ కళలలో చూపిన ప్రతిభకు కేంద్ర ప్రభుత్వం కూడా 32 జాతీయ పురస్కారాలతో ఆయన్ను గుర్తించింది. 1985లో ఆయనకు దాదాసాహేబ్ ఫాల్కే అవార్డును కూడా ప్రదానం చేసింది. 1992లో జీవితకాల పురస్కారాలు భారతరత్న, ఆస్కార్‌లను అందుకున్నారు. రాయ్‌కి ఆరోగ్యం బాగోలేకపోవడంతో ఆస్కార్ పురస్కారాల కమిటీ అధికారులు స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏప్రిల్ 23, 1992న గుండెపోటుతో సత్యజిత్ రాయ్ కాలం చేశారు. ■



ప్రత్యేక నివేదిక


వాహన తుక్కు విధానం

# తుక్కు వాహనాల నుంచి సంపద

**ముందు ఎటువంటి వాహన తుక్కు విధానం లేకపోవడంతో, ప్రజలు తమ పాత, నిరుపయోగ వాహనాలను ఎంతో కొంత ధరకు వ్యర్థ మార్కెటులో అమ్మేవారు. 20 ఏళ్లు, 15 ఏళ్లకు పైబడిన ప్రైవేట్, వాణిజ్య వాహనాలను అమ్మితే కనీసం వేరుశెనగలు కూడా వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి! పాత, నిరుపయోగ వాహనానికి మెరుగైన విలువ రావడమే కాకుండా, కొత్త తుక్కు విధానం కాలుష్యాన్ని తగ్గించేందుకు, దేశంలో వాహన తయారీని పెంచేందుకు సాయం చేయనుంది.**

అధికారిక డేటా ప్రకారం, దేశంలో 20 ఏళ్లకు పైబడి 51 లక్షల తేలికపాటి మోటార్ వాహనాలున్నాయి. అదేవిధంగా 15 ఏళ్లకు పైబడిన వాహనాలు భారత్‌లో 34 లక్షలుగా ఉన్నాయి. వీటికి తోడు, 17 లక్షల వాణిజ్య వాహనాలు 15 ఏళ్లకు పైబడినవే. ఇవన్ని అవసరమైన సామర్థ్య ధ్రువీకరణ పత్రం లేకుండానే రోడ్లపై చక్కర్లు కొడుతున్నాయి. ఈ వాహనాలు దేశంలో వాహన కాలుష్యానికి ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అంతేకాక రోడ్డు భద్రతకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ కారణం చేతనే ప్రభుత్వం మొట్టమొదటిసారి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వాహన తుక్కు విధానంతో ప్రజల ముందుకు వచ్చింది. జర్మనీ, యూకే, అమెరికా, జపాన్ లాంటి దేశాలు అనుసరిస్తోన్న ప్రపంచ స్థాయి విధానాలపై సమగ్ర అధ్యయనం చేపట్టిన తర్వాత ఈ విధానాన్ని తీసుకుని వచ్చింది.

నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్య ప్రజల ప్రయోజనం కోసం పలు రకాల చర్యలు తీసుకుంది. పర్యావరణంపై సానుకూల ప్రభావం చూపేందుకు పలు విధానాలను రూపొందించింది.



**కొత్త నిబంధనల కాలక్రమం కింద విధంగా ఉంది:**


- **అక్టోబర్ 1, 2021** – సామర్థ్య పరీక్షలు, తుక్కు కేంద్రాల కోసం నిబంధనలు
- **ఏప్రిల్ 2, 2022** – 15 ఏళ్లకు పైబడిన పీఎస్‌యూ, ప్రభుత్వ రంగ వాహనాలను తుక్కుగా మార్చడం
- **ఏప్రిల్ 1, 2023** – భారీ వాణిజ్య వాహనాలకు తప్పనిసరిగా సామర్థ్య పరీక్ష అవసరం
- **జూన్ 1, 2024** – తప్పనిసరిగా సామర్థ్య పరీక్ష అవసరం(ఇతర కేటగిరీ వాహనాలకు కూడా దశల వారీగా)

**లక్షల కొద్దీ కొత్త ఉద్యోగాలు వచ్చేస్తాయ్**

# వాహన తుక్కు విధానం గురించి మీ అందరూ తెలుసుకోవాల్సిన అంశాలు

## తుక్కు విధానమంటే ఏమిటి

- కొత్తగా తీసుకొచ్చిన వాహన తుక్కు విధానం 15 ఏళ్లకు పైబడిన అన్ని వాణిజ్య వాహనాలకు వర్తిస్తుంది. అంతేకాక 20 ఏళ్లకు పైబడిన ప్రైవేట్ వాహనాలకు కూడా ఈ విధానం అమల్లోకి వస్తుంది. ప్రతి ఏడాది ప్రభుత్వం ధ్రువీకరించిన సామర్థ్య పరీక్షా కేంద్రాలలో వ్యక్తిగత వాహనాలు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాల్సి ఉంది. అదేవిధంగా పాత వాహనాలు తిరిగి రిజిస్ట్రేషన్ చేయించుకునేటప్పుడు వాహనం బట్టి రెండు లేదా మూడింతలు ఫీజులు పెరుగుతాయి.
- ఒకవేళ సామర్థ్య ధ్రువీకరణ పత్రం తప్పుడుదని లేదా అనర్హమైనదని గుర్తిస్తే వాణిజ్య వాహనాలను 15 ఏళ్ల తర్వాత సేవల నుంచి ఉపసంహరిస్తారు.
- సామర్థ్య పరీక్షల్లో విఫలమై, రిజిస్ట్రేషన్ పునరుద్ధరణకు వీలుకాని 20 ఏళ్లకు పైబడిన ప్రైవేట్ వాహనాలను కూడా తుక్కుగా మార్చాల్సి ఉంది. 15 ఏళ్లు పూర్తయిన తర్వాత, ఈ వాహనాల తిరిగి రిజిస్ట్రేషన్ ఫీజులు బాగా పెరుగుతాయి.
- కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాలు, పురపాలక సంస్థలు, పంచాయతీలు, రాష్ట్ర రవాణా కింద నడిచే వాహనాలు, కేంద్ర, రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థల వాహనాలన్నీ నమోదు తేదీ నుంచి 15 ఏళ్ల తర్వాత కచ్చితంగా తుక్కు లేదా డీరిజిస్టర్ చేయాల్సి ఉంటుంది.



## వాహన తుక్కు విధానం ప్రయోజనాలు

1. పాత వాహనానికి అందించే తుక్కు విలువ స్క్రాపింగ్ కేంద్రాల వద్ద కొత్త వాహనానికి చెందిన ఎక్స్‌షోరూం ధరలో 4–6 శాతం వరకు ఉంటుంది.
2. తుక్కు ధ్రువీకరణ పత్రం ఉంటే వాహన తయారీదారులు కొత్త వాహనం కొనుగోలుపై 5 శాతం వరకు డిస్కౌంట్‌ను కూడా ఇస్తారు. ఒకవేళ మీరు ఎక్స్–షోరూం ధర రూ.10 లక్షలకు వాహనం కొంటే, రూ.50,000 వరకు మీకు తగ్గింపు లభిస్తుంది. ఈ డిస్కౌంట్ వాహన తయారీదారులు ఎప్పుడికప్పుడు ఇచ్చే డిస్కౌంట్లకు అదనం.
3. తుక్కు ధ్రువీకరణ పత్రం ఉంటే కొత్త వాహనం కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫీజులను కూడా మాఫీ పొందవచ్చు.
4. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యక్తిగత వాహనాలపై 25 శాతం వరకు, వాణిజ్య వాహనాలకు 15 శాతం వరకు రోడ్డు పన్ను తగ్గింపును ఇస్తున్నాయి.

**ఖర్చులను తగ్గించేందుకు పునరుపయోగించడం**
దేశవ్యాప్తంగా స్క్రాపింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. స్క్రాపింగ్ కేంద్రాల వద్ద పాత వాహనాలను పునరుపయోగించడం చేస్తారు. స్క్రాపింగ్ విధానాలు అందుబాటులో లేని దేశాలలోని వాహనాలు కూడా ఈ కేంద్రాల వద్ద తుక్కుగా మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ తెలిపారు. అల్యూమినియం, కాపర్, రబ్బర్‌ను పునరుపయోగించడం చేస్తున్నారు. రీసైక్లింగ్ నుంచి వాహన తయారీ కంపెనీలు ముడి సరుకును పొందనున్నాయి. అంచనాల ప్రకారం, వాహన ఖర్చులు 40 శాతం వరకు తగ్గవచ్చని అంచనాలున్నాయి.

పాత, నిరుపయోగంగా ఉన్న వాహనాల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త వాహన తుక్కు విధానం కూడా ఆ దిశగానే నడవనుంది. ఫిబ్రవరి 1, 2021న కేంద్ర బడ్జెట్ ప్రకటించే సమయంలో, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వాహన తుక్కు విధానాన్ని వెల్లడించారు. ఆర్థిక మంత్రి ఈ విధానాన్ని ప్రకటించిన 46 రోజుల్లోనే అంటే మార్చి 18 కల్లా కేంద్ర, రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ కొత్త వాహన తుక్కు విధాన డ్రాఫ్ట్‌ను జారీ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎంత నిఖచ్చిగా ఉందో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. ఈ డ్రాఫ్ట్‌పై అన్ని రకాల సూచనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, అక్టోబర్ 1 నుంచి ఈ విధానం అమల్లోకి రానుంది.

ప్రస్తుతం అమెరికా, జర్మనీ, రష్యా, జపాన్, యూకే లాంటి

# ఈ ప్రయోజనాలను మీరు ఈ విధంగా అర్థం చేసుకోవచ్చు....

ఒకవేళ మీరు మీ వాహనాన్ని తుక్కుకు ఇస్తే, ఆ వాహనం మార్కెట్ ధర రూ.10 లక్షలుగా ఉందనుకుంటే...పాత వాహనంపై స్క్రాపింగ్ కేంద్రాల వద్ద రూ.60,000 వరకు పొందవచ్చు. ఒకవేళ వ్యక్తిగత అవసరాల కోసం మీరు కొత్త పెట్రోల్ వాహనాన్ని ఎక్స్ షోరూం ధర రూ.10 లక్షలకు కొంటే, తుక్కు విధానం కింద ఈ మొత్తాన్ని ఆర్జించవచ్చు.

ఎక్స్–షోరూం ధర
₹ 10,00000

స్క్రాపింగ్ పత్రం సమర్పిస్తే పొందే మొత్తం
₹50,000

₹600
రిజిస్ట్రేషన్ రిబేట్(తగ్గింపు)



ఢిల్లీలో రోడ్డు పన్ను 7 శాతం వరకు ఉంది. అంటే రూ.70,000 రోడ్డు పన్నునే కట్టాల్సి వస్తుంది.

దీనిలో 25 శాతం తగ్గింపు అంటే: రూ.17,500

మొత్తంగా మీరు పొందే లాభం:
60,000+50,000+600+17,500 = 1,28,100

(ఈ లెక్కలు అంచనాలు మాత్రమే. ఒకసారి ఈ పాలసీ డ్రాఫ్ట్ ఖరారు అయిన తర్వాత వీటిలో మార్పులు ఉండవచ్చు)

## ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమొబైల్ కేంద్రంగా భారత్

భారతీయ వాహన తయారీ కంపెనీలు తమ వాహనాల్లో **50%** వరకు ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నాయి.

తుక్కు విధానంలో పునరుపయోగించడాన్ని ప్రోత్సహించడం ద్వారా వాహన ఖర్చులను కూడా తగ్గించవచ్చు. దీంతో ప్రపంచంలో మరింత పోటీకరంగా మారవచ్చు.

తుక్కు విధానం భారత్‌ను ప్రపంచంలో అతిపెద్ద ఆటోమొబైల్ కేంద్రంగా మార్చనుంది. వాహనాల కాలుష్య స్థాయిలను, సామర్థ్యాలను పరీక్షించేందుకు ప్రతి జిల్లాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.



రూ. 10,000 కోట్ల వరకు పెట్టుబడులను ఆకర్షించే అవకాశం

అదే సమయంలో
**35,000**
కొత్త ఉద్యోగాలు ప్రత్యక్షంగా అందిస్తారు. పరోక్షంగా లక్షల కొత్త ఉద్యోగాల కల్పన జరుగుతుంది.

### ఈ–వాహనాలను ప్రోత్సహించడమెలా

కొత్త తుక్కు విధానంతో పాటు, ప్రభుత్వం దేశంలో విద్యుత్ వాహనాలను కూడా ప్రోత్సహిస్తోంది. ఈ వాహనాల్లో వాడే 81 శాతం లిథియం బ్యాటరీలు దేశంలో తయారు చేసినవై ఉంటున్నాయి.

### కాలుష్యానికి చెక్, ఇంధనం ఆదా

- ఈ విధానం కిందకు తీసుకొచ్చిన వాహనాల్లో కోటికి పైగా భారతీయ రోడ్లపై తిరిగేందుకు అనర్హమైనవిగా ఉన్నాయి. 2025 నాటికి, ఇలాంటి ఈ వాహనాలు 2.8 కోట్లకు పెరగనున్నాయి. అధునాతన, ప్రామాణిక వాహనాలతో పోలిస్తే పాత వాహనాలు(15 ఏళ్లకు పైబడినవి) 10 నుంచి 12 రెట్లు ఎక్కువ శాతం కాలుష్యానికి కారణం అవుతున్నాయి.
- ఇలాంటి పాత వాహనాలను రోడ్లపై నుంచి తీసేస్తే co2 ఉద్గారాలను 17 శాతం వరకు తగ్గించవచ్చు. ఇలాంటి వాహనాల నుంచి వచ్చే విషపూరిత కారకాలను కూడా 24 శాతం వరకు కుదించవచ్చు. తాజా అధ్యయనం ప్రకారం, 60 శాతానికి పైగా మొత్తం కాలుష్యం వాహనాల వల్లే తలెత్తుతోంది.

దేశాల్లోనే తుక్కు విధానం ఉంది. ఆయా దేశాల్లో అనుసరిస్తోన్న ప్రపంచస్థాయి విధానాల ప్రకారం దేశంలో తుక్కు విధానాన్ని అమలు చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. కొత్త తుక్కు విధానం కేవలం పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను అందించడమే కాకుండా.. ఆటో మొబైల్ రంగానికి సరికొత్త ఊపును ఇవ్వనుంది. అన్ని సలహాలను, సూచనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ కొత్త విధానం అమల్లోకి రానుంది. ■




# నీటి సంరక్షణకు సుప్రతిష్ఠిత

**తన విధానాల్లో, నిర్ణయాల్లో నీటి సంరక్షణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోన్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు పథకాలను అమల్లోకి తెచ్చింది. ప్రధాన మంత్రి క్రిషి సించాయ్ యోజన, ప్రతి వ్యవసాయ క్షేత్రానికి నీరు కార్యక్రమం(హర్ ఖేత్ కో పానీ), 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' ప్రచారం, నమామి గంగే మిషన్, జల్ జీవన్ మిషన్, అటల్ భుజల్ యోజన వంటి వాటిని చేపట్టింది. ప్రస్తుతం 'వాన నీటిని ఒడిసి పట్టండి : ఎప్పుడు వీలైతే అప్పుడు వర్షపు నీటిని సేకరించండి' పేరుతో మరో చరిత్రాత్మక కార్యక్రమానికి నాంది పలికింది. నీటి పరిరక్షణ కోసం నదుల అనుసంధానం ప్రాజెక్టును కూడా ప్రజలతో కలిసి చేపడుతోంది.**

*నీరే మన జీవితం, మన విశ్వాసం, మన ప్రగతి ధార కూడా. గీటురాయి కంటే ఎంతో విలువైనదిగా నీరు ఉంది. తాకిన ప్రతిసారి ఇనుమును బంగారంగా మార్చుకునే సత్తాను దీనికి ఉందని చెబుతోంది. అలాగే మన జీవితానికి, అభివృద్ధికి నీరు అంతే ముఖ్యమైనదిగా ఉంది.*


– ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



ప్రతి ఏడాది మన దేశంలో మూడింట ఒకటో వంతు భూభాగం వరదలు, కరువుకు ప్రభావితమవుతుండటంతో, 40 మిలియన్ హెక్టార్ల భూమి ప్రభావితమవుతోంది. ఈ అసమతుల్యతను పరిష్కరించగలిగితే, దేశం అపారమైన నీటి నిల్వను కలిగి ఉండి, అభివృద్ధి కథను లిఖించుకోగలదు. ఈ విధ్వంసాన్ని రూపుమాప గలదు. ప్రస్తుత, భవిష్యత్ సంక్షోభాలను ముందుస్తుగానే అంచనా వేసి, ప్రపంచ నీటి దినోత్సవం మార్చి 22 నాడు ప్రభుత్వం నది అనుసంధాన ప్రాజెక్టు, నీటి పరిరక్షణకు శ్రీకారం చుట్టింది. 'వాన నీటిని ఒడిసి పట్టండి : ఎప్పుడు వీలైతే అప్పుడు వర్షపునీటిని సేకరించండి' అనే ప్రచారంతో పాటు, ఎంతో కాలంగా వేచిచూస్తోన్న కేన్– బేత్ వా అనుసంధాన ప్రాజెక్టును కూడా కార్యరూపంలోకి తీసుకొచ్చింది.

### కేన్- బేత్ వా అనుసంధానం

# బుందేల్‌ఖండ్‌కు కొత్త ఉషస్సు




**పాలుపంచుకునే రాష్ట్రాలు**
ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్

**బుందేల్‌ఖండ్‌కు చెందిన జిల్లాలకు ప్రయోజనం**

- మధ్య ప్రదేశ్
  - ఛతర్‌పుర్
  - పన్నా
  - తికంగఢ్
- ఉత్తరప్రదేశ్
  - లలిత్‌పుర్
  - బండ
  - ఝాన్సి
  - మహోబా

కేన్– బేత్ వా అనుసంధాన ప్రాజెక్టు జాతీయ స్థాయిలో తొలిసారి చేపట్టిన నదుల అనుసంధాన కార్యక్రమం. ఇది మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహార్ వాజ్‌పేయి కల కూడా. ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ కలను సాకారం చేస్తున్నారు. ఎంతో కాలంగా వేచిచూస్తోన్న కేన్– బేత్ వా అనుసంధాన ప్రాజెక్టును ఆవిష్కరించడం ద్వారా నదీ అనుసంధాన ప్రాజెక్టు ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాటల్లోనే ఆయనుకున్న సంకల్పం ప్రతిబింబిస్తోంది. ''నదులను అనుసంధానించి రివర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేయడం అటల్‌జీ కల. కేన్– బేత్ వా నదులను అనుసంధానించే బాధ్యతను మేము చేపడుతున్నాం. ఒకసారి కేన్– బేత్ వా ప్రాజెక్టు అమల్లోకి వస్తే, భూగర్భ జలాల్లోకి నీరు చేరి, బుందేల్‌ఖండ్‌లో నీటి శాతం మెరుగవుతుంది. ఇది రైతులకు ఎంతో లబ్ధిని చేకూరుస్తుంది'' అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రతి చుక్క నీటి కోసం ఆరాటపడే బుందేల్‌ఖండ్ వాసులకు ఈ నదుల అనుసంధానం ద్వారా ఊరటనివ్వొచ్చు. నదుల అనుసంధాన ప్రతిజ్ఞలో కూడా ఇదే ప్రతిబింబిస్తుంది.

**221 కి.మీ పొడవైన అనుసంధాన కెనాల్, కెన్ నీటిని బెత్వా నదికి తరలింపు**

*దీని కింద, 2,800 మిలియన్ క్యూబిక్ మీటర్ల(ఎంసీఎం)కు పైగా కెన్ నదీ వరద నీటిని, ధౌదన్ ఆనకట్టలో నిల్వ చేయొచ్చు. అదనంగా 221 కి.మీల పొడవైన అనుసంధాన కెనాల్‌ను నిర్మించి, కెన్ నీటిని బెత్వా నదికి తరలిస్తారు. ఈ అనుసంధాన ప్రాజెక్టుకు పలు ట్యాంకులను, రిజర్వాయర్లను ఇంటిగ్రేట్ చేస్తారు.*

### నీటిపారుదలకు అవసరమైన నీరు

ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా మధ్య ప్రదేశ్‌లో తొమ్మిది జిల్లాలు ప్రయోజనం పొందనున్నాయి. వాటిలో పన్నా, తికంగఢ్, ఛతర్‌పూర్, సాగర్, దామోహ్, దాతియా, విదిషా, శివపురి, రైజెన్ ఉన్నాయి. అలాగే ఉత్తర ప్రదేశ్‌లో కూడా నాలుగు జిల్లాలు దీని కింద ప్రయోజనం పొందనున్నాయి. అవి బండ, మహోబా, ఝాన్సి, లలిత్‌పూర్. కేన్– బేత్ వా నదీ అనుసంధాన ప్రాజెక్టు పూర్తయితే, బుందేల్‌ఖండ్ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. ఈ రెండు రాష్ట్రాల్లో 13 జిల్లాల్లో ఉన్న 10.62 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమికి నీరు లభించి సుస్యశ్యామలంగా మారనుంది.

**8.11**
లక్షల హెక్టార్లు మధ్య ప్రదేశ్‌లో నీటి పారుదల కిందనున్న భూమి

**2.51**
లక్షల హెక్టార్లు ఉత్తర ప్రదేశ్‌లో నీటి పారుదల కిందనున్న భూమి

సురక్షితమైన మంచి నీరు
**62 లక్షల**
మందికి

**130 మెగావాట్ల**
విద్యుత్ ఉత్పత్తి

## ప్రజా ఉద్యమంగా

'వాన నీటిని ఒడిసి పట్టండి' అనే కార్యక్రమాన్ని మార్చి 22 నుంచి నవంబర్ 30 వరకు దేశంలో ఉన్న అన్ని జిల్లాల్లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టనుంది. పెద్ద ఎత్తున ప్రజల భాగస్వామ్యంతో, ఈ నీటి పరిరక్షణ కార్యక్రమం ప్రజా ఉద్యమంగా మారింది. ఇటీవలే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా కేన్– బేత్ వా ప్రాజెక్టు ఎంఓయూపై సంతకం చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీలు నీటి పరిరక్షణ కోసం గ్రామ సభలను నిర్వహించాయి. ఈ సందర్భంగా 'జల శపథం'ను కూడా చేపట్టాయి. ''దేశంలో చాలా వర్షపు నీరు వృధా అవుతోంది. మెరుగైన భారతంలో వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాల్సి ఉంది. దీంతో తక్కువ భూగర్భజలాలపై ఆధారపడొచ్చు. 'వాన నీటిని ఒడిసి పట్టండి' లాంటి కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టడం ఎంతో కీలకం'' అని ప్రధాన మంత్రి

## ప్రధాన మంత్రి 'వాన నీటిని ఒడిసి పట్టండి' కార్యక్రమం

*"నీటి విషయంలో మన స్వభావం మారితే, ప్రకృతి సైతం మనల్ని సమర్థిస్తుంది. తరుచుగా ఆర్మీ విషయంలో మనం ఒకటి వింటూ ఉంటాం. ఎంత శాంతంగా ఉంటే, యుద్ధంలో అంత తక్కువ రక్తపాతం అవుతుంది అని. ఇదే నియమం మనకు నీటి విషయంలో కూడా వర్తిస్తుంది. ఒకవేళ మీరు ఎక్కువ పనిచేస్తే, వర్షాకాలం కంటే ముందే నీటిని పొదుపు చేసే ప్రణాళికలు సిద్ధం చేస్తే, కరువు కాలంలో ఏర్పడే కోట్ల కొద్దీ రూపాయల నష్టాన్ని నివారించవచ్చు. కరువుల వల్ల ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోవడం, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడటం, జంతువులను తరలించడం వంటివి జరుగుతూ ఉన్నాయి. ప్రశాంతత సమయంలో మనం చెమట చిందిస్తేనే, యుద్ధ సమయంలో మనకు ఉపయోగపడుతుంది. వానలకు ముందే మన జీవితాలను మనం రక్షించుకునేందుకు ప్రయత్నిస్తే, ప్రయోజనం చేకూరుతుంది."*

- మన పాతతరం వాళ్లు మనకిచ్చిన నీటి నిల్వలను మనం మన ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత ఉంది. నీటిని సంరక్షించే శపథాన్ని మనం తీసుకోవాలి.
- వర్షాకాలం వచ్చేంత వరకు ఎంజీఎన్ఆర్ఈజీఏ కింద నిర్వహించే ప్రతి పనిని దీని కోసమే వాడాలి. ఎంజీఎన్ఆర్ఈజీఏ నిధులను నీటి పరిరక్షణకు కాకుండా మరే ఇతర దానికి వాడటానికి లేదు.
- నీటి వనరులు, నీటి అనుసంధానం విషయంలో స్వయం సమృద్ధి, అభివృద్ధి సాధించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.
- స్వాతంత్ర్యం తర్వాత మొట్టమొదటిసారి ప్రభుత్వం నీటిని పరీక్షించేందుకు పనిచేస్తోంది. ప్రతి గ్రామంలో కనీసం ఐదు మంది చదువుకున్న మహిళలను నీటిని పరిరక్షణకు వాడుతున్నారు. నీటి పాలనలో మన చెల్లెళ్ళి, కూతుర్లను భాగస్వామ్యం చేస్తున్నాం. మెరుగైన ఫలితాలు కూడా సాధిస్తున్నాం. వర్షపు నీటిని పరిరక్షించడాన్ని మనం అందరం కలిసి విజయవంతం చేద్దాం.
- యూఎన్ నివేదిక ప్రకారం, ప్రపంచంలో ఉన్న మొత్తం నీటిలో 4 శాతం వరకు భారత్‌లోనే ఉంది. 18 శాతం మంది ప్రపంచ జనాభా ఇక్కడే నివసిస్తున్నారు.
- కేంద్ర భూగర్భజలాల బోర్డు ప్రకారం భారత్‌లో భూగర్భ జలాల స్థాయిలు చాలా వేగంగా తగ్గిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం భూగర్భ జలాల్లో 24 శాతం భారత్‌లోనే వాడుతున్నారు. మనం వాడే 40 శాతం నీరు భూగర్భ జలాల ద్వారానే లభిస్తుంది. మొత్తం మనం వాడే భూగర్భ జలాలు 432 బిలియన్ క్యూబిక్ మీటర్లుగా ఉంటున్నాయి.
- నీతి ఆయోగ్ తాజా నివేదిక ప్రకారం, భారత్‌లో నీటి డిమాండ్ 2030 నాటికి రెండింతలకు పైగా పెరుగుతుందని అంచనాలున్నాయి.



ప్రధాన మంత్రి ప్రసంగాన్ని వినాలంటే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

నరేంద్ర మోడీ అన్నారు. నీటి అనుసంధాన కార్యక్రమాలను మెరుగ్గా నిర్వహించడానికి, ప్రతిఫలాలను పొందడానికి ప్రభుత్వం సాంకేతికతను వాడుకోవడంపై కూడా దృష్టిపెట్టింది.

### సంపూర్ణమైన నీటి విధానం

నీరు అనేది ఎంతో అమూల్యమైన ఆస్తి. నీటి పరిరక్షణ ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం, 2019లో జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు నీటికి సంబంధించిన అన్ని రకాల పనులను కేటాయించింది. నీటిని పర్యవేక్షించడం ఒక ప్రజా ఉద్యమంగా పిలుపునిచ్చింది. జల్‌శక్తి కార్యక్రమాన్ని 2019లో తీవ్ర నీటి కొరతను ఎదుర్కొన్న 256 జిల్లాలో ఆవిష్కరించింది. హర్ ఘర్ జల్(ప్రతి ఇంటికి నీరు), అటల్ భుజల్ యోజన వంటి పథకాలను కూడా ప్రవేశపెట్టింది. వీటి కింద ప్రతి ఇంటికి మంచి నీటిని అందించాలని, భూగర్భ జలాలను మెరుగ్గా వాడుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలు రెండింటికి జల్ శక్తి అభియాన్ అందుబాటులో ఉంటుంది. మరికొన్ని నెలల్లో రుతుపవనాల కాలం మొదలవనుండగా.. ట్యాంకులను, బావులను శుభ్రంగా ఉంచే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. నీటిని సంరక్షించే సామర్థ్యం పెంచడంతో పాటు, వర్షపు నీటి పయనంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసే బాధ్యత మనపై ఉంది. ■






# మహిళలకు వేలు నఛియార్ స్ఫూర్తిదాయకం ; యువతకు ప్రేరణగా ఖుదీరాం బోస్

భారతదేశం తన 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటోంది. వచ్చే 25 ఏళ్లలో ప్రభుత్వం నిర్దేశించుకున్న శతాబ్ది సంకల్పానికి , తన అభివృద్ధి పయనానికి ఈ వేడుకలు ఒక మైలురాయిగా నిలుస్తున్నాయి. నూతన భారతావని కలను సాకారం చేసేందుకు, స్వాతంత్ర్య సమర యోధుల గురించి తెలుసుకుంటూ, వారి నుంచి స్ఫూర్తి పొందాల్సి ఉంది. జాతి నిర్మాణాన్ని సరికొత్తగా రూపొందించాలని యువత ఆకాంక్షిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గుర్తింపు పొందని హీరోలను ప్రజల ముందుకు తీసుకురావాలని న్యూ ఇండియా సమాచార్ నిర్ణయించింది.

భారత్ జరుపుకుంటోన్న 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవంమరింతఅద్భుతంగా,చిరస్మరణీయంగా నిలువనుంది. కోట్ల మంది భారతీయుల త్యాగాలతో బ్రిటీష్ బానిసత్వం నుంచి భారత్ సంకెళ్లు తెంచుకుని 75 ఏళ్లు అవుతోంది. ఈ సందర్భంగా నిర్వహిస్తోన్న వేడుకల్లో భారతీయ సంప్రదాయాలను, స్వాతంత్ర్య పోరాట యోధుల చరిత్రను, స్వతంత్ర భారతంలో అభివృద్ధిని ప్రభుత్వం ప్రదర్శిస్తోంది. '' ఈ తిరుగుబాట్లు అన్యాయానికి, దోపిడీకి, హింసకు వ్యతిరేకంగా పోరాడటంలో భారత్‌కున్న వివేకానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. రాముని కాలంలో, మహాభారతంలోని కురుక్షేత్రంలో, హల్దిఘాటి యుద్ధభూమిలో కూడా ఇదే వివేకం, ఇదే మంకుతనపు ధైర్యం ప్రతి ప్రాంతంలో, ప్రతి వర్గపు సమాజంలో కనపడేది. స్వేచ్ఛ కోసం పోరాడాలనే తాపత్రయం ఉండేది" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పారు.


కోల్ తిరుగుబాటు లేదా హోమ్ రూల్ ఉద్యమం లేదా ఖాసి ఆందోళన లేదా సంతాల్ ఉద్యమం, కఛర్ నాగ్ ఆందోళన, భిల్ ఉద్యమం లేదా ముందా క్రాంతి, సన్యాసి ఉద్యమం లేదా రామోసి తిరుగుబాటు, ట్రావెన్కోర్ ఉద్యమం, కిట్టూర్ ఉద్యమం, చంపారన్ సత్యాగ్రహం, సంబల్పూర్ సంఘర్షణ్, బుందెల్ ఉద్యమం... ఇలా ఎన్నో ఉద్యమాలు, తిరుగుబాటులు ప్రతి ప్రాంతంలో ఎక్కడో ఒక దగ్గర జరిగాయి. సిక్కు గురు సంప్రదాయం కూడా మన దేశ సంప్రదాయం, సంస్కృతిని కాపాడేందుకు మనకు సరికొత్త ఉత్సాహాన్ని, స్ఫూర్తిని, త్యాగాన్ని అందించింది. ఈ పోరాటాలను మనం ఎప్పటికీ, ఎల్లప్పటికీ గుర్తుంచుకోవాల్సినవసరం ఉంది.



# వేలు నఛియార్ : బ్రిటీష్ వారికి వెన్నెముకలో వణుకు పుట్టించిన రాణి

వేలు నఛియార్ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తమిళనాడుకు చెందిన తొలి రాణి. రామనాథ్‌పురంకి చెందిన వేలు నఛియార్, పెళ్లి తర్వాత శివ్‌గంగాకు రాణి అయ్యారు. శివ్‌గంగాను ఆక్రమించుకోవడానికి 1772లో బ్రిటీష్ దానిపై దండెత్తింది. బ్రిటీష్‌తో మాట్లాడేందుకు వేలు భర్త దూతలను వారి వద్దకు పంపించారు. కానీ బ్రిటీష్ సైన్యం వారిపై దాడి చేసి, వేలు నఛియార్ భర్తను చంపేసింది. తన భర్తను చంపిన వారిపై ప్రతీకారం తీర్చుకుంటోన్న వేలుపై వారు బలవంతం చేశారు. మురుదు సోదరులు, కొందరు అధిపతులు, విధేయులు, ఉదయాల్‌కు చెందిన రక్షణ సేవకులు ఆమెకు అండగా నిలిచారు. కానీ ఆలోపే ఉదయాల్‌ను బ్రిటీష్ అదుపులోకి తీసుకుని, వేలు నఛియార్ ఎక్కడ ఉందో చెప్పాలంటూ తీవ్రంగా హింసించింది. ఉదయాల్ ఎంతకి నోరు విప్పకపోయే సరికి, ఆయన్ని బ్రిటీష్ చంపేసింది. ధైర్యవంతురాలైన వేలు నఛియార్ ఆ తర్వాత మహిళల బెటాలియాన్ని ఏర్పాటు చేసి, దానికి ఉదయాల్ రెజిమెంట్ అనే పేరు పెట్టారు. ఈ బెటాలియన్ నాయకురాలిగా నమ్మకస్తురాలైన కుయిలిని నియమించారు. ఆమె కొంతమంది మహిళలతో సమావేశమైనప్పుడు, వారిని బ్రిటీష్ ముట్టడించింది. ఈ సమయంలో కుయిలి మందుగుండు దుకాణంలోకి ప్రవేశించి, నిప్పంటించారు. ప్రచారంలో ఉండగానే కుయిలి మరణించారు. భారతీయ చరిత్రలో తొలి మానవబాంబును వాడింది ఆమెనే. వేలు నఛియార్ శివ్‌గంగాను బ్రిటీష్ వారి చేతుల్లోంచి విడిపించారు. ఆ తర్వాత రాణిగా మారారు. 10 ఏళ్ల పాటు ఆమె ఈ ప్రాంతాన్ని పాలించారు. ఇండియన్ యూనియన్‌లోకి విలీనం చేయకముందు వరకు అంటే 1947 వరకు శివ్‌గంగాను వారి కుటుంబమే పాలించేది. ఆమెను స్మరించుకుంటూ 2008లో కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంపును కూడా విడుదల చేసింది.


# ఖుదీరాం బోస్ : ఇతరులకు స్ఫూర్తిగా ఉరికంబం ఎక్కిన విప్లవకారుడు



స్వాతంత్య్రం భారత్ పోరాటంలో పాల్గొన్న విప్లవకారులలో ఖుదీరాం బోస్ చాలా చిన్నవారు. ప్రతి ఒక్కర్ని చైతన్య పరుస్తూ తన జీవితాన్నే త్యాగం చేశారు ఖుదీరాం. బిహార్‌లోని ముజఫర్‌పుర్ జిల్లా జైలులో ఆగస్ట్ 11, 1908న 18 ఏళ్ల వయసున్నప్పుడే ఉరికంబం ఎక్కారు. ఖుదీరాం బోస్ అవిభజన బెంగాల్‌లో మిడ్నాపూర్ జిల్లాలో ఒక కుగ్రామంలో సెప్టెంబర్ 3, 1889న జన్మించారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడంతో ఆయనను తన పెద్ద అక్కే పెంచింది. 1905లో బెంగాల్ విడిపోయిన తర్వాత ఖుదీరాం బోస్ స్వాతంత్య్ర ఉద్యమంలో చేరారు. సత్యేన్ బోస్ నేతృత్వంలో విప్లవాత్మక కార్యకలాపాలను ఆయన ప్రారంభించారు. క్రూరమైన బ్రిటీష్ అధికారి కింగ్స్‌ఫోర్డును చంపేందుకు ఖుదీరాం బోస్ బాధ్యతలు తీసుకుని, బుజఫర్‌పూర్ వెళ్లారు. ఆ తర్వాత అదును చూసుకుని, కింగ్స్‌ఫోర్డు ప్రయాణిస్తోన్న ఒంటిగుర్రంపై బాంబు వేశారు. అయితే దానిలో ఆయన లేకపోవడంతో, భార్య, కూతురు, ఇతర అధికారులు చనిపోయారు. ఈ సంఘటన తర్వాత ఖుదీరాం బోస్ అరెస్ట్ అయ్యారు. ఆ తర్వాత ఉరిశిక్ష పడింది. ఉరితీసినప్పుడు ఆయన వయసు కేవలం 18 ఏళ్ల, 8 నెలల, 8 రోజులు మాత్రమే. కోట్ల మంది ప్రజల కోసం ఇంత చిన్న వయసులో జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తిగా నిలిచిన ఖుదీరాం, వారికి ప్రేరణగా నిలిచారు. ఎప్పటికీ స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా ఖుదీరాం బోస్ ఉన్నారు. ■




## నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ



# అర్హతా పరీక్ష మరియు ప్రతిభకు పట్టం

*మే 2018లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇది ఒక సంస్థగా ఉద్భవించింది. పరిశోధనా ఆధారితంగా అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో పరీక్షల విధానాలను ఎంతో సమర్థత, పారదర్శకతతో నిర్వహిస్తోంది. ప్రపంచంలో ఉన్న ప్రముఖ విద్యా సంస్థల విధానాలపై అవగాహన పొందిన ఎన్‌టీఏ, మన దేశంలో కూడా పిల్లల మేధో స్థాయిని సరికొత్త స్థాయిలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. మొట్టమొదటిసారి ర్యాంక్‌లను పక్కన పెట్టి ప్రతిభా ఆధారిత విద్యా విధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది.*

**ప్రమోద్ కుమార్ పాశ్వాన్ జాతీయ అర్హతా పరీక్ష(నెట్)లో అర్హత సాధించాడు. నాలుగేళ్ల క్రితం సీబీఎస్ఈ నిర్వహించినప్పుడు కూడా ఈయన నెట్ పరీక్ష రాశాడు. “అంతకుముందు ప్రశ్నలు పూర్తిగా పుస్తకాల నుంచే వచ్చేవి. కానీ ఈసారి భిన్నంగా సమకాలీన అంశాలకు సంబంధించిన ప్రశ్నలు ఎక్కువ వచ్చాయి. అవి పుస్తకాలలోని వ్యాసాల మాదిరిగా కాకుండా, పూర్తిగా ప్రయోగాత్మకంగా ఉన్నాయి.'' అని ప్రమోద్ చెప్పాడు. అలానే నెట్ రాసిన మరో విద్యార్థి ముద్రిక ప్రసాద్ మందాల్ కూడా తన అనుభవాన్ని పంచుకున్నాడు. “ఆఫ్‌లైన్ పరీక్షతో రోజంతా వృథా అయ్యేది. కానీ ఇప్పుడు ఓఎంఆర్ షీటులో సమాధానాలను పెట్టాల్సి వస్తుండటంతో కాస్త తేలికైంది. అంతేకాక ఆఫ్‌లైన్ మాదిరిగా కాకుండా మన సమాధానం పత్రం సమర్పించేంత వరకు కూడా సమాధానాలను మార్చుకునే అవకాశం ఉంటుంది.'' అని మందాల్ తెలిపాడు. ఎన్‌టీఏ పరీక్షను ఆన్‌లైన్‌లో పెడుతుండటంతో కాగితం ఉపయోగం తగ్గి, పర్యావరణానికి మంచిని చేకూరుస్తున్నట్టు ఈ పోటీ పరీక్షలకు సిద్ధమవుతోన్న విద్యార్థులు చెప్పారు. పుస్తకాల్లోని ప్రశ్నలు మాదిరిగా కాకుండా పూర్తిగా ప్రయోగాత్మక ప్రశ్నలే రావడం పరీక్షల ప్రాముఖ్యతను పెంచుతున్నాయి. ఇవి అభ్యర్థులకు పరిజ్ఞానం ఏ మేరకు ఉందో గుర్తించేందుకు సాయం చేస్తున్నాయి.**

మీరు కొన్నిసార్లు గమనించే ఉంటారు. పిల్లాడు డాక్టర్ కావాలనుకుంటాడు. కానీ తల్లిదండ్రులు, చుట్టూ ఉన్న పరిస్థితులు అతన్ని ఇంజనీరింగ్ వైపుకి నడిపిస్తాయి. ఇది చాలా సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. ఫలితంగా ఆయన ఎంపిక చేసుకున్న పాఠ్యాంశానికి సంబంధించిన పోటీ పరీక్షల్లో అనుకున్న ర్యాంకును పొందలేక, ఎంపిక చేసుకున్న కాలేజీని కూడా కోల్పోవాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అతని ముందు రెండే ఆప్షన్లు ఉంటాయి. ఒకటి మరోసారి పరీక్షలకు సిద్ధం కావడం లేదా తనకు ఇష్టం లేని మరో తరగతిలో చేరడం. అభివృద్ధి చెందిన దేశాల్లో మాదిరిగా.. భారత్‌లో నిజమైన ప్రతిభను, విద్యార్థి అర్హతలను గుర్తించలేకపోతున్నాం. ఎక్కడైతే వారి నిజమైన సహకారం అవసరమో అక్కడికి వారి ప్రతిభను చేర్చలేకపోతున్నాం. నిపుణులు, విద్యావేత్తలతో సమగ్రమైన చర్చలు జరిపిన తర్వాత, కేంద్ర మంత్రి వర్గ మండలి నవంబర్ 2017లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. ఇది స్వయం ప్రతిపత్తి కలిగిన, ప్రీమియర్ పరీక్ష సంస్థ. విద్యార్థులు తమ జీవనోపాధిని సరిగ్గా ఎంచుకునేందుకు ఇది సాయం చేస్తుంది. ఇది అమల్లోకి వచ్చిన మూడేళ్లలోనే, ఎన్‌టీఏ శాస్త్రీయాత్మక విధానం విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయడంలో తన సత్తా ఏంటో నిరూపించుకుంది. పరీక్షల ద్వారా కేవలం విద్యార్థుల సామర్థ్యాన్ని కొలవడమే కాకుండా, పరీక్షా సమయంలో విద్యార్థులు రాసే ప్రశ్నాపత్రాల నుంచి సేకరించిన సమాచారంతో ఏమైనా అవసరమైన మార్పులుంటే, సంబంధిత బోర్డులకు, నిపుణులకు సూచిస్తోంది. విద్యావ్యవస్థలో ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొంటూ, భవిష్యత్ భారతానికి పునాది వేయడమే ఎన్‌టీఏ లక్ష్యం.

విద్యార్థులు ఎదుర్కొంటోన్న అతిపెద్ద సవాలు ఏమిటంటే, పిల్లలు స్కూలు లేదా కాలేజీ చదువులను పూర్తి చేసుకున్న తర్వాత ప్రొఫెషనల్ కోర్సుల కోసం ఉన్నత విద్యాసంస్థలలో చేరాల్సి ఉంటుంది. ఈ ప్రవేశాల కోసం ఇంజనీరింగ్‌కు, మెడికల్‌కు లేదా మేనేజ్‌మెంట్ కోర్సులకు పలు రకాల పరీక్షలు రాయాల్సి ఉంటుంది.


“

*ఎవరైతే ఏడాది కోసమే ఆలోచిస్తారో, వారు ఆహార ధాన్యాలను వేస్తారు. కానీ ఎవరైతే దశాబ్దానికి సరిపడ ఆలోచిస్తారో వారు పండ్ల తోటలు పండిస్తారు. అదేవిధంగా ఎవరైతే తరతరాల కోసం ఆలోచిస్తారో, వారు మానవత్వ మనుషులను తయారు చేస్తారు. అంటే విద్యను, సంస్కృతిని ఒకరికి కోసం సృష్టిస్తారు. మన జీవితాన్ని మనకు తగ్గట్టు రూపుదిద్దుకోవడానికి మన విద్యావ్యవస్థను ఎంత ఉత్సాహంతో తయారు చేయగలమో అతి ముఖ్యం.*

– ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

”

**60** **లక్షలు, ప్రతి ఏడాది పలు సంస్థలలో ప్రవేశ పరీక్షల కోసం హాజరయ్యే అభ్యర్థులు**



# భారాన్ని తగ్గించిన ఎన్‌టీఏ ; విద్యా విషయక అంశాలపై యూజీసీ, సీబీఎస్ఈ, ఏఐసీటీఈ దృష్టి



ప్రస్తుతం ఉన్నత విద్యా సంస్థల ప్రవేశ పరీక్షలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మారిపోయాయి. లార్డ్ మకాలే విద్యా విధానం పూర్తిగా భారతీయులను క్లర్కులుగా ఉంచేందుకే పరిమితమైంది. బ్రిటీష్ అధికారులతో సంభాషించేందుకు మాత్రమే వారు ఇంగ్లీష్ నేర్చుకునేవారు. దురదృష్టకరంగా ఏ ప్రభుత్వం కూడా మన విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకొచ్చేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు. దీంతో మన విద్యా వ్యవస్థ అంతర్జాతీయ ప్రమాణాలకు చాలా దూరంగా నిలిచిపోయింది. ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన ఉన్నత విద్యా విధానాలను ప్రపంచ స్థాయిలకు తగ్గట్టు రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని కోసం దేశంలో మొట్టమొదటిసారి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లాంటి సంస్థను ఏర్పాటు చేశారు. ఈ ఏజెన్సీ నైపుణ్యాలతో ఉన్న అర్హతలను గుర్తిస్తుంది. ఇదే లక్ష్యంతో 34 ఏళ్ల తర్వాత మొదటిసారి కొత్తగా జాతీయ విద్యా విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది.



### అదనపు బాధ్యతలు

స్వాతంత్ర్యం తర్వాత విద్యా వ్యవస్థను మెరుగుపర్చేందుకు పలు ప్రయత్నాలు జరిగాయి. పలు నియంత్రణ సంస్థలు, ఏజెన్సీలు ఏర్పాటయ్యాయి. ఉన్నత విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ)ని 1956లో నెలకొల్పారు. ఆ తర్వాత పాఠశాల విద్య కోసం 1962లో మాధ్యమిక విద్య కేంద్రీయ బోర్డు(సీబీఎస్ఈ)ని ఏర్పాటు చేశారు. ఈ విద్యా సంస్థల లక్ష్యమంతా నిర్ణీత పరిధిలోనే ఉంది. అయినప్పటికీ, ఈ ఏజెన్సీలు పలు రకాల ఇతర బాధ్యతలను చేపట్టాల్సి వచ్చేది. ఉదాహరణకు, యూజీసీ మొట్టమొదటిసారి అసిస్టెంట్ ప్రొఫెసర్ల కోసం అర్హతా పరీక్షను నిర్వహించే బాధ్యతను చేపట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత కొన్నేళ్లకు, దీన్ని సీబీఎస్ఈకి అప్పగించారు. పలు ఇతర సంస్థలు కూడా పలు రకాల అర్హతా పరీక్షలను నిర్వహించాల్సి వచ్చేది. ఉదాహరణకు, దేశంలో సాంకేతిక విద్యను పెంపొందించేందుకు ఏర్పాటైన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఏఐసీటీఈ), 2018 వరకు మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశాల కోసం కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్(సీమెట్) నిర్వహించింది. ఇవి ఈ సంస్థల పనితీరుపై ప్రభావం చూపడమే కాకుండా, ప్రవేశ పరీక్షలు కూడా ఎప్పుడూ ఒకే విధంగా, ఎలాంటి వినూత్నత లేకుండా జరిగేవి.




### పరీక్ష నుంచి మూల్యాంకనం వరకు అత్యధిక సమయం...

అన్ని పరీక్షలు ఆఫ్‌లైన్ విధానంలోనే నిర్వహించడంతో, విద్యార్థుల సమాధాన పత్రాలను సంబంధిత ఏజెన్సీలకు పంపేందుకు చాలా సమయం పట్టేది. ఆ తర్వాత ఈ పరీక్ష పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసిన తర్వాత కూడా ఫలితాలను వెల్లడించడానికి నెలకు పైగా సమయం తీసుకునేది. ఫలితంగా కొన్ని పరీక్షలను ఏడాదిలో ఒక్కసారి మాత్రమే నిర్వహించేవారు.

### పెద్ద మొత్తంలో వనరుల అవసరం...

ప్రవేశ పరీక్షలను ఆఫ్‌లైన్ విధానంలో జరపడంతో, ప్రశ్నా పత్రాలను సిద్ధం చేయడం నుంచి చివరికి సమాధాన పత్రాల మూల్యాంకనం, ఫలితాల వెల్లడి వరకు పెద్ద మొత్తంలో వనరుల అవసరం పడేవి. సీబీఎస్ఈ, ఏఐసీటీఈ లాంటి సంస్థలు ప్రవేశ పరీక్షలను నిర్వహించడానికి అదనపు బాధ్యతలను చేపట్టాల్సి వచ్చేది. దీంతో ఈ సంస్థల పనిపై చాలా ప్రభావం పడేది.



### మానవ తప్పిదానికి అవకాశం..

గజిబిజిగా ఉండే ఈ ప్రక్రియలో, అన్ని స్థాయిల్లో మానవ తప్పిదానికి ఎక్కువ అవకాశం ఉండేది. అభ్యర్థుల సమాధాన పత్రంపై తప్పుడు హాల్‌టిక్కెట్ లేదా రోల్ నెంబర్‌ను వేయడం లేదా సమాధాన పత్రాన్ని సరిగ్గా పూరించనందుకు ఓఎంఆర్ షీట్లను మూల్యాంకనం చేయకపోవడం వంటివి ఉండేవి. పరీక్ష అయిపోయిన తర్వాత కూడా ఓఎంఆర్ షీటును మరొక్కసారి దిద్దే అవకాశం ఉండేది. ఇవన్నీ అంతకుముందు ప్రవేశ పరీక్షల్లో సమస్యలుగా ఉన్నాయి.

**ర్యాంకింగ్‌లకు ప్రాధాన్యత:** అంతకుముందు మన విద్యావ్యవస్థలో అతిపెద్ద లోపంగా ఇది ఉండేది. దేశంలో విద్యార్థులందరికీ ఒకే రకమైన ప్రశ్నాపత్రం వచ్చేది. మూల్యాంకనం తర్వాత, ర్యాంకుల ఆధారితంగా ప్రవేశాలు ఉండేవి. కానీ విద్యార్థులు ఈ ప్రశ్నాపత్రాన్ని ఎలా రాశారు అన్న దానికి మాత్రం సరియైన డేటా ఉండేది కాదు. ఉదాహరణకు, రెండు రాష్ట్రాలు, రెండు విభిన్న విద్యా బోర్డులకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఐఐటీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష రాస్తే, ఇద్దరూ కూడా ప్రశ్నాపత్రాలకు సమాధానాలను మంచిగానే పరిష్కరించారు. కానీ ఇద్దరిలో ఎవరు ఈ ప్రశ్నాపత్రాన్ని తెలిగ్గా రాయగలిగారు అన్నది మాత్రం చెప్పడం కష్టంగా ఉండేది. ఈ ప్రశ్నాపత్రంపై ఎవరు ఎంత సమయం వెచ్చించారో కూడా కనుక్కోవడం తేలిగ్గా ఉండేది కాదు. అలాంటి ప్రవేశ పరీక్షల్లో ఏకీకృత లోపించేది. అంతర్జాతీయ ప్రమాణాలను చేరుకునేవి కావు.


వివిధ కోర్సులకు చెందిన ప్రవేశ పరీక్షలను దేశంలో మూసపద్ధతిలో నిర్వర్తించేవారు. ఈ ప్రవేశ పరీక్షలను నిర్వహించడానికి ఎలాంటి శాస్త్రీయ పద్ధతిని పాటించేవారు కాదు.

దీంతో దేశవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు నిర్వహించే ప్రవేశ పరీక్షలకు ఒక పద్ధతి, విధానం ఉండాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. కానీ ఈ ఆలోచన ఎంతో కాలంగా అలానే సుప్తావస్థలో ఉండిపోయింది. పరిశోధనా ఆధారితంగా విద్యార్థుల ప్రతిభను కొలమానంలోకి తీసుకునేందుకు ప్రపంచ స్థాయి విధానాన్ని అమలు చేయాలనుకున్నారు. ఈ ప్రతిపాదలన్ని ఎన్నో ఏళ్లుగా ఎలాంటి అమలుకు నోచుకోకుండా అలానే ఉండిపోయాయి. ఎప్పుడైతే నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014లో అమల్లోకి వచ్చిందో, అప్పుడు ఈ ప్రభుత్వం ముందుకు ఈ ప్రతిపాదనలు వచ్చాయి. చివరికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గ మండలి పచ్చజెండా ఊపింది. భారతీయ సంఘాల నమోదు చట్టం, 1860 కింద ఈ సంస్థను ఏర్పాటు చేశారు. ఇది స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ. నవంబర్ 10, 2017 నుంచి ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం ఇది పరీక్షలు నిర్వహించే ప్రీమియర్ టెస్టింగ్ సంస్థగా ఉంది. మే 2018లో దీని నమోదు ప్రక్రియ పూర్తయింది. ఎన్‌టీఏ ద్వారా మొట్టమొదటిసారి నెట్‌ను డిసెంబర్ 2018లో నిర్వహించారు. ప్రస్తుతం 14 రకాల ప్రవేశ పరీక్షలను, ఫెలోషిప్ పరీక్షలను, విశ్వవిద్యాలయాల అర్హతా పరీక్షలను ఎన్‌టీఏనే చేపడుతోంది. ఎన్‌టీఏ భారత్‌లో పెన్ను, కాగితరహిత పరీక్షలను ప్రవేశపెట్టింది. భారతీయ విద్యా వ్యవస్థలో సంస్కరణలకు ఇది నాంది పలికింది.

## ప్రవేశ పరీక్షల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలు...

"ప్రవేశాల సమయంలో విద్యార్థుల సామర్థ్యాన్ని సరిగ్గా లెక్కించాల్సి ఉంది"అని ఎన్‌టీఏను ప్రకటించే సమయంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి ప్రకాశ్ జవదేకర్ అన్నారు. ''ఇది పూర్తిగా పరిశోధనాధారితంగా ఉంటుంది. మొత్తం ప్రక్రియంతా పారదర్శకతతో, ఎలాంటి తప్పిదాలు లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతుంది. ఎన్నో ఏళ్లుగా మన ముందున్న సవాళ్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వచ్చిన తర్వాత పరిష్కరించడం జరిగింది." అని అన్నారు. ప్రవేశ పరీక్షలు నిర్వహించడం నుంచి సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయడం వరకు ప్రతి బాధ్యతను ఎన్‌టీఏనే చేపడుతోంది. 12 అతి ముఖ్యమైన పరీక్షలను, రెండు విశ్వవిద్యాలయ అర్హతా పరీక్షలను విజయవంతంగా చేపట్టిన ఘనత ఎన్‌టీఏకే దక్కుతుంది.

అదేవిధంగా సమాజంలో విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలను,



ఎన్‌టీఏ లాంటి విద్యా సంస్థను ఏర్పాటు చేయాలని 1986లో తీసుకొచ్చిన జాతీయ విద్యా విధాన సమయం నుంచి చర్చించారు. ప్రస్తుత ప్రభుత్వం 2018లో ఎన్‌టీఏ ఏర్పాటును పూర్తి చేసింది. అంటే దాదాపు 32 ఏళ్లుగా అమల్లోకి రాని ఎన్‌టీఏ ఇన్నేళ్లకు అమలుకు నోచుకుంది. గత రెండు ఏళ్లలో 45 పరీక్షలను ఎన్‌టీఏ చేపట్టింది. దానిలో 1.23 కోట్ల మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. ఈ పరీక్షలను 33 భాషల్లో, 13 పరీక్ష మాధ్యమాల్లో, 450 సబ్జెట్లపై నిర్వహించింది. సైకోమెట్రిక్ విధానాన్ని పరిశీలించడం ద్వారా ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాలను సిద్ధం చేస్తుంది. ప్రవేశ పరీక్షా సమయంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తుంది.

**—డాక్టర్ రమేష్ పోఖ్రియాల్ నిశాంక్**
**కేంద్ర విద్యా శాఖ మంత్రి**

అక్షరాస్యత శాతం, ఉన్నత విద్యా సంస్థల ప్రవేశాల్లో నాణ్యత వంటి వాటిపై ఎన్‌టీఏ దృష్టిసారిస్తోంది. మొట్టమొదటిసారి, అంతర్జాతీయ పరీక్షా ఏజెన్సీల స్థాయిలో నిర్వహించిన పరీక్షలతో సైకోమెట్రిక్ డేటా విశ్లేషణను కూడా చేపట్టారు. ఈ విశ్లేషణలో విద్యార్థులు పరీక్ష రాసేటప్పుడు సమాధానాలను, సమస్యలను ఎలా పరిష్కరిస్తున్నారు.. ఎంత సమయాన్ని ఒక్కో ప్రశ్నపై వెచ్చిస్తున్నారు. అనువాదించిన ప్రశ్నలు సరియైనవేనా? కావా?. ఇంగ్లీష్‌తో పోలిస్తే హిందీలో ప్రశ్నను అర్థం చేసుకోవడానికి ఎక్కువ సమయం తీసుకుంటున్నారా? అని విశ్లేషణను చేపట్టింది.

ఈ అంశాలపై పలు ప్రాంతాలు లేదా బోర్డులలో ఎన్‌టీఏ సమగ్రమైన అధ్యయనాన్ని చేపట్టింది. సంబంధిత బోర్డు లేదా విద్యా విభాగం పంచుకున్న అంశాలను డేటాబేస్ రూపంలో సిద్ధం చేసింది. వీటి ఆధారంగా విద్యా వ్యవస్థను మెరుగుపర్చేందుకు లేదా బోధనా విధానాలను మార్చేందుకు పలు రకాల చర్యలు తీసుకుంది. సైకోమెట్రిక్ డేటా పాఠ్యప్రణాళికలను, బోధనా

విధానాలను మెరుగుపరిచేందుకు ఉపయోగపడింది. అంతేకాక ఎన్‌టీఏ నిపుణులు ప్రశ్నాపత్రాలను తయారు చేయడానికి కూడా సాయం చేసింది. విద్యార్థుల డేటా విషయానికి వస్తే, సైకోమెట్రిక్ విశ్లేషణ విద్యా వ్యవస్థను లోతుగా చదివేందుకు తోడ్పడింది. ఎన్‌టీఏ చర్చనీయాంశాల జాబితాలో మూడు ముఖ్యమైన అంశాలున్నాయి. అవి...

### విద్యార్థులకు పరీక్షలను సులభతరం చేయడం...

ఎన్‌టీఏ దేశ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన చర్య. అయితే ప్రతి ఒక్కరి మెదళ్లలో మెదిలే ప్రశ్నలు.. విద్యార్థులు పరీక్షలకు సిద్ధమయ్యే సమయంలో ఎలాంటి మార్పులు ఉన్నాయి? కొత్త విధానంలో

**అంచనాలను మెరుగుపర్చడం**
మూల్యాంకనంలో పాతకాలం పద్ధతులను అమలు చేయకుండా, భవిష్యత్ అవసరాల కోసం వినూత్న విధానాలతో మూల్యాంకనాలను మెరుగుపరుస్తుంది. ఎన్‌టీఏ ఏర్పాటైనప్పటి నుంచి తీరిక లేకుండా ప్రవేశ పరీక్షల పనితీరుపై పని చేస్తూనే ఉంది.

**పరిశోధన విధానాలను తయారు చేయడం**
సామాన్య ప్రజలకు సంబంధించిన అంశాలను పరిశోధించడం ద్వారా ఎన్‌టీఏ మూల్యాంకనం నిర్వహణను చేపడుతోంది. అంతర్జాతీయంగా చేపట్టిన అధ్యయనాల ద్వారా సేకరించిన డేటాను ఎలా వాడాలి. ప్రపంచానికి అవసరమైన విధానాలను ఎలా చేరుకోవాలి అన్ని కూడా ఎన్‌టీఏ జాబితాలో ఉన్నాయి.

**సమగ్రత:** ప్రవేశ పరీక్షలన్నీ అందరికీ(దివ్యాంగులకు కూడా) తేలికగా, న్యాయబద్ధంగా ఉండాలని ఎన్‌టీఏ కట్టుబడి ఉంది. ప్రతి పరీక్షలో కూడా విద్యార్థుల ప్రయోజనం మేరకే పలు చర్యలను తీసుకుంటోంది.

విద్యార్థులు పొందే ప్రయోజనాలేమిటి? ప్రతి ఏడాది పలు పోటీ పరీక్షలకు హాజరయ్యే 40 లక్షలకు పైగా విద్యార్థులకు కొత్త విధానం వల్ల చేకూరే ప్రయోజనం ఏమిటి? వంటి పలు విషయాలను ఇక్కడ అర్థం చేసుకోవచ్చు....

### పరీక్షలకు రెండుసార్లు హాజరయ్యే అవకాశం

అంతకుముందు దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ, మెడికల్ కాలేజీల కోసం జాతీయ అర్హతా, ప్రవేశ పరీక్ష(నీట్)ను కేవలం ఒక్కసారే నిర్వహించేవారు. విద్యార్థులకు ఏడాదంతా చదివితే కేవలం ఒక్కసారే అవకాశం లభించేది. ఒకవేళ ఆ పరీక్షలో అర్హత సాధించలేకపోతే, వచ్చే ఏడాది ప్రవేశ పరీక్ష కోసం ఏడాదంతా పుస్తకాలతో కుస్తీ పట్టేవారు. కానీ ఎన్‌టీఏ ఈ పరీక్షలను ఏడాదిలో రెండుసార్లు



ఆన్‌లైన్‌లో నిర్వహిస్తోంది. ఈ రెండు స్కోర్‌లలో ఏదైతే మంచిగా వచ్చిందో దాని ప్రకారం విద్యార్థులు ర్యాంకును పొందే అవకాశం ఉంటుంది. ఈ నిర్ణయం వల్ల స్కోర్‌లను మెరుగుపరుచుకునేందుకు విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. అంతేకాక ముందటి విద్యా సంవత్సరం కూడా వృధా కాదు. విద్యార్థుల సమయాన్ని, ఖర్చులను కూడా ఆదా చేస్తుంది. ఒక ప్రయత్నంలో విఫలమైనా మానసికంగా ఎలాంటి ఒత్తిడికి గురికావాల్సివసరం ఉండదు.

### ప్రతిభకు మరింత ప్రోత్సాహం

అంతకుముందు అన్ని పరీక్షలు కేవలం ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించేవారు. విద్యార్థులకు ప్రశ్నాపత్రం, ఓఎంఆర్ షీటు ఇచ్చేవారు. ఈ ఓఎంఆర్ షీటుపై అభ్యర్థులు సరియైన సమాధానాన్ని బాల్ పెన్‌తో గుద్రంగా పూరించాల్సి ఉండేది. పరీక్ష తర్వాత, ఓఎంఆర్ షీటును పరీక్ష నిర్వహించిన అధికారికి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విధానంలో మూడు రకాల ఇబ్బందులుండేవి. ఒకటి మానవ తప్పిదం. అంటే ఒకసారి సరియైన సమాధానం అనుకుని పూరించిన తర్వాత, దాన్ని మళ్లీ మార్చడానికి వీలుండదు. రెండోది పరీక్ష తర్వాత ఓఎంఆర్ షీటును ట్యాంపరింగ్ లేదా మార్చే అవకాశం ఉంటుంది. మూడోది పేపర్ లీకయ్యే అవకాశం. కానీ ప్రస్తుత విధానం ప్రకారం అన్ని పరీక్షలు ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తూ ఉంటుండటంతో, లీక్ అయితే రుజువు ఉంటుంది. ఎన్‌టీఏ నిపుణులు తయారు చేసే ప్రశ్నాపత్రాలు ఎన్‌క్రిప్టెడ్‌గా ఉండి, అభ్యర్థుల కంప్యూటర్లలో మాత్రమే చూసేందుకు వీలుగా ఉంటాయి. అభ్యర్థులు పరీక్ష రాసేటప్పుడు

## ఇంటర్వ్యూ

# సరైన ప్రతిభను గుర్తించి, వారికి అవకాశాలను అందించడమే మన ముందున్న కర్తవ్యం : వినీత్ జోషి

**భారత్‌లో ఇప్పటి వరకు ప్రవేశ పరీక్షల గురించి పెద్దగా ఆలోచించలేదు. అంతకుముందు ప్రవేశ పరీక్షలు ఒక నిర్దిష్ట విధానంలో జరిగేవి. ఫలితంగా ప్రతిభను ఆ పరీక్షలు గుర్తించేవి కావు. పుష్కలమైన అవకాశాలను వారి ముందు ఉంచేవి కావు. ఈ విధానంలో మనం ఇతర దేశాలతో పోలిస్తే చాలా దూరంలో ఉన్నాం. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వచ్చిన తర్వాత, ప్రవేశ పరీక్షల విధానమే పూర్తిగా మారిపోయింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అవసరం, భవిష్యత్ ప్రణాళికల గురించి ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ వినీత్ జోషితో న్యూ ఇండియా సమాచార్ కన్సల్టింగ్ ఎడిటర్ సంతోష్ కుమార్ ఇంటర్వ్యూ...**

**ఎన్‌టీఏ ఏర్పాటు వెనుక ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి?**

ఈ సంస్థను ఏర్పాటు చేయడంలో ఉన్న ప్రధాన కారణం భారత్‌లో కూడా ప్రవేశ పరీక్షలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించుకుంది. ప్రతి పరీక్ష తర్వాత డేటాను మేము పరిశీలిస్తున్నాం. ఏ ప్రశ్నల విషయంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు? ఏ బోర్డు లేదా ఏ ప్రాంత విద్యార్థులకు ఏ ప్రశ్న తేలికగా లేదా కష్టంగా ఉంటుంది? అనువాద కారణంతో ఏదైనా ప్రశ్నను అర్థం చేసుకోవడంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారా? ఇంగ్లీష్‌లో ఉన్న ప్రశ్నలు సులభంగా అర్థమవుతున్నాయా? లేదా? హిందీ అనువాద ప్రశ్నలు సరైనవా? కావా? ఇతర దేశాల్లో ఎలా నిర్వహిస్తున్నారు? వీటన్నింటినీ ఎన్‌టీఏ విశ్లేషిస్తోంది. ఎన్‌టీఏ సాయంతో ఆన్‌లైన్ పరీక్ష చేపట్టిన తర్వాత ఈ డేటా విశ్లేషణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. వీటిని మళ్లీ వచ్చే ఏడాది ప్రశ్నాపత్రం సిద్ధం చేసేటప్పుడు పరిగణనలోకి తీసుకుంటుంది. విద్యా బోర్డులు, సంస్థలతో ఈ విషయాలను పంచుకోవడం వల్ల అధ్యయనాల విధానం కూడా మెరుగవుతుంది.

**ప్రారంభంలో మీరు ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నారు?**

డిసెంబర్ 2018లో తొలిసారి నెట్ పరీక్షను ఆన్‌లైన్‌గా నిర్వహించినప్పుడు చాలా ప్రశ్నలు తలెత్తాయి. వీటిలో కొన్ని సరియైనవే. పిల్లలకు ఇప్పుడు స్కూల్ స్థాయి నుంచే కంప్యూటర్ విద్య ఉంటుంది. అంతకుముందు అలా ఉండేది కాదు. కంప్యూటర్ల గురించి కనీస అవగాహన లేకుండా ఈ పరీక్షలను ఎలా రాయడం? అనేది ప్రశ్నార్థకంగా నిలిచింది. దీనికోసం మేము కంప్యూటర్‌పై అవగాహన కోసం ప్రతి నగరంలో కొన్ని కేంద్రాలను ఏర్పాటు చేశాం. పరీక్షకు ముందే అక్కడికి వెళ్లి నేర్చుకోవచ్చు. అలాగే ముందస్తు సాధన కోసం ఒక యాప్‌ను కూడా రూపొందించాం. మేము సరైన నిర్ణయాలు తీసుకోవడంతో విజయం సాధించగలిగాం. ప్రస్తుతం మేము ప్రతి పరీక్ష ముందు పాత ప్రశ్నాపత్రాలు ఇచ్చి వాటి ద్వారా సాధన చేసే అవకాశాన్ని విద్యార్థులకు కల్పిస్తున్నాం. అంతేకాక ఎన్‌టీఏ వెబ్‌సైట్‌లో మాక్ పరీక్షలను నిర్వహిస్తున్నాం. దీంతో ఆన్‌లైన్ పరీక్ష సమయంలో ఎవరూ కూడా అసౌకర్యానికి గురికావడం లేదు.

**పాత విధానంలోఉన్న లోపాలేమిటి? వాటిని ఎన్‌టీఏ ఎలా పరిష్కరించింది?**

అంతకుముందు ప్రశ్నాపత్రాలను తయారు చేసేటప్పుడు

**కొత్త జాతీయ విద్యా విధానంలో ఎన్‌టీఏ పాత్ర ఏమిటి?**

ప్రవేశ పరీక్షలను మెరుగుపర్చడంలో ఎన్‌టీఏ పాత్రను తీసుకుంటే, కొత్త జాతీయ విద్యా విధానం దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యాసంస్థలలో ప్రవేశాల గురించి చర్చిస్తుంది. ప్రవేశ పరీక్షలను రెండు భాగాలు నిర్వహిస్తారు. ఒకటి ఇంటర్నెట్ ఆధారిత అప్టిట్యూడ్ టెస్ట్. రెండు సబ్జెట్ ఆధారితంగా చేపట్టే పరీక్ష. కొత్త విద్యా సంవత్సరం(2021–22) లో ఉన్నత విద్యా సంస్థలు ముఖ్యంగా కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం కోసం అర్హతా పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ప్రతిపాదనపై చర్చలు మాత్రమే జరిగాయి. కానీ ఇంకా తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంది.



విశ్లేషించడానికి ఎలాంటి విధానం ఉండేది కాదు. ఆ సమయంలో మనం వినే ఉంటాం. పరీక్ష చాలా కష్టంగా ఉందని లేదా తేలికగా ఉందని కొందరు విద్యార్థులు చెబుతూ ఉండేవారు. కానీ ఇప్పుడు ఆన్‌లైన్‌గా పరీక్ష నిర్వహిస్తుండటంతో మొత్తం డేటా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుంది. ప్రశ్నాపత్రాలను ముందస్తుగా నిర్ణయించిన లక్ష్యాలకు అనుగుణంగా తయారు చేస్తున్నాం. అంతేకాక అంతకుముందు పరీక్ష నిర్వహించాలంటే చాలా వనరుల వాడకం ఉండేది. ఈ ప్రక్రియకు చాలా సమయం పట్టేది. సీబీఎస్ఈ ఛైర్మన్‌గా నేను ఇదంతా దగ్గరుండి చూశా. ఫలితాలు వెల్లడించడానికి నెల సమయం పట్టేది. ఇప్పుడు వారంలో ఫలితాలను వెల్లడిస్తున్నాం. ఎన్‌టీఏ వచ్చిన తర్వాత, మా వద్ద ప్రతి సబ్జెక్ట్‌కు చెందిన నిపుణులున్నారు. వారిని పలు ప్రవేశ పరీక్షల కోసం వాడుకుంటూ ఉన్నాం. ఫలితంగా పలు పరీక్షలను ఏడాదిలో రెండుసార్లు నిర్వహించే సమయం దొరుకుతుంది. 25 సార్లు 14 రకాల పరీక్షలను మేము నిర్వహించాం.

### Q&A ఎన్‌టీఏ నుంచి విద్యార్థులు ఎలా ప్రయోజనం పొందుతున్నారు?

ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించడం ప్రారంభించినప్పటి నుంచి ఏడాదిలో రెండుసార్లు పరీక్షలు చేపడుతున్నాం. జేఈఈని ఈ ఏడాది నాలుగు సార్లు నిర్వహిస్తున్నాం. దీంతో విద్యార్థులపై కాస్త భారం తగ్గుతుంది. ఒక పరీక్షను సరిగ్గా రాయకపోతే, తర్వాత పరీక్షపై ఆయన దృష్టి పెట్టి చదువుకోవచ్చు. పరీక్ష అయిపోయిన తర్వాత కూడా ఓఎంఆర్ షీటుపై తప్పుగా పూరించానా?లేదా రోల్ సంఖ్య సరిగ్గా రాశానా? లేదా? అని భయపడ్డాల్సినవసరం లేదు. నేను ముందు చెప్పిన ప్రకారం, ప్రశ్నాపత్రం తయారీ, విద్యార్థులకు చేకూరే ప్రయోజనాల ఆధారంగా చేపడతాం. ర్యాంకు కూడా పర్సంటేజ్ ప్రకారం ఉంటుంది. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి, వారికి సమాన అవకాశాలను కల్పించడమే దీని నుంచి పొందుతోన్న అతిపెద్ద ప్రయోజనం.

### Q&A ఎన్‌టీఏను మరింత విస్తరిస్తారా? లేదా భవిష్యత్‌లో ఏమైనా కొత్త అవకాశాలుంటాయా?

చైనాలో కాలేజీల్లో ప్రవేశం కోసం గావ్‌కావో పరీక్షకు కోటి మంది అభ్యర్థులు హాజరవుతారు. ఇదే ప్రపంచంలో అతిపెద్ద ప్రవేశ పరీక్ష. కానీ ఇది కేవలం కొన్ని భాషల్లోనే నిర్వహిస్తారు. కానీ మనం ఎన్‌టీఏ ద్వారా నీట్ పరీక్షను 16 భాషల్లో నిర్వహించాం. 16 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దేశమంతా ఉన్న ప్రతిభకు సమాన అవకాశాలు కల్పించడానికి ఇది సహకరిస్తుంది. ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఏజెన్సీగా ఎన్‌టీఏ నిలువనుంది. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు మేము నిరంతరం ప్రయత్నిస్తున్నాం. ఈ దిశగానే ప్రశ్నాపత్రాలను తయారు చేస్తున్నాం. విద్యా వ్యవస్థ నుంచి ప్రవేశ పరీక్షల వరకు శాస్త్రీయ విధాన ఆధారితంగా ఉన్నతమైన వ్యవస్థను రూపొందించాం.

సరియైన సమాధానం అనుకుని మార్క్ పెట్టిన తర్వాత, చివరికి వరకు ఎప్పుడైనా సమాధానం మార్చుకునే వెసులుబాటు ఉంటుంది. పరీక్ష అయిపోయిన తర్వాత, మొత్తం డేటా ఎన్‌టీఏ సర్వర్లలో సంక్షిప్తమవుతుంది.

### ప్రశ్నాపత్రం తయారు చేసేటప్పుడు ప్రతి వివరాలను దృష్టిలో ఉంచుకోవడం..

ఎన్‌టీఏ ప్రశ్నాపత్రాలను సిద్ధం చేసేందుకు నిపుణుల బృందం ఉంటుంది. ముందటి పరీక్షల సైకోమెట్రిక్ విశ్లేషణ జరిపిన తర్వాత, కొత్త ప్రశ్నాపత్రాన్ని తయారు చేస్తారు. ప్రతి ప్రశ్నాపత్రం తయారు చేసేటప్పుడు ప్రతి ఒక్క విషయాన్ని వారు దృష్టిలో ఉంచుకోవాల్సి ఉంటుంది.

- ఎవరు ఈ పరీక్ష రాయబోతున్నారు? ఏ ఉద్దేశంతో రాస్తున్నారు?
- ఏ నైపుణ్యాలను, పరిజ్ఞానాన్ని కొలమానంలోకి తీసుకోవాలి?
- అభ్యర్థులు తమ పరిజ్ఞానాన్ని ఎలా వాడుతున్నారు?
- ఎంత సేపు ఈ పరీక్ష ఉంటుంది?
- పరీక్ష ఎంత కష్టంగా ఉంటుంది?

ఒకసారి అంతా సిద్ధమైన తర్వాత, ప్రశ్నాపత్రాన్ని మళ్లీ సమీక్షించడం, అవసరమైన మార్పులు చేయడం చేసుకోవచ్చు. ఆ తర్వాతనే అభ్యర్థుల వద్దకు ఈ ప్రశ్నాపత్రం వెళ్తుంది. ప్రశ్నాపత్రం ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికి తీసేందుకు, సరియైన కొలమానంలాగా ఉపయోగపడుతుంది.

### సమయం వాడుక


ఆన్‌లైన్ పరీక్షలు ఈ విధానంలో లీకేజీ ప్రమాదాలను బయటపడేస్తాయి. దీని నుంచి పరీక్షా ఏజెన్సీ, విద్యార్థి ఇద్దరూ కూడా ఇబ్బంది పడాల్సినవసరం లేదు. మూల్యాంకనం కూడా పూర్తిగా ఎలాంటి లోపం లేకుండా ఉంటుంది. ఎవరూ కూడా ప్రశ్నించడానికి వీలుండదు. విద్యార్థులు కూడా ఫలితాల కోసం ఎక్కువ కాలం వేచిచూడాల్సిన పనిలేదు.

### అంతర్జాతీయ ప్రమాణాలను స్థాపించడం

ఎన్‌టీఏ నిర్వహించే ప్రతి పరీక్ష కూడా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉంది. ప్రతి సబ్జెక్ట్‌లోని నిపుణులు దీనిలో భాగమై ఉన్నారు. అంతేకాక ఇతర దేశాలతో నిర్వహించే పోటీ పరీక్షలను అధ్యయనం చేస్తారు. ఏజెన్సీలతో వారు ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ ప్రవేశ పరీక్షలను మరింత మెరుగుపరుస్తున్నారు. అంతేకాక ప్రశ్నాపత్రాలను ఎప్పటికప్పుడు మారుస్తూ ఉంటారు. ■

# కొత్త వృద్ధి సాధకంగా డీఎఫ్ఐ

దేశంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం దృష్టిసారించింది. దీని కోసం పలు నిధులను ఏర్పాటు చేస్తోంది. డెవలప్‌మెంట్ ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్(డీఎఫ్ఐ)ను నెలకొల్పుతున్నట్టు ప్రకటించింది. భారత్‌ను స్వావలంబన దిశగా మార్చేందుకు ఆర్థిక వృద్ధికి ఇది సరికొత్త దన్నుగా నిలవనుంది.



**నిర్ణయం:** డెవలప్‌మెంట్ ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్(డీఎఫ్ఐ)ను ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రిమండలి పచ్చజెండా ఊపింది. ఈ సంస్థ వల్ల దీర్ఘకాల నిధుల లభ్యత పెరుగుతుంది.

### ప్రయోజనాలు:

- ప్రభుత్వం తొలుత డీఎఫ్ఐలోకి రూ.20,000 కోట్లను పెట్టుబడిగా పెడుతుంది. గ్రాంట్ కింద తొలుత రూ.5,000 కోట్లను ఇస్తుంది. వచ్చే కొన్నేళ్లలోనే ప్రభుత్వం డీఎఫ్ఐ నిధిని రూ.3 లక్షల కోట్ల వరకు పెంచాలని భావిస్తోంది.
- ఈ ప్రతిపాదిత చట్టం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్లో ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చింది.
- డీఎఫ్ఐను ఏర్పాటు చేయడం ద్వారా దీర్ఘకాలంలో ఉత్పాదన ఇచ్చే మౌలిక వసతుల ప్రాజెక్టులకు అంటే కొన్నేళ్ల తర్వాత లాభాలనే అందించే ప్రాజెక్టులకు దీర్ఘకాలిక వనరులను కల్పిస్తుంది.
- మౌలిక వసతులకు నిధులను బలోపేతం చేయడానికి డీఎఫ్ఐ పనిచేస్తుంది. డిమాండ్ పునరుద్ధరణకు, కొత్తగా ఉపాధి అవకాశాలను సృష్టించడానికి ఇది ఆర్థిక వృద్ధి సాధకంగా నిలువనుంది.

**నిర్ణయం:** అరుణాచల్‌ప్రదేశ్, సిక్కింలలో విద్యుత్ ప్రసారాన్ని, పంపిణీని బలోపేతం చేసేందుకు అంచనా ఖర్చులను సమీక్షించడం.

### ప్రయోజనాలు:

- కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ఖర్చులను భరించనుంది. దీని ఖర్చు రూ.9,129.32 కోట్లుగా ఉంటుందని అంచనా.
- పవర్‌గ్రిడ్ ద్వారా ఈ పథకాన్ని డిసెంబర్ 2021 నుంచి దశల వారీగా అమలు చేయనున్నారు.
- ఈ రాష్ట్రాల తలసరి విద్యుత్ వినియోగాన్ని ఈ పథకం పెంచనుంది. మొత్తం ఆర్థికాభివృద్ధిలో వీటి సహకారాన్ని కూడా భాగస్వామ్యం చేయనుంది.
- నైపుణ్యాలున్న, నైపుణ్యాలు లేని స్థానిక మానవ వనరులకు పెద్ద మొత్తంలో ఉపాధి అవకాశాలను కల్పించనుంది.

**నిర్ణయం:** హస్తకళలు, చేనేత ఎగుమతి సంస్థ(హ్యాండిక్రాఫ్ట్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ ఎక్స్‌పోర్ట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)ను మూసివేసేందుకు ఆమోదం

### ప్రయోజనాలు:

- నిర్వహణలో లేని, ఆదాయాలను చేకూర్చని బలహీనమైన సీపీఎస్ఈల వేతనాల, జీతాల చెల్లింపు భారాన్ని తగ్గించుకునేందుకు ప్రభుత్వం ఈ ఆమోద ముద్ర వేసింది. 2015–16 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ సంస్థ పూర్తిగా నష్టాల్లోనే నడుస్తోంది. తన ఖర్చులను తీర్చుకోవడానికి కూడా సరిపడినంత ఆదాయాన్ని ఆర్జించడం లేదు. ఈ సంస్థ పునరుద్ధరణకు ఎలాంటి అవకాశం లేకపోవడంతో, దీన్ని మూసివేయడమే సరియైనదని ప్రభుత్వం నిర్ణయించింది.
- ఈ సంస్థలో 59 శాతం మంది శాశ్వత ఉద్యోగులుండగా.. ఆరుగురు మేనేజ్‌మెంట్ ట్రైనీలు పనిచేస్తున్నారు. శాశ్వత ఉద్యోగులకు, మేనేజ్‌మెంట్ ట్రైనీలందరికీ ప్రభుత్వం స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని(వీఆర్ఎస్) అందిస్తుంది. ప్రజా సంస్థల విభాగం రూపొందించిన నిబంధనల ప్రకారం ఈ వీఆర్ఎస్ ఉంది. ■

కరోనాకు వ్యతిరేకంగా పోరాటం



# టీకా కార్యక్రమంలో ప్రపంచంలోనే భారత్ ముందంజ

**కరోనాకు వ్యతిరేకంగా చేపట్టిన యుద్ధం నిర్ణయాత్మక దశకు చేరుకుంది. ఈ విషయంలో భారత్ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ప్రజల ప్రాణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ పణంగా పెట్టాలనుకోవడం లేదు. టీకా కార్యక్రమాన్ని వేగంగా చేపడుతోంది. 45 ఏళ్లకు పైబడిన ప్రతి ఒక్కరికీ టీకా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం తీసుకునే ఈ కార్యక్రమాలు, వైద్య సౌకర్యాలు మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును ఇస్తున్నాయి.**

కరోనాపై పోరాడటమంటే కేవలం వైరస్‌ను గుర్తించడం, పరీక్షించడం, చికిత్సనందించడం మాత్రమే కాదు. టీకా కార్యక్రమం కూడా అంతే ముఖ్యం. ప్రస్తుతం 45 ఏళ్లకు పైబడిన ప్రతి ఒక్కరికీ టీకా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీర్ఘకాలిక సమస్యలు ఉన్నా, లేకున్నా అందరికీ టీకాను వేస్తోంది. ఇప్పటి వరకు 45 ఏళ్లకు పైబడి దీర్ఘకాలిక సమస్యలున్న వారికే టీకాను ఇచ్చింది. 45 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్యలో ఉన్నవారు టీకా కోసం గుర్తింపు పొందిన వైద్య అధికారి జారీ చేసిన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించి టీకాను పొందవచ్చు. దేశంలో ఎలాంటి టీకాల కొరత లేదని, రెండు టీకాలు–కోవాగ్జిన్, కోవిషీల్డ్ రెండూ కూడా సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. శాస్త్రవేత్తలు, నిపుణులు ఇచ్చిన సలహాల మేరకు కరోనాపై జరుపుతోన్న యుద్ధంలో ప్రభుత్వం కొన్ని మార్పులను చేసింది. కోవిషీల్డ్ టీకా రెండో మోతాదు పొందేందుకు ఉండే సమయ వ్యవధిని 4–6 వారాల నుంచి 4–8 వారాలకు పెంచింది. జాతీయ రోగనిరోధకతపై పనిచేసే సాంకేతిక సలహా బృందం, కోవిడ్–19 టీకా కార్యక్రమాన్ని చేపట్టిన జాతీయ నిపుణుల బృందం(ఎన్ఈజీవీసీ) ఈ సమయ వ్యవధిని పొడిగించాయి. ఒకరి నుంచి మరొకరికి సంక్రమించని వ్యాధుల విషయంలో కూడా మరణాల రేటును తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఐక్యరాజ్య సమితి

# టీకా కార్యక్రమంలో కొత్త నిబంధనలు

- కోవిషీల్డ్ టీకా రెండో మోతాదు పొందేందుకు ఉండే సమయ వ్యవధిని 4–6 వారాల నుంచి 4–8 వారాలకు పెంచింది. ఆరు లేదా ఎనిమిది వారాల మధ్యలో టీకా తీసుకుంటే రక్షణ ఎక్కువగా ఉంటుంది. కానీ ఎనిమిది వారాలను మించకూడదు.
- ఒకవేళ రెండో మోతాదు ముందే నిర్ణయించబడితే, మీరు ఈ పొడిగించిన కాలంలో ఏదైనా తేదీని ఎంపిక చేసుకోవచ్చు. రెండో మోతాదు తీసుకునేందుకు www.cowin.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది.
- ప్రస్తుతం 45 ఏళ్లు, ఆపైబడిన ప్రతి ఒక్కరూ కరోనా టీకాను తీసుకోవచ్చు.
- జనవరి 1, 1977 కంటే ముందు జన్మించిన 45 ఏళ్లకు పైబడిన వారు టీకా పొందవచ్చు.
- కో–విన్ యాప్‌లో నమోదు చేసుకోవడం, టీకాను వేయించుకునేందుకు అపాయిట్‌మెంట్ తీసుకోవడం ప్రారంభమయ్యాయి. అక్కడికక్కడే నమోదు చేసుకునే ప్రక్రియ ఏప్రిల్ 1, 2021 నుంచి మొదలవుతుంది.
- ఒకవేళ ఏదైనా ఆసుపత్రి ఈ నిబంధనలను పాటించకపోతే, ధ్రువీకరణ పత్రం ఇవ్వకపోతే, మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే టోల్‌ఫ్రీ నెంబర్ 1075కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు.
- దేశంలో టీకాల కొరత అసలు లేదు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెందాల్సినవసరం లేదు.

## కేసులు మళ్లీ పెరుగుతుండటంతో జాగ్రత్తలు ఇంకా అవసరం.

కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మనమందరం జాగ్రత్తగా ఉండాల్సినవసరం ఎంతో ఉంది. మహారాష్ట్రలో కొన్ని ప్రాంతాల్లో కరోనా కేసులు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఏప్రిల్ 4 నాటికి దేశంలో 1,03,794 కొత్త కేసులు నమోదయ్యాయి. వాటిలో 54,074 కేసులు కేవలం మహారాష్ట్రలోనే నమోదయ్యాయి. మహారాష్ట్రలోని అన్ని జిల్లాలో రాత్రి కర్ఫ్యూ విధించారు.



**7,41,830**
మొత్తం క్రియాశీలక కేసులు

| 1,16,82,136 | 1,65,101 | 92.80% |
|---|---|---|
| కోలుకున్న వారు | మరణాలు | కోలుకున్న రేటు |

**మరణాల రేటు : 1.31%**

ఏప్రిల్ 4, 2021 వరకు డేటా

**7,91,05,163**
**మంది ఏప్రిల్ 5 మధ్యాహ్నం 1 గంట వరకు టీకా వేయించుకున్న వారు**



వ్యాక్సిన్ మైత్రి : భారత్ మార్చి 29 వరకు 84 దేశాలకు 6 కోట్ల 45 లక్షల 26 వేల మోతాదుల కరోనా టీకాను పంపించింది. వీటిలో కోటి 5 లక్షల మోతాదులను బహుమతిగా అందించింది. ఐక్యరాజ్యసమితి సిబ్బంది(యూఎన్ పీస్ కీపర్స్)కి 2 లక్షల డోసులను బహుమతిగా పంపించింది.

### తుది గడువుకు ముందే ఆరోగ్యం-సంక్షేమ కేంద్రాలు సిద్ధం


మరే ప్రభుత్వం తీసుకోని మాదిరిగా మొట్టమొదటిసారి ఈ కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేసింది. మార్చి 31, 2021 తుది గడువుకు 10 రోజులు ముందే 70,000 ఆయుష్మాన్ భారత్ సంక్షేమ కేంద్రాలను(ఏబీ–హెచ్‌డబ్ల్యూసీలను) ఏర్పాటు చేసింది. సుమారు 70,015 ఏబీ–హెచ్‌డబ్ల్యూసీలు మార్చి 21, 2021 నాటికి నిర్వహణలోకి వచ్చాయి. వీటి వల్ల 41.35 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు.

### డిజిటల్ వైద్య సేవలలో ఘన విజయం

కరోనా మహమ్మారితో దేశమంతా స్తంభించడానికి కొన్ని నెలల ముందు టెలిమెడిసిన్ సర్వీసు ఈ–సంజీవిని పథకం ప్రారంభమైంది. దీని ద్వారా 30 లక్షలకు పైగా కన్సల్టేషన్లు జరిగాయి. ఈ సేవలు 31 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాలలో అందుబాటులో ఉన్నాయి. ఈ–సంజీవిని ద్వారా రోజూ 35,000 మందికి పైగా రోగులు చికిత్స పొందుతున్నారు. ఈ–సంజీవిని ఓపీడీ కింద 21 లక్షల మందికి పైగా రోగులకు వైద్య సేవలను అందించారు.

శిక్షణ, పరిశోధన సంస్థ(యూఎన్ఐటీఏఆర్) కూడా కరోనాకు వ్యతిరేకంగా భారత్ చేస్తోన్న పోరాటాన్ని కొనియాడింది. ఒకరి నుంచి మరొకరికి సంక్రమించని వ్యాధులను అరికట్టడంలో, వైద్యసంరక్షణ విధానాన్ని మరింత మెరుగుపర్చడంలో భారత్ తీసుకుంటోన్న చర్యలు ప్రపంచంలో కెల్లా ముందంజలో ఉన్నాయి. ■

# పోస్టల్ బ్యాంక్ మీ బ్యాంక్, మీ ఇంటివద్దకే



**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సెప్టెంబర్ 1, 2018న భారతీయ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్(ఐపీపీబీ)లో తన ఖాతాను తెరిచి ఈ సేవలను ప్రారంభించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించేందుకు జీఎస్టీ, ఆధార్, జన్‌ధన్ ఖాతాలు వంటి పలు చర్యలు తీసుకున్న తర్వాత ప్రధాన మంత్రి నేరుగా ఇంటి వద్దకే బ్యాంక్ సేవలను పోస్టల్ ద్వారా అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు బ్యాంకింగ్, ఆర్థిక సేవలను అందించేందుకు 1.55 లక్షల పోస్టాఫీసులను, 3 లక్షల మంది పోస్టుమెన్‌ను ఉపయోగిస్తున్నారు.**

వయో వృద్ధుడు సుందరాం తమిళనాడులోని ముగైయూర్(తోపు) గ్రామంలో నివసిస్తున్నారు. ఆయన శారీరకంగా అంత శక్తి కలవాడు కాదు. దగ్గర్లోని ప్రభుత్వ బ్యాంక్ శాఖకు వెళ్లాలంటే సుందరాం తన గ్రామం నుంచి 10 కి.మీ నడవాల్సి ఉండేది. డబ్బులు విత్‌డ్రా చేసుకోవాలంటే ఆయనకు చాలా కష్టంగా ఉండేది. ఈ సమస్య నుంచి బయటపడేందుకు, పోస్టు ఆఫీసు ఆధార్ ఆధారిత పేమెంట్ విధాన(ఏఈపీఎస్) సేవను వినియోగించుకోమని ఒకసారి పోస్టుమాస్టర్ అరుణ్ సెల్వ కుమార్ తెలిపారు. ఇప్పుడు సుందరాం తన ఖాతా నుంచి డబ్బులు తీసుకోవాలన్నా, విత్‌డ్రాయల్ రశీదులను పొందాలన్నా బ్యాంక్ అధికారుల చుట్టూ తిరిగాల్సినవసరం లేదు. పోస్టుమ్యాన్ ఇంటి వద్దకే వెళ్లి బయోమెట్రిక్ పరికరంపై బొటనువేలి ముద్ర వేసి డబ్బులను తేలికగా విత్‌డ్రా చేసుకుంటున్నాడు. నేడు, కోట్ల మంది ప్రజలు తమ బొటను వేలి ముద్రతోనే తమ డబ్బులను వెనక్కి తీసుకుంటున్నారు. ఇదంతా కేవలం భారతీయ పోస్టు పేమెంట్స్ బ్యాంక్ నుంచే సాధ్యమైంది. దీని పైలట్ ప్రాజెక్టును తొలుత రాంచి, రాయ్‌పూర్లలో కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ ఆవిష్కరించింది. ఇప్పుడు ప్రతి ఒక్క జిల్లాలో ఇది అందుబాటులో ఉంది.

### మీ ఇంటి వద్దకే బ్యాంక్

మీరు బ్యాంక్ ఖాతా తెరవాలన్నా లేదా ఇతర బ్యాంకింగ్ సౌకర్యాలు పొందాలన్నా కేవలం పోస్టుమ్యాన్‌కు ఒక్క ఎస్ఎంఎస్ పంపిస్తే సరిపోతుంది. ఆయనకు పంపే ఒక్క మెసేజ్‌తోనే మీరు బ్యాంకింగ్ సేవలను పొందవచ్చు. ఈ సేవలను భారతీయ పోస్టు పేమెంట్స్ బ్యాంక్(ఐపీపీబీ) చేపడుతోంది. ఎవరైతే బ్యాంక్‌లకు వెళ్లలేని స్థితిలో ఉంటారో, వారికి ఈ సేవలు బాగా ఉపయోగపడుతున్నాయి. ఐపీపీబీ సామాన్య ప్రజలందరికీ అందుబాటులో ఉన్న చౌకైన సేవ. ప్రస్తుతం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో 1,36,078 యాక్సస్ పాయింట్లున్నాయి. బ్యాంకింగ్ సేవల కోసం 25,259 కేంద్రాలను దేశంలో ఏర్పాటు చేశారు. అంతేకాక దేశంలో ఉన్న 2.90 లక్షల పోస్టుమెన్ బ్యాంకింగ్ సేవలను మొబైల్ ఫోన్లు, బయోమెట్రిక్ పరికరాల ద్వారా ప్రజల ఇంటివద్దనే అందిస్తున్నారు.

### కరోనా మహమ్మారి సమయంలో పోస్టల్ బ్యాంకింగ్ పాత్ర...


- లాక్‌డౌన్‌లో, తొలి దశ అన్‌లాక్‌లో కోర్ బ్యాంకింగ్ సేవలు(సీబీఎస్) ఎంతో కీలకమయ్యాయి. పోస్టాఫీసు పొదుపు ఖాతా(పీఓఎస్‌బీ)లలో 48.82 కోట్ల లావాదేవీలు కౌంటర్ ద్వారానే జరిగాయి. మొత్తం వీటి విలువ రూ.9.86 లక్షల కోట్లు.
- పీఓఎస్‌బీ ఏటీఎంలలో 1.06 కోట్ల లావాదేవీలు జరిగాయి. రూ.3,550 కోట్లకు పైగా నగదును విత్‌డ్రా చేసుకున్నారు.
- సెప్టెంబర్ 1, 2019 నుంచి మార్చి 24, 2020 వరకు అంటే కరోనాతో దేశం స్తంభించే వరకు, ఐపీపీబీ 25.7 లక్షల ఏఈపీఎస్‌ల కింద రూ.848 కోట్లను పంపిణీ చేసింది.

### మొదటిసారి ఆవిష్కరించిన రెండు సేవలు...

- పోస్టుమెన్, గ్రామీణ పోస్టు కార్యాలయాల ద్వారా ప్రతి ఒక్క ఇంటి గడప వద్దకే బ్యాంకింగ్ సేవలను ప్రభుత్వం అందిస్తోంది.
- నగదు, డిజిటల్ బ్యాంకింగ్ విషయానికి సంబంధించి ఏమైనా కొత్తగా మార్పులుంటే, వాటిని ప్రజలకు తెలియజేస్తుంది.

“ *భారతీయ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ దేశంలోని పేద ప్రజలకు, కుగ్రామాల్లో ఉండే ప్రజలకు ఇంటి వద్దకే బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం బ్యాంక్‌లను గ్రామాల్లోని ప్రజల ఇంటి వద్దకు తీసుకెళ్తున్నాం. “మీ బ్యాంక్ మీ ఇంటివద్దకే” అనే నిబద్ధతతో పనిచేస్తున్నాం.* ”

**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ**



### పోస్టల్ బ్యాంకు చరిత్ర

1833లో తొలిసారి దేశంలో ప్రభుత్వ పొదుపు బ్యాంక్(గవర్నమెంట్ సేవింగ్స్ బ్యాంక్) అమల్లోకి వచ్చింది. ఆ తర్వాత డిస్ట్రిక్ బ్యాంక్, ప్రెసిడెన్సీ బ్యాంక్, రైల్వే బ్యాంక్, రెజిమెంటల్ బ్యాంక్ వంటి ప్రభుత్వ బ్యాంక్‌లు పుట్టుకొచ్చాయి. 1873లో ప్రభుత్వ సేవింగ్స్ బ్యాంక్ చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. ఈ బ్యాంకులకు చట్టపరమైన విధానాన్ని రూపొందించారు. 1947లో దేశం స్వాతంత్ర్యం సంపాదించుకున్న తర్వాత, మెరుగైన వాడకం కోసం ప్రజలకు పొదుపు అవసరమని ప్రభుత్వం భావించింది. దీంతో జాతీయ పొదుపు సంస్థ(ఎన్ఎస్ఓ) 1948లో ఆవిర్భవించింది. అదే ఇప్పుడు ఎన్ఎస్ఐగా ప్రాచుర్యంలోకి వచ్చింది. మూడు దశాబ్దాల తర్వాత పోస్టల్ బ్యాంక్ ఆలోచన ఉద్భవించింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో, ఏజెన్సీల్లో ఉండే ప్రజలకు కూడా బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తెచ్చారు. పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్ ఏప్రిల్ 1, 1982 నుంచి తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఆ తర్వాత పైన పేర్కొన్న బ్యాంక్‌లన్నీ పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్‌లో దశల వారీగా విలీనమయ్యాయి. ఇదే భారత్‌లో పోస్టాఫీసు బ్యాంకింగ్స్ ప్రారంభం. ఆ తర్వాత భారతీయ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ దీన్ని మరింత ఎత్తులకు తీసుకెళ్లింది.

### ఏ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి..?

భారతీయ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ మొబైల్ యాప్ ద్వారా మీరు ఖాతాను తెరుచుకోవచ్చు. లేదంటే దగ్గర్లోని పోస్టాఫీసుకు వెళ్లి ఆమె లేదా అతని పేరు మీద ఖాతాను తీయవచ్చు. ■

## ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలు

- **పోస్టాఫీసు పొదుపు ఖాతా(ఎస్‌బీ):** కేవలం రూ.500తోనే పోస్టాఫీసులో పొదుపు ఖాతాను తెరుచుకోవచ్చు.
- **5 ఏళ్ల పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్(ఆర్డీ) పథకం:** పోస్టాఫీసు ఆర్డీ సౌకర్యాన్ని కల్పిస్తోంది. 5 ఏళ్ల కాల వ్యవధితో నెలకు కనీసం రూ.100ను ఈ ఖాతాలో జమ చేయొచ్చు.
- **పోస్టాఫీసు టైమ్ డిపాజిట్(టీడీ) పథకం :** కనీసం రూ.1,000తో పోస్టాఫీసులో టైమ్ డిపాజిట్‌ను తెరుచుకోవచ్చు. సెక్షన్ 80సీ కింద 5 ఏళ్ల వరకు పెట్టుబడి పెడితే పన్ను మినహాయింపును పొందుతారు.
- **జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ పథకం(ఎంఐఎస్):** నెలకు రూ.1,000 లేదా అంతకంటే ఎక్కువ జమచేయొచ్చు. పోస్టాఫీసు నెలవారీ ఆదాయ పథకం వడ్డీ రేటు ఏడాదికి 6.6 శాతంగా ఉంది.
- **సీనియర్ సిటిజన్ పొదుపు ఖాతా :** 60 ఏళ్లకు పైబడిన లేదా 55 నంచి 60 ఏళ్ల మధ్య వయసుండి పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగి ఈ ఖాతాను తెరుచుకోవచ్చు. దీని వడ్డీ రేటు 7.4 శాతంగా ఉంది.
- **పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ :** ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.500, గరిష్టం రూ.1,50,000 వరకు డిపాజిట్ చేయొచ్చు. సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపు కూడా ఉంటుంది.
- **సుకన్య సమృద్ధి పథకం :** ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.250 నుంచి గరిష్టం రూ.1,50,000 వరకు జమ చేయొచ్చు. దీనికి కూడా పన్ను మినహాయింపు ఉంటుంది.
- **జాతీయ పొదుపు ధ్రువీకరణ పత్రం :** దీనికి గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. కాల వ్యవధి మాత్రం ఐదేళ్లు తప్పనిసరిగా జమ చేయాలి.
- **కిసాన్ వికాస్ పత్ర :** కనీసం రూ.1,000 నుంచి దీనిలో పెట్టుబడిగా పెట్టొచ్చు. 6.9 శాతం వడ్డీరేటుతో 124 నెలల తర్వాత పెట్టుబడి మొత్తం రెండింతలు పెరుగుతుంది.
- **వెస్ట్రన్ యూనియన్ మనీ ట్రాన్స్‌ఫర్ :** డబ్బును ఇతరులకు బదిలీ చేసేందుకు లేదా పొందేందుకు ఆన్‌లైన్ సౌకర్యం అందుబాటులో ఉంది. అదనంగా జాతీయ పింఛను పథకం, ప్రమాద బీమా పథకం కూడా అందుబాటులో ఉన్నాయి.



# రోడ్డుకి ఇరువైపులా సకల సౌకర్యాలు

## సరికొత్త ఆరంభం




**రోడ్డు నిర్మాణాలకు ఊతమనొచ్చు లేదా ప్రయాణికులకు, ట్రక్కు డ్రైవర్ల కోసం రోడ్డుకి ఇరువైపులా సౌకర్యాల అభివృద్ధి లేదా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో సరికొత్త అంకం లేదా పర్యాటక వాహనాలు సాఫీగా సాగేందుకు 'ఒకే దేశం, ఒకే పన్ను' పాలసీ.. ఇలా ఏదైనా అనొచ్చు.. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం దేశ ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఎంతో కృతనిశ్చయంతో పనిచేస్తోంది. దీంతో సామాన్య ప్రజల జీవితాలను సౌకర్యవంతంగా మార్చడంతో పాటు, కొత్త ఉపాధి అవకాశాలను అందించాలని ప్రయత్నిస్తోంది.**

“కొంత కొంత దూరంలో మరుగుదొడ్ల సౌకర్యం అవసరం” అని నిరంతరం జాతీయ రహదారిపై ప్రయాణించే ఇందు చెప్పింది. అదేవిధంగా బస చేసేందుకు మెరుగైన సౌకర్యాలు కావాలని యదువీర్ సింగ్ అన్నాడు. హుస్సేన్ అబ్బాస్ అనే వ్యక్తి హోటల్స్ లేదా తినేందుకు ఏదైనా సౌకర్యాలు ఉంటే బాగుంటాదని చెప్పాడు. ట్రక్కు డ్రైవర్‌గా పనిచేసే హరి రామ్ కూడా ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి వస్తువులను తరలిస్తూ ఉంటాడు. తినేందుకు, స్నానం చేసేందుకు, పార్కింగ్‌కు ఎక్కడైన సరియైన స్థలం ఉంటే బాగుంటాదని కోరుకున్నాడు. దీంతో నాలుగైదు గంటల కాస్త కునుకు తీయొచ్చని అభిప్రాయపడ్డాడు. మరో ట్రక్కు డ్రైవర్ జితేంద్ర చౌహాన్ ప్రతి 40-60 కి.మీలకు మెరుగైన సౌకర్యాలు కావాలనుకున్నాడు.

ఇప్పుడు ఇందు, యదువీర్, హరి రామ్, జితేంద్ర వంటి ట్రక్కు డ్రైవర్ల కలలు సాకారమవనున్నాయి. భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) ప్రయాణికులకు, ట్రక్కు డ్రైవర్లకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించేందుకు రోడ్డుకి ఇరువైపులా మౌలిక వసతుల అభివృద్ధిని ప్రారంభించింది. సరికొత్త ప్రపంచ స్థాయి మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రాజెక్టు ఖరారైంది. ప్రణాళిక ప్రకారం, ప్రస్తుతం, నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో ప్రతి 40 నుంచి 60 కి.మీలకు ఈ సౌకర్యాలుంటాయి. ప్రపంచ స్థాయి వసతులను రోడ్డుకి ఇరువైపులా ఏర్పాటు చేయడంతో పాటు, ట్రక్కు కారిడార్లను, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలను కూడా అభివృద్ధి చేయాలని ఎన్‌హెచ్ఏఐ నిర్దేశించుకుంది. ఈ వసతుల్లో పెట్రోలు పంపులు, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, ధాబాలు, దుకాణాలు, మెడికల్ సౌకర్యాలు, స్థానిక కళలు, చేనేత వృత్తులకు సంబంధించినవి, శుభ్రమైన మరుగుదొడ్లు వంటివి ఉండనున్నాయి. వచ్చే ఐదేళ్లలో 600కి పైగా ప్రాంతాల్లో ఈ సౌకర్యాలను అభివృద్ధి చేయనుంది.

ఎన్‌హెచ్ఏఐ అతిపెద్ద మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టు భారతమాల పరియోజన కింద పలు కార్యక్రమాలను చేపడుతోంది. దీనిలో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలున్నాయి. ప్రభుత్వం ఈ

**మూడింతలు ఎక్కువ జాతీయ రహదారుల నిర్మాణం**



జాతీయ రహదారుల నిర్మాణంలో దేశం సరికొత్త ఘనతను సాధించింది. రోజుకు 34 కి.మీల జాతీయ రహదారులను నిర్మించింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 2014లో ఇది కేవలం 12 కి.మీలగానే ఉండేది. గత ఆరేళ్లలో జాతీయ రహదారుల నిర్మాణం మూడింతలు పెరిగింది. ఇది మాత్రమే కాక, 2020-21 ఆర్థిక సంవత్సరంలో 12,205 కి.మీ జాతీయ రహదారులను నిర్మించి, మరో మైలురాయిని ఎన్‌హెచ్ఏఐ లిఖించింది.

**18 గంటల్లో 25 కి.మీ జాతీయ రహదారి నిర్మాణం, లిమ్కా బుక్‌లో చోటు**



ప్రస్తుతం నడుస్తోన్న మౌలిక వసతుల పనుల్లో ఎన్‌హెచ్ఏఐ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. నాలుగు లైన్లతో నిర్మిస్తోన్న విజయ్‌పూర్-సోలాపూర్ (ఎన్‌హెచ్ 52) జాతీయ రహదారి 25.54 కి.మీల పొడవైన ఒక వరుసను రికార్డు సమయం 18 గంటల్లో పూర్తి చేసింది. దీంతో లిమ్కా బుక్ రికార్డుల్లో చోటు దక్కించుకుంది. 110 కి.మీల పొడవైన సోలాపూర్-విజయ్‌పూర్ జాతీయ రహదారిని గత ఏడాదినే ప్రారంభించారు. దీన్ని ఈ ఏడాది అక్టోబర్ కల్లా పూర్తి చేయాలని ఎన్‌హెచ్ఏఐ లక్ష్యంగా పెట్టుకుంది.

**ప్రయాణాలను, పర్యాటకాన్ని ప్రోత్సహించడం**



రాష్ట్రంలోకి ప్రవేశించేటప్పుడు పర్యాటకుల వాహనాలు రోడ్డు పన్నుల కోసం అనవసరంగా గంటలు తరబడి వేచిచూడాల్సి వస్తుంది. దీని కోసం ప్రభుత్వం ఏకీకృత రోడ్డు పన్నును ప్రతిపాదించింది. 'ఆల్ ఇండియా టూరిస్ట్ వెహికల్స్ అథరైజేషన్ అండ్ పర్మిట్ రూల్స్, 2021''ను ఏప్రిల్ 01 నుంచి అమల్లోకి తెచ్చింది. ఇది భారత్‌లో పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించనుంది. ఈ పథకం కింద, పర్యాటక వాహనాలను నిర్వహించే వారు పర్మిట్లను ఆన్‌లైన్‌లోనే చెల్లించాల్సి ఉంటుంది.



**"ఎన్‌హెచ్ఏఐ వచ్చే ఐదేళ్లలో 600కి పైగా ప్రాంతాల్లో జాతీయ రహదారులతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అభివృద్ధి చేయనుంది. ఈ సౌకర్యాల అభివృద్ధితో లక్షల మందికి కొత్త ఉపాధి అవకాశాలు వస్తాయి. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ట్రక్కు డ్రైవర్ల జీవనాలను మెరుగుపర్చవచ్చు.**

**—నితిన్ గడ్కారీ, కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల మంత్రి**

సౌకర్యాలను భారతమాలా పరియోజన కింద రూ.5.35 లక్షల కోట్ల ఖర్చుతో అభివృద్ధి చేస్తోంది.

### నలువైపులా సౌకర్యాల అభివృద్ధి

రోడ్డుకి ఇరువైపులా సౌకర్యాలను 3,000 హెక్టార్లకు పైగా భూమిలో అభివృద్ధి చేస్తోంది. దీని కింద ఇప్పటికే ఉత్తర భారతంలో 67 ప్రాంతాలను, తూర్పు భారతంలో 40 ప్రాంతాలను, పశ్చిమ భారతంలో 29 ప్రాంతాలను, దక్షిణ భారతంలో 45 ప్రాంతాలను గుర్తించింది. ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేలో 94 ప్రాంతాలను, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే-జాతీయ రహదారులలో కూడా 376 ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుంది.

### ట్రక్కు డ్రైవర్లకు నివాస సదుపాయాలు

ట్రక్కు డ్రైవర్లకు నివాస సదుపాయాలు ఏర్పాటు చేయడంతో వారికి కాస్త ఊరటనిస్తాయి. ట్రక్కుల్లో ఉన్న వస్తువుల రక్షణ గురించి ఎలాంటి భయాందోళన లేకుండా మంచిగా కాసేపు నిద్ర పోవచ్చు. నిద్ర లేకపోవడంతో జాతీయ రహదారుల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పుడు ఈ ప్రమాదాలను తగ్గించవచ్చు. వసతి గృహం, పడక గదులు మాత్రమే కాక ఎమర్జెన్సీ పరిస్థితుల కోసం కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో హెలిప్యాడ్‌లను నిర్మిస్తోంది.

### స్థానిక కళలను ప్రోత్సహించడం

స్థానిక వర్తకులకు అవకాశాలు కల్పించేందుకు, వారి స్థానిక కళలను ప్రదర్శించి అమ్ముకునేందుకు 'హాత్ బజార్ల'ను ఏర్పాటు చేస్తోంది.

### వ్యాపారవేత్తలకు రాయితీలు

ధాబాలు, రెస్టారెంట్లు, పెట్రోలు పంపులు, హోటళ్లు ఏర్పాటు చేసేందుకు అర్హులైన వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వారికి అవసరమైన రాయితీలను కూడా కల్పిస్తోంది. ప్రస్తుతం రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ తీసుకుంటోన్న ప్రయత్నాలు రోడ్డుపై ప్రయాణించే వారికి మెరుగైన వసతులను అందిస్తున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ కలను సాకారం చేసుకునేందుకు జాతీయ రహదారులు అతిముఖ్యమైన, ఆకర్షణీయమైన పెట్టుబడి అవకాశంగా మారుతున్నాయి. ■




# స్థిరమైన

## ఇండో- బంగ్లాదేశ్ సంబంధాలు

ఉమ్మడి సంప్రదాయాలు, భాషా, సాంస్కృతిక సంబంధాలు, సాహిత్యం, కళలపై ఉన్న ప్రేమ భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కీలక పునాదులుగా నిలిచాయి. బంగ్లాదేశ్ జాతిపిత షేక్ ముజిబుర్ రెహమాన్ శత జయంతి ఉత్సవంలో పాల్గొనేందుకు మార్చి 26, 27 మధ్య రెండు రోజులు ఢాకా వెళ్లిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారోత్ బంగ్లాదేశ్ మైత్రి చిరంజీవి హోఖ్ (భారత్, బంగ్లాదేశ్‌ల స్నేహం చిరకాలం వర్ధిల్లు గాక) అని పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ 50 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలు ఇండో–బంగ్లాదేశ్ మధ్య సంబంధాల ప్రారంభానికి సరికొత్త శకంగా మారాయి.

1971లో బంగ్లాదేశ్‌కు కూడా స్వాతంత్ర్యం కావాలని గుర్తించిన తొలి దేశం భారత్‌నే. సరిహద్దు దేశంగా ఉన్న బంగ్లాదేశ్‌కు తన అభివృద్ధి పయనంలో భారత్ ఎల్లవేళలా సహకరిస్తోంది. కరోనా మహమ్మారి తర్వాత మారిన పరిస్థితులతో భారత్, బంగ్లాదేశ్‌ల సంబంధాలు సరికొత్త స్థాయిలకు ఎగిశాయి. బంగ్లాదేశ్ 50వ ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో పాటు, తమ దేశ జాతిపిత శత జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బంగ్లాదేశ్‌ను సందర్శించి, 'నైబర్ ఫస్ట్' విధానాన్ని ఉద్ఘాటించారు. మార్చి 26, 27 తేదీల్లో ఢాకాను సందర్శించిన ప్రధాని సాంస్కృతికంగా, నాగరికంగా ముడిపడి ఉన్న సామాజిక–ఆర్థిక సంబంధాలను మరింత పెంచారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని ప్రసంగించారు. ఒరకాండిలోని ఠాకుర్బారి ఆలయాన్ని దర్శించుకున్నారు. మాతువా సంఘ సభ్యులతో మాట్లాడారు. తమకు ఎల్లవేళలా సాయంగా ఉన్నందుకు భారత్‌కు కృతజ్ఞత తెలుపుతూ బంగ్లాదేశ్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇరు దేశాలు తమ తమ సహకారాలకు ధన్యవాదాలు తెలుపుకున్నాయి. ప్రపంచంలో, తమ దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు తెలిపాయి. ఇరు దేశాలు ద్వైపాక్షిక సంబంధాల విషయంలో పలు ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. భారత్ బంగ్లాదేశ్‌కు భరోసా ఇచ్చింది. తాము పొరుగు దేశం బంగ్లా

అభివృద్ధికి బలమైన భాగస్వామిగా మారతామని పేర్కొంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బంగ్లాదేశ్‌ను సందర్శించకముందే తన సందేశాన్ని ఇరు దేశ ప్రజలతో పంచుకున్నారు. “కోవిడ్-19 మహమ్మారి తర్వాత తొలి విదేశీ పర్యటన చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. అది కూడా మన ప్రియమైన పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు వెళ్తున్నా. భారత్‌కు బంగ్లాదేశ్‌తో ఉన్న సాంస్కృతి పరంగా, భాషపరంగా ఉన్న ఏకరూపత ప్రజల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరుస్తుంది” అని ప్రధాన మంత్రి అన్నారు. అంతేకాక బంగ్లాదేశీ వార్తాపత్రిక డైలీస్టార్‌లో ఒక వ్యాసాన్ని కూడా రాశారు. బంగబంధు ఉండి ఉంటే ఈ దక్షిణాసియాలో అభివృద్ధి మరో రకంగా ఉండేదన్నారు. బంగ్లాదేశ్‌కు భారత్ బలమైన భాగస్వామిగా ఉంటుందని హామీ ఇచ్చారు. బంగబంధు కోరుకున్న ప్రకారం ఇరు దేశాలకు ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉందని, లక్షల మంది బంగ్లాదేశీలు, వేల మంది భారతీయులు రెండు దేశాల మధ్య ఉన్నతమైన సంబంధాల కోసం తమ వంతు పాల్పడుతున్నారన్నారు.

## సంప్రదాయాలు, సవాళ్లు ఒక్కటే

బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం వచ్చిన 50 ఏళ్లు అయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇండో-బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలను, ఇరు దేశాలకున్న లక్ష్యాలను, సంప్రదాయాలను వివరించారు. ఇరు దేశాలు కూడా ప్రజాస్వామిక దేశాలని అన్నారు. ఇరు దేశాలకు మధ్య పరస్పర సంప్రదాయాలు, పరస్పర అభివృద్ధి, లక్ష్యాలు, సవాళ్లు ఉన్నాయని చెప్పారు. 1971లో బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం సంపాదించే సమయంలో భారత సైన్యం పోషించిన పాత్రను ప్రధాన మంత్రి కొనియాడారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం చేపట్టిన సత్యాగ్రహంలో తాను పాలుపంచుకోవడం కూడా జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకమని నెమరవేసుకున్నారు. ‘‘బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించే ఆందోళనలో పాల్గొనడం నా జీవితంలో తొలి అనుభవం. ఆ సమయంలో నాకు 20 లేదా 22 ఏళ్లు ఉండి ఉంటాయి. నేను, నాతో పాటు కొందరు కలిసి బంగ్లాదేశ్ కోసం సత్యాగ్రహంలో పాల్గొన్నాం”అని మోడీ గుర్తు చేసుకున్నారు.

**బంగ్లాదేశ్ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల్లో పాల్గొనేందుకు ఢాకాకు వెళ్లిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ**

వాణిజ్యం, వర్తకం ఇరు దేశాలకు సమాన అవకాశాలను ఎలా కల్పిస్తోందో, అలాగే ఉగ్రవాదం కూడా తమకు అంతే సవాలును విసురుతున్నట్టు హెచ్చరించారు.

భారత అంకుర, వినూత్న విధానంలో పాలుపంచుకుని, భారత వ్యవస్థాపకులను కలుసుకోవాలని బంగ్లాదేశ్ నుంచి 50 మంది వ్యాపారవేత్తలను భారత్‌కు మోడీ ఆహ్వానించారు. ఇరు దేశాల మధ్య 50 ఏళ్ల ద్వైపాక్షిక సంబంధాలు పూర్తయిన సందర్భంగా బంగ్లాదేశ్‌లోని విద్యార్థులకు మోడీ గోల్డెన్ జూబ్లీ ఉపకార వేతనాలను కూడా ప్రకటించారు. బంగబంధుకు నివాళులర్పించే సమయంలో ప్రధాన మంత్రి మోడీ నలుపు రంగు ఖాదీ ముజిబ్ జాకెట్‌ను ధరించారు. ముజిబ్ జాకెట్‌ను పురుషుల కోసం ప్రత్యేకంగా రూపొందిస్తారు. చేతుల దగ్గర కత్తిరించినట్టు ఉండి, మెడ దగ్గర కాస్త పైకి ఉండి, కింద ఇరువైపులా రెండు జేబులుంటాయి. ఖాదీ గ్రామోద్యోగ్ ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా 100కి పైగా ముజిబ్ జాకెట్లను తయారు చేసి, ఢాకాకు పంపించింది.

## బంగ్లాదేశ్ పౌరుల ఆరోగ్య సమస్యలు

బంగ్లాదేశ్ పర్యటనలో భాగంగా, ప్రధాన మంత్రి పలువురు రాజకీయ, పలు సంఘాల నేతలను కలిశారు. వీరిలో మైనార్టీ



**జెశోరేశ్వరి ఆలయంలో ప్రార్థనలు**

రెండు రోజుల బంగ్లాదేశ్ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శత్‌ఖిరాలో ఉన్న జెశోరేశ్వరి కాళీ శక్తిపీఠంలో పూజలు చేశారు. ఈ గుడిని ఎంతో సర్వాంగ సుందరంగా అలకరించారు. ఈ శక్తిపీఠం ప్రాచీన పరంపరలో 51 శక్తిపీఠాలలో ఒక పీఠంగా ఉంది. వెండితో తయారు చేసి బంగారు పూతను పూసినటు వంటి కిరీటాన్ని కాళీమాతకు ప్రధాన మంత్రి సమర్పించారు. ఆ తర్వాత ప్రధాన మంత్రి మతువా సంఘాలను ఉద్దేశించి ఒరకాండిలో మాట్లాడారు. సామాజిక కార్యకర్త శ్రీ శ్రీ హరిచంద్ ఠాకూర్ తన సంస్కరణలను ఇక్కడి నుంచే ప్రారంభించి, శాంతిని, సామరస్యాన్ని దేశవ్యాప్తంగా ప్రసరింపజేశారు.

# నమ్మకాన్ని పెంచే మార్గం, సంబంధాలు బలోపేతం



**రక్షణ రంగంలో సహకారం**
2020 నుంచి ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయిలో సహకారం కొనసాగుతోంది. భారత సైన్యం శిక్షణ పొందిన గుర్రాలను, శునకాలను బంగ్లాదేశ్ సైన్యానికి పంపిస్తోంది. బంగ్లాదేశ్ విజయ్ దివాస్‌ను పురస్కరించుకుని, స్వాతంత్ర్య సమరయోధుల(ముక్తిజోధా) కుటుంబ సభ్యులకు ఉపకార వేతనాలను, ఆరోగ్య సంరక్షణ పథకాలను ఇవ్వడం ప్రారంభించింది.

## భద్రతా సహకారం, సరిహద్దు నిర్వహణ

- భారత్, బంగ్లాదేశ్‌లు 4,096.7 కి.మీ పొడవైన సరిహద్దును పంచుకుంటున్నాయి. దీనిలో 1116.2 కి.మీలు జల సరిహద్దులే ఉన్నాయి.
- బంగ్లాదేశ్ ఉన్నత నాయకత్వమంతా భారత్‌కు భరోసా ఇచ్చింది. ఎట్టిపరిస్థితుల్లో భారత్‌కు వ్యతిరేకంగా ఎలాంటి భూభాగాన్ని వాడుకోమని చెప్పింది.
- జూన్ 2015లో, ప్రధాన మంత్రి బంగ్లాదేశ్‌కు పర్యటించినప్పుడు ఇరు దేశాల మధ్య సరిహద్దు ఒప్పందాలు జరిగాయి.
- జూలై 7, 2014లో ఐక్యరాజ్య సమితి ట్రిబునల్ చెప్పిన ప్రకారం ఇరు దేశాల మధ్య సముద్ర సరిహద్దు ఒప్పందాలు జరిగితే ఆర్థికాభివృద్ధికి మార్గం సుగమం అవుతుంది. బంగాళాఖాతం గుండా ఉన్న ఇరు దేశాలకు ప్రయోజనం చేకూరుతుంది.
- రెండు దేశాల గుండా 54 నదులు ప్రయాణిస్తున్నాయి. వీటి అనుసంధానానికి 1972 నుంచి ఉమ్మడి నదుల కమిషన్ ప్రయత్నిస్తోంది. ఈ అనుసంధానం ద్వారా ఎంత వీలైతే అన్ని ప్రయోజనాలను ఇరు దేశాలకు అందించాలని చూస్తోంది. గంగా నీటి ఒప్పందంపై కూడా పనిచేస్తోంది.

## అనుసంధానం

- బంగ్లాదేశ్‌లోని చిల్హటి నుంచి భారత్‌లో హల్దిబరి మధ్యలో రైలు మార్గాన్ని సెప్టెంబర్ 17, 2020న ఇరు దేశాల ప్రధాన మంత్రులు ఆవిష్కరించారు.
- రెండు ప్రయాణికుల రైళ్లు – మైత్రి ఎక్స్‌ప్రెస్, బంధన్ ఎక్స్‌ప్రెస్లను కూడా పొడిగించారు.
- ఢాకా–సిలిగురి–గ్యాంగ్‌టక్–ఢాకా, ఢాకా–సిలిగురి–డార్జిలింగ్–ఢాకా మధ్య బస్సు సేవను కూడా అక్టోబర్ 2019లో ప్రారంభించారు.
- త్రిపురను, బంగ్లాదేశ్‌లో రామ్‌ఘఢ్‌ను కలిపే మైత్రి సేతు వంతెనను మార్చి 9, 2021లో ఆవిష్కరించారు.

## ఆర్థికం-వాణిజ్యం

- దక్షిణాసియాలో భారత్‌కు అతిపెద్ద భాగస్వామిగా బంగ్లాదేశ్ ఉంది. భారత్ కూడా అలానే బంగ్లాదేశ్‌కు రెండో అతిపెద్ద వ్యాపార భాగస్వామిగా ఉంది.
- బంగ్లాదేశ్‌కు చేసే భారత్ ఎగుమతులు గత కొన్నేళ్లలో మూడింతలు పెరిగాయి. 2019–20 ఏడాదిలో ఎగుమతులు 8.2 బిలియన్ డాలర్లుగా, దిగుమతులు 1.26 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.
- విద్యుత్ రంగం ఇరు దేశాల మధ్య సరికొత్త గుర్తింపును తెచ్చింది. బంగ్లాదేశ్ భారత్‌కు 1,160 మెగావాట్ల విద్యుత్‌ను ఎగుమతి చేస్తోంది.

## నైపుణ్యాలు, శిక్షణ

- 2019 నుంచి ముస్సోరిలో ఉన్న కేంద్ర కార్యాలయంలో సుపరిపాలనపై 1,800కి పైగా బంగ్లాదేశ్ అధికారులు శిక్షణ తీసుకున్నారు.
- పోలీసు అధికారులు మాత్రమే కాక, బంగ్లాదేశ్‌కు చెందిన సుమారు 1,500 మంది న్యాయ సేవా అధికారులు కూడా 2017 నుంచి శిక్షణ పొందారు. భారత్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తోన్న బంగ్లాదేశ్ విద్యార్థులకు సుమారు 200 ఉపకార వేతనాలను అందిస్తోంది.

సంఘాలకు చెందిన ప్రతినిధులు, బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య యోధులున్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలకు చెందిన పలు విషయాలను ప్రధాన మంత్రి వారితో చర్చించారు. ఢాకా సందర్శనలో భాగంగా ప్రధాన మంత్రిని బోర్హో సంఘానికి చెందిన నేతలు కూడా కలిశారు. కరోనా టీకాలను తమకు అందజేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన మంత్రి తనతో పాటు 12 లక్షల మోతాదుల కరోనా టీకాలను బంగ్లాదేశ్‌కు తీసుకెళ్లి వెళ్లారు. ఇలా ఇరు దేశాల మధ్య స్నేహాన్ని, భాగస్వామ్య సంబంధాలను చాటిచెప్పడమే కాకుండా, సామాన్య బంగ్లాదేశీ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కూడా తమకు అత్యంత ముఖ్యమని తేల్చి చెప్పారు.

### సహకారం, చర్చలతో సంబంధాలు బలోపేతం

కరోనా మహమ్మారితో తలెత్తిన కష్ట సమయంలో కూడా ఇండో–బంగ్లాదేశ్ సంబంధాలు కొనసాగాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనాలు ఇరువురు కొత్త ఏడాది సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అంతకుముందు, వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మార్చి 17, 2020న షేక్ ముజిబుర్ రెహమాన్ శత జయంతి ఉత్సవాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏప్రిల్ 29న రంజాన్ సందర్భంగా, మే 25న ఈద్ సందర్భంగా కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. డిసెంబర్ 17, 2020న ద్వైపాక్షిక సంబంధాలను చర్చించారు. హైడ్రోకార్బన్లు, వ్యవసాయం, వాణిజ్యం, అభివృద్ధికి చెందిన ప్రాజెక్టులు, వారసత్వ సంపదను కాపాడటంపై ఒప్పందాలు కుదిరి ఇరు దేశాలు సంతకాలు చేసుకున్నాయి. భారత ప్రభుత్వం జారీ చేసిన బంగబంధు స్మారక తపాలా స్టాంపును ఇరు దేశాల ప్రధాన మంత్రులు విడుదల చేశారు. గాంధీజీ 150వ జయంతి సందర్భంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం రూపొందించిన తపాలా స్టాంపును ఇరు దేశాల విదేశీ వ్యవహారాల మంత్రులు ఆవిష్కరించారు. మే 30, 2019న జరిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పదవీ స్వీకరణ మహోత్సవానికి బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ హమీద్ కూడా హాజరయ్యారు. షేక్ హసీనా కూడా 2019 అక్టోబర్ 3 నుంచి 6వ తేదీ వరకు అధికారిక పర్యటనలో భాగంగా భారత్‌కు వచ్చారు. భారత్, బంగ్లాదేశ్ మధ్య పింక్ బాల్‌తో జరిగిన క్రికెట్ ఆటను తిలకించడానికి మరోసారి నవంబర్ 22, 2019న కోల్‌కతాను సందర్శించారు. సెప్టెంబర్ 2019లో జరిగిన ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో, మహాత్మా గాంధీ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇరు దేశాల ప్రధాన మంత్రులు పాల్గొన్నారు. ఇరు దేశాలు పర్యాటకం, ఆరోగ్యం, విద్య, అటామిక్ ఎనర్జీ, ఐటీ వంటి పలు విషయాలపై చర్చలు కొనసాగిస్తూనే ఉన్నాయి.

## బంగ్లాదేశ్‌లో భారతీయ కమ్యూనిటీలు

బంగ్లాదేశ్‌లో భారతీయ కమ్యూనిటీలకు చెందిన వారు సుమారు 10,000 మంది ఉన్నారు. వారిలో చాలా మంది దుస్తుల తయారీ వ్యాపారాలు లేదా బహుళ జాతీయ కంపెనీల్లో ఉన్నత స్థాయిలో ఉన్నవారే. ■

ప్రధాన మంత్రి ప్రసంగాన్ని పూర్తిగా వినాలంటే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

## బంగబంధు, సుల్తాన్ కబూస్‌లకు గాంధీ శాంతి పురస్కారం

బంగ్లాదేశ్ జాతిపిత షేక్ ముజిబుర్ రెహమాన్ శతాబ్ది జయంతి ఉత్సవాలకు సందర్భంగా ఆయనకు 2020లో గాంధీ శాంతి పురస్కారాన్ని ప్రదానం చేశారు. అదేవిధంగా 2019లో ఒమన్ సుల్తాన్ కబూస్ బిన్ సయిద్ ఏఐ సయిద్‌కు కూడా మరణించిన తర్వాత ఈ పురస్కారాన్ని ఇచ్చారు.



### బంగబంధు కృషికి గుర్తింపు

షేక్ ముజిబుర్ రెహమాన్ లేకుంటే, బంగ్లాదేశ్ పుట్టుక అసలు ఉండేదే కాదు. బంగ్లాదేశ్ ప్రజలు ఆయన్ను ప్రేమగా బంగబంధు అని పిలుచుకుంటారు. గాంధీజీ నడిచిన మార్గంలో నడిచి, బంగ్లాదేశ్‌లో సామాజికంగా, రాజకీయంగా ఎంతో మార్పును తీసుకొచ్చారు. బంగ్లాదేశ్ 'ముజిబ్ ఇయర్' చేసుకునే ప్రతిసారి భారత్ కూడా షేక్ ముజిబుర్ రెహమాన్‌ను స్మరించుకుంటోంది. ఆయనకు గాంధీ శాంతి పురస్కారాన్ని ప్రదానం చేసింది. 1995 నుంచి ప్రతి ఏడాది కేంద్ర ప్రభుత్వం గాంధీ శాంతి పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది. మహాత్మా గాంధీ 125వ జయంతి సందర్భంగా ఈ పురస్కారాన్ని తీసుకొచ్చింది.

### సుల్తాన్ కబూస్ : ఇండో- ఒమన్ సంబంధాల సృష్టికర్త

సుల్తాన్ కబూస్ బిన్ సయిద్ ఏఐ సయిద్ దూరదృష్టి గల నేత. అంతర్జాతీయ వ్యవహారాల గురించి మాట్లాడుతూ ఆయన చర్చించిన రెండు విధానాలు



అధునాతన, మధ్యవర్తిత్వం ఎంతో గుర్తింపు పొందాయి. స్థానిక ఆందోళనలు, వివాదాలను శాంతి, సామరస్యంగా పరిష్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. భారత్, ఒమన్‌ల మధ్య ప్రత్యేక సంబంధాలను ఏర్పాటు చేయడంలో సుల్తాన్ కబూస్ సృష్టికర్తగా నిలిచారు. భారత్‌లో చదువుకున్న కబూస్, భారత్‌తో ఎల్లప్పుడూ ప్రత్యేక సంబంధాలను కొనసాగించారు. ఆయన నాయకత్వంలో భారత్, ఒమన్‌లు వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలుగా ఉండేవి.



# ప్రజా సేవకులు

## ఎల్లప్పుడూ జాతి సేవలోనే

"పౌర సేవల రంగాన్ని ఒక కెరీర్‌గానో, లేదా ఉద్యోగంగా అసలు ఎంపిక చేసుకోవద్దు. 'సేవా పరమో ధర్మ' అనే మంత్రంతో ఈ సేవలోకి రావాలి. మీరు తీసుకునే ప్రతి నిర్ణయం, ప్రతి సంతకం కూడా ఎన్నో లక్షల మంది జీవితాలతో ముడిపడి ఉంటుంది. మీరు తీసుకునే నిర్ణయం దేశంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో కచ్చితంగా మీరు ఆలోచించాల్సి ఉంటుంది.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

**సర్దార్ వల్లభాయ్ పటేల్ పౌర సేవకులను "స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా"గా అభివర్ణించారు. అంటే దేశ పరిపాలన విభాగానికి వెన్నెముక లాంటివారని అర్థం. ప్రభుత్వ విధానాలను అమలు చేయడంలో వీరి ప్రాముఖ్యతను పటేల్ వివరించారు. ఏప్రిల్ 21, 1947లో ఆల్ ఇండియా అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు అధికారుల తొలి బ్యాచ్ ప్రారంభ సమయంలో ఢిల్లీలోని మెట్‌కాల్ఫె హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు.**

ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను ప్రారంభించింది. ఈ పథకాన్ని అమలు చేయడంలో స్థానిక అధికారులదే అతి ముఖ్యమైన బాధ్యత. ఈ విషయంలో త్రిపుర జిల్లాకు చెందిన పరిపాలన విభాగం అంచనాలకు మించి తన కర్తవ్యాలను నిర్వర్తించింది. సోషల్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా రైతులందరికీ అవసరమైన సమాచారాన్ని చేరవేసింది. అదేవిధంగా హర్యానాలోని సోనిపట్ అధికారులు కూడా ప్రశంసనీయాత్మక సేవలను అందిస్తున్నారు. జిల్లా పరిపాలనా విభాగం 'సాక్ష్యం యువ యోజన' అనే కార్యక్రమాన్ని చేపట్టింది. దీని ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించే ఎలక్ట్రిసిటీ బిల్లులు 88 శాతం వరకు పెరిగాయి. ఈ పథకం ఆవిష్కరించడానికి ముందు ఆన్‌లైన్‌లో చెల్లించే బిల్లులు కేవలం 4 శాతంగా మాత్రమే ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి జిల్లా పరిపాలన విభాగం 10 లక్షలకు పైగా ఎస్ఎంఎస్‌లను ప్రజలకు పంపింది. వీడియో, సోషల్ మీడియా ద్వారా పలు ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో వీరు అందిస్తోన్న ప్రశంసనీయమైన సేవలకు గాను, 2018లో ప్రధాన మంత్రి అవార్డును కూడా ఇచ్చారు.


ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను క్షేత్ర స్థాయిలో సామాన్య ప్రజలకు చేరవేయడమే పరిపాలన సేవల విభాగానికి చెందిన అధికారుల బాధ్యత. పౌర సేవల దినోత్సవం సందర్భంగా మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, '' పరిపాలన, వ్యవస్థపై ఉన్న ప్రతికూల దృక్పథాన్ని పోగొట్టేందుకు మీరు అనుసరించే విధానంలో సవాళ్లు ఎదురుకావొచ్చు. ఈ పదాలకు ఏమైనా వ్యతిరేకార్థం ఉందా? అంటే అది లేదు. చాలామంది అధికారులు ఎంతో కష్టించి పనిచేస్తున్నారు. అయినా ఇంకా పరిపాలన, వ్యవస్థ అనే విషయాలపై ప్రతికూలత ఉంది.'' అని అన్నారు.

ఈ ప్రతికూలతను పోగొట్టేందుకు 2014 నుంచి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఫలితంగా పెద్ద మొత్తంలో ప్రభుత్వ పథకాలను తేలిగ్గా ప్రజలకు చేర్చినట్టు చెప్పారు. అధికారులను ప్రోత్సహించేందుకు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మంచి పనితీరు కనబర్చి, ప్రజాసేవే స్ఫూర్తిగా పయనించే వారికి పౌర సేవల దినోత్సవం సందర్భంగా ప్రధాన



> *ప్రజలకు సంబంధించినంత వరకూ ప్రభుత్వం అంటే 'పరిపాలన'. అది జరిపే అధికారులు, పలు సేవల విషయంలో పౌరులతో నేరుగా సంబంధాలను కలిగి ఉంటారు. ప్రభుత్వ పేరు, ప్రతిష్టలంతా ప్రజా సేవకుల చేతిలోనే ఉంటాయి. వారు ఎలా ప్రజల అవసరాలను చేరుకుంటున్నారు? వారికి ఎలా సాయపడుతున్నారు? అనే దానిపైనే ప్రభుత్వ పేరు, గుర్తింపు ఆధారపడి ఉంటుంది.* — **సర్దార్ వల్లభాయ్ పటేల్**





## పౌర సేవల చరిత్ర

బ్రిటీష్ కాలంలోనే 'పౌర సేవలు' అనే పదం పుట్టింది. వారెన్ హేస్టింగ్స్, ఛార్లెస్ కార్న్‌వాలిస్‌లు ఈ సేవలకు పునాదులేశారు. బ్రిటీష్ రాజ్ నుంచి పూర్తిగా స్వేచ్ఛా విముక్తులైన తర్వాత అడ్మినిస్ట్రేటివ్ విధానాన్ని పరిపాలన విభాగం చూసుకునేది. భారతీయ పౌర సేవల స్థానంలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులను తీసుకొచ్చారు.

### జాతీయ పౌర సేవల దినోత్సవం లక్ష్యం

- పౌర సేవల అధికారుల పనులను, కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు, కొనియాడేందుకు పౌర సేవల దినోత్సవాన్ని ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు. పౌర సేవల కింద పలు విభాగాలకు చెందిన పనులను ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది.
- ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉన్నతమైన సేవలందించిన వ్యక్తులకు, బృందాలకు పురస్కారాలను ప్రదానం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన చాలా మంది అధికారులకు వారి అసాధారణమైన సేవలకు గుర్తింపుగా ప్రధాన మంత్రి పురస్కారాన్ని ఇస్తారు.
- ప్రభుత్వం వారు చేపట్టే పనులకు, విధానాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. పౌర సేవల సామర్థ్యాన్ని, సమర్థతను పెంచేందుకు ప్రభుత్వం సరికొత్త వ్యవస్థను కూడా అభివృద్ధి చేసింది.

### పురస్కారాల రూపకల్పన

ముఖ్యమైన కార్యక్రమాలకు, వినూత్నావిష్కరణలకు చెందిన కేటగిరీల్లో పురస్కారాలను ఇస్తుంటారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ కౌసల్ యోజన, నమామి గంగే యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, డిజిటల్ చెల్లింపులు వంటి పలు కీలక కార్యక్రమాలకు అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ ప్రతిష్టాత్మక పథకాలు నూతన భారతానికి ఎంతో కీలకంగా ఉంటున్నాయి. నూతన భారత కలను సాకారం చేసేందుకు ఈ పథకాలకు అవార్డులు ఇవ్వడం కూడా చాలా ముఖ్యమైన కారణంగా నిలుస్తున్నాయి.

మంత్రి పురస్కారాన్ని కూడా ఇస్తున్నారు.

చాలా ఏళ్ల నుంచి పౌర సేవల దినోత్సవం జరుపుతూ వస్తున్నారు. కానీ 2014 నుంచి ఈ దినోత్సవంలో కీలక మార్పులను తీసుకొచ్చింది ప్రభుత్వం. ప్రస్తుతం భారత క్యాలెండర్లో ఇది ఒక ముఖ్యమైన రోజుగా నిలుస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా పలు సబ్జెక్టులపై పలు సమావేశాలను నిర్వహిస్తున్నారు. చర్చా కార్యక్రమాలను చేపడుతున్నారు. అదేవిధంగా పురస్కారాల కేటగిరీలో కూడా మార్పులు వచ్చాయి. అంతకుముందు అధికారి పనితీరు ఆధారంగా పురస్కారాన్ని ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల అమలును ఆధారంగా చేసుకుని అవార్డులను ప్రదానం చేస్తున్నారు. ఈ మార్పులపై 2016లో కేవలం 74 జిల్లాలే తమ సూచనలను, సలహాలను పంపించగా.. 2017లో 599 జిల్లాలు, 2018లో 643 జిల్లాలు తమ సలహాలను పంపాయి. 2017లో 599 జిల్లాల నుంచి 2345 సలహాలు, 2018లో 643 జిల్లాల నుంచి 3009 సూచనలు వచ్చాయి. ఈ ప్రతిపాదనలలో మూడింట ఒక వంతు వినూత్నావిష్కరణ కేటగిరీకి చెందినవే. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు దేశవ్యాప్తంగా ఉన్న 736 జిల్లాల నుంచి 702 జిల్లాలు పాలుపంచుకున్నాయి. ■

# పర్యావరణాన్ని, ప్రజల జీవనాన్ని కాపాడే ఉన్నత కార్యక్రమం

పరిశుభ్రమైన పర్యావరణం ప్రతి ఒక్కరి జీవితాల్లో తన కంటూ ఒక ప్రాముఖ్యతను కలిగి ఉంది. దీనికోసం పర్యావరణాన్ని, ప్రజల జీవితాన్ని కాపాడటం ఎంతో ముఖ్యం. వారాణసిలో రాఘవేంద్ర అనే వ్యక్తి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజలను బయటపడేసేందుకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేస్తున్నారు. అదేవిధంగా కొట్టాయాం ఎన్ఎస్ రాజప్పన్ కూడా పర్యావరణాన్ని కాపాడేందుకు చెరువులు, సరస్సుల నుంచి చెత్తను ఏరివేసే కార్యక్రమాన్ని చేపట్టారు.

## పుస్తకాలకి హెల్మెట్లు



రోడ్డు ప్రమాదంలో తన స్నేహితుడిని కోల్పోయిన తర్వాత రాఘవేంద్ర, ప్రజల జీవితాలను కాపాడేందుకు పుస్తకాలకు హెల్మెట్లను పంపిణీ చేస్తున్నారు. ఈయన చేపట్టిన ఈ కార్యక్రమంతో హెల్మెట్ మ్యాన్‌గా ఆయనకు పేరు వచ్చింది. హెల్మెట్ ఇచ్చినందుకు బదులుగా రాఘవేంద్ర హెల్మెట్‌ను ఇస్తున్నారు. ఇలా ఇవ్వడమే కాకుండా.. హెల్మెట్ లేకుండా రోడ్డుపై వాహనం నడపం అని వారి నుంచి ప్రతిజ్ఞ కూడా తీసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదంలో రాఘవేంద్ర తన స్నేహితుడిని కోల్పోవడం ఆయన్ని చాలా ఆవేదనకు గురి చేసింది. ఈ సంఘటన తర్వాత, ప్రజలను మేల్కొపేందుకు తన ఉద్యోగాన్ని కూడా వదులుకున్నారు. ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకున్న అంచనా ప్రకారం, ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదంలో 1.5 లక్షలకు ప్రజలు మరణిస్తున్నారు. వారిలో 50 వేల మందికి పైగా ప్రజలు హెల్మెట్లు వాడకపోవడం వల్లనే మరణించారు.

## చెరువుల నుంచి చెత్తను ఏరివేస్తూ పర్యావరణాన్ని పరిరక్షించడం



కేరళలో కొట్టాయంకు చెందిన ఎన్ఎస్ రాజప్పన్ దివ్యాంగుడు. పెరాలసిస్‌తో రాజప్పన్ నడవలేరు. అయినా కూడా తన పడవలో వెంబనాద్ సరస్సులో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. తన చేతులతో సరస్సులో ఉన్న చెత్తనంతా బయటికి తీశారు. రాజప్పన్ చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి ఎంతో ఆశ్చర్యపోయి తన నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌లో కొనియాడారు. వెంబనాద్ సరస్సు తన అందంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులను ఆకట్టుకుంటోంది. రాజప్పన్ చేపట్టిన కఠోర శ్రమ, నిబద్ధతతోనే ఈ సరస్సును ఇంత స్వచ్ఛంగా మారింది. రాజప్పన్ ఇతరులకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ■




# 67వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు-2019

**67వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రభుత్వం మే 3, 2020న ప్రకటించాల్సి ఉంది. కానీ కరోనా మహమ్మారి వల్ల పురస్కారాల ప్రకటన దాదాపు ఏడాది పాటు ఆలస్యమైంది. చివరికి మార్చి 22, 2021న ప్రభుత్వం ఈ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రకటించింది.**




## కంగన రనౌత్

ఉత్తమ నటి, మణికర్ణిక – ఝాన్సి రాణి, పంగ చిత్రాలు

*కంగన మణికర్ణిక చిత్రానికి నటిగా, దర్శకురాలిగా రెండింటిగా పనిచేసింది. పంగలో కేవలం నటి పాత్ర పోషించింది. దీనికి ముందు కంగనాకు మూడు సార్లు జాతీయ చలనచిత్ర పురస్కారాలు వచ్చాయి.*



*చలన చిత్రాలకు స్నేహపూర్వకమైన రాష్ట్రంగా సిక్కింకి అవార్డు వచ్చింది.*







**మనోజ్ బాజ్‌పాయ్ :** హిందీ చిత్రం భోంస్లేకు ఉత్తమ నటుడిగా ప్రకటన

**ధనుష్ :** తమిళ చిత్రం అసురన్‌కి ఉత్తమ నటుడిగా ఎంపిక

**విజయ్ సేతుపతి :** తమిళ చిత్రం డీలక్స్‌కి ఉత్తమ సహాయ నటుడిగా ప్రకటన

**పల్లవి జోషి :** తాష్కెంట్ ఫైల్స్‌కి ఉత్తమ సహాయ నటిగా గుర్తింపు

**బి ప్రాక్ :** కేసరి సినిమాలో తేరి మిట్టి మీ.. పాటకు గాను ఉత్తమ పురుష నేపథ్య గాయకుడిగా ఎంపిక

**శాన్వి రవీంద్ర :** మరాఠి చిత్రం బార్డోలోని రాన్ పెటాలా పాటకు ఉత్తమ మహిళా నేపథ్య గాయనిగా పురస్కారం

**ఉత్తమ హిందీ చిత్రం :** ఆత్మహత్య చేసుకుని ఇటీవలే కన్నుమూసిన సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ నటించిన ఛిఛోరే చిత్రం ఎంపిక

*మొత్తం ఉత్తమ చలన చిత్ర పురస్కారాలు అందుకున్న వారి జాబితా కావాలంటే ఈ లింక్‌పై క్లిక్ చేయండి:*
*https://pib.gov.in/PressReleasePage.aspx?PRID=1706663*

## తలైవాకి దాదాసాహేబ్ ఫాల్కే పురస్కారం

దక్షిణాది సినీ స్టార్, ప్రపంచమంతా ఆప్యాయంగా తలైవాగా పిలుచుకునే రజనీకాంత్‌కి 51వ దాదాసాహేబ్ ఫాల్కే పురస్కారాన్ని ప్రదానం చేశారు. జ్యూరీలోని ఐదుగురు సభ్యులు ఏకగ్రీవంగా రజనీకాంత్‌ను ఎంచుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని భారతీయ చలన చిత్రానికి గణనీయమైన సేవలు చేసిన, తొలి చిత్రం రాజా హరిశ్చంద్రను రూపొందించిన దాదాసాహేబ్ ఫాల్కే పేరుతో ఇస్తోంది. ■



# చెత్త నుంచి కొత్త కళారూపాలు!



**'మన్ కీ బాత్' ఎడిషన్ల 75వ ఎపిసోడ్, 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేపట్టిన 'అమృత్ మహోత్సవ్' వేడుకలు ఈసారి ఒకే సమయంలో వచ్చాయి. అజాదీ కా అమృత్ మహోత్సవ్, పర్యావరణ పరిరక్షణ, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు లైట్ హౌస్‌లు ఏర్పాటు, పలు వినూత్న కార్యక్రమాలు, కార్బీ భాషను సంరక్షించడం వంటివి ప్రధాన మంత్రి మన్ కీ బాత్‌లో ప్రధానంగా ఉన్నాయి.**

**అమృత్ మహోత్సవ్ :** దేశవ్యాప్తంగా అమృత్ మహోత్సవ్‌కు సంబంధించిన వేడుకలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలకు చెందిన చిత్రాలను, సమాచారాన్ని ప్రజలు ఒకరికొకరు పంచుకుంటున్నారు.

**టీకా కార్యక్రమం :** 'దవాయి భీ.. కడాయి భీ'ని గుర్తుంచుకోండి! గత ఏడాది ఈ సమయంలో, అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే, ఎప్పుడు కరోనా టీకా వస్తుంది! అని. స్నేహితులారా, ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని భారత్ చేపడుతోంది. ఇది ప్రజలందరి గౌరవంగా భావిస్తున్నాం.

**మహిళా శక్తి :** విద్య నుంచి వ్యాపారం వరకు, సైనిక దళాల నుంచి శాస్త్రీయ రంగం, సాంకేతిక వరకు ప్రతి రంగంలో మన దేశ ఆడపిల్లలు దూసుకుపోతున్నారు. క్రీడలు వారు ఎక్కువగా ఇష్టపడే వృత్తిగా ఉంటున్నాయి.

**లైట్ హౌస్ పర్యాటకం :** మన్ కీ బాత్ సమయంలో పర్యాటకం రంగం గురించి చాలాసార్లు మాట్లాడాను. కానీ లైట్ హౌస్‌లు పర్యాటక రంగంలో చాలా ప్రత్యేకమైనవి. అద్భుతమైన నిర్మాణాల కారణంగా లైట్‌హౌస్‌లు ప్రజలను ఆకర్షించే కేంద్రాలుగా ఉంటాయి. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు, 71 లైట్ హౌస్‌లను ఎంపిక చేశాం. వాటి సామర్థ్యం మేరకు, మ్యూజియంను, ఓపెన్ ఎయిర్ థియేటర్లను, ఫలహారశాలను, పిల్లల పార్కులను, స్నేహపూర్వకమైన కాటేజీలను, యాంఫీ థియేటర్లను వీటిలో నిర్మిస్తాం.

**తేనెటీగల పెంపకం :** సంప్రదాయ వ్యవసాయ విధానంతో పాటు కొత్త ప్రత్యామ్నాయాలు, నూతనావిష్కరణలు అవసరం. ప్రస్తుతం తేనెటీగల పెంపకం ప్రత్యామ్నాయ సరికొత్త ఎంపికగా ఉంటోంది. తేనెటీగల పెంపకం దేశంలో తేనె విప్లవం, తీపి విప్లవానికి ఆధారం. తేనె ఉత్పత్తిలో గుజరాత్‌లోని బనాస్‌కాంఠ అతిముఖ్యమైన కేంద్రంగా ఉంటోంది.

**పర్యావరణం :** కొన్ని రోజుల క్రితమే పిచ్చుకల దినోత్సవాన్ని జరుపుకున్నాం. వాటిని సంరక్షించే బాధ్యత మనపైనే ఉంది. వారాణసిలోని ఇంద్రపాల్ సింగ్ బత్రా తన ఇంటిని పూర్తిగా పిచ్చుకల నివాసంగా మార్చేశారు. అదేవిధంగా బిజయ్ గారు కూడా తన గ్రామం బాదకోటలో సముద్రానికి దగ్గర్లో 25 ఎకరాలను పిచ్చుకల కోసమే మడ అడవులను పెంచుతున్నారు. ఒడిశాలోని పారదీప్ జిల్లాకు చెందిన అమ్రేశ్ సామంత్ గారు కూడా ఇదే విధమైన పనిని చేస్తున్నారు. చిన్న అడవులను పెంచుతున్నారు. ఇది చాలా గ్రామాలను కాపాడతాయి. తమిళనాడులోని కోయంబత్తూరులో బస్సు కండక్టరుగా పనిచేసే మరిముత్తు యోగనాథన్ కూడా తన బస్సులో ఎక్కే ప్రయాణికులకు టిక్కెట్లతో పాటు ఉచితంగా మొక్కలను కూడా ఇస్తున్నారు. ఈ విధానంలో యోగనాథన్ ఎన్ని మొక్కలను నాటారో కూడా లెక్కలేదు.

**చెత్తను బంగారంగా.. :** కేరళ, కొచ్చికి చెందిన సెయింట్ థెరెస్సా కాలేజీకి చెందిన విద్యార్థులు పునర్వినియోగించే బొమ్మలను తయారు చేస్తున్నారు. ఈ విద్యార్థులు పాత బట్టలు, విరిగిపోయిన చెక్కలు, బ్యాగ్‌లు, బాక్సులను బ్యాగ్‌లుగా మార్చుతున్నారు. విజయవాడలోని ప్రొఫెసర్ శ్రీనివాస పాదకండ్ల ఆటోమొబైల్ తుక్కు నుంచి శిల్పాలను తయారు చేస్తున్నారు. ఈ శిల్పాలను ప్రజా పార్కులలో ప్రదర్శిస్తున్నారు. ఇది ఒక వినూత్నమైన విధానం.

**స్థానిక భాష :** కార్బీ ఆంగ్లాంగ్ జిల్లాకు చెందిన సికారి టిస్సౌ గారు గత 20 ఏళ్లలో కార్బీ భాషకు చెందిన డాక్యుమెంట్ తయారు చేశారు. తమ గుర్తింపును కాపాడుకునేందుకు టిస్సౌ గారు ఈ నిర్ణయం తీసుకున్నారు. డాక్యుమెంట్ రూపంలో ఆయన చేసిన ఈ కృషి, కార్బీ భాషకు చెందిన సమాచారాన్నంతటిన్నీ అందిస్తుంది.


క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయడం ద్వారా మన్ కీ బాత్‌ని పూర్తిగా వినొచ్చు

RNI No. :
DELTEL/2020/78829
ఏప్రిల్: 16-30, 2021

న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi - 110 001 on 13-17 advance Fortnightly (Publishing Date April 5, 2021, Pages - 44)

# విత్తనం నుంచి మార్కెట్ వరకు సాగే పయనం...



## Nainital Farmer Kheemanand Writes to PM on Crop Insurance Scheme, PM Writes Back!

Dear Kheemanandji,

Thank you for sharing your valuable views on the continuing efforts being made by the Govt to improve various sectors, including agriculture, and take the country to new heights of development. Crores of farmers are availing the benefits of PM Fasal Bima Yojana, a farmer-friendly insurance scheme, today. The scheme has emerged as an example of our determined efforts for farmers' welfare. **Sustained efforts are being made to remove every difficulty in the way of the farmers' journey from the 'seed to market' & to ensure their prosperity & progress of agriculture.** Today, the country is rapidly moving towards building a strong, prosperous & self-reliant India with a vision of all-round development.

Telugu Issue-20

**Editor:** Jaideep Bhatnagar, Principal Director General, PIB, New Delhi

**Published & Printed by:** Satyendra Prakash, Principal Director General, BOC on behalf of Bureau of Outreach and Communication

**Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi - 110003**

**Printed at** Infinity Advertising services Pvt. Ltd. FBD-One Corporate Park, 10th Floor, New Delhi-Faridabad border, NH-1, Faridabad-121003 (Haryana)